

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 423 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 16 మే 2025 | వెల : 4/-



### ఇది తెలంగాణ ఆడబిడ్డలకు
## అత్యంత తీవ్రమైన అవమానం

- కేంద్ర మంత్రి, బీజేపీ ఎంపీ కిషన్‌రెడ్డి
- తెలంగాణ ఆడపడుచులతో విదేశీ వనితల కాళ్లు కడిగిస్తారా?
- 'ప్రపంచదేశాల ముందు తెలంగాణ ఆత్మగౌరవాన్ని పెంచాల్సింది పోయి.. వారి ముందు మన ఆత్మాభిమానాన్ని తాకట్టుపెట్టేట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించడం సిగ్గుచేటు.
- భారతీయులను విదేశీయుల ముందు మోకరిల్లేలా చేయడమే కాంగ్రెస్ పార్టీ చరిత్ర.

### సరస్వతి పుష్కరాలు
# ప్రారంభం

### సరస్వతీనది పుష్కరస్నానమాచరించిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు

- భక్తులు రుసుము చెల్లించి బస చేసేందుకు వీలుగా తాత్కాలికంగా టెంట్ సిటీ
- పుష్కరాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.35 కోట్లు
- తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్య నిర్వహణ, ఘాట్ల నిర్మాణం, రహదారి మరమ్మతులు, పార్కింగ్ తదితర ఏర్పాట్లు



**కాళేశ్వరం**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం క్షేత్రంలోని త్రివేణి సంగమంలో సరస్వతి నది పుష్కరాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు సరస్వతీనది పుష్కరస్నానమాచరించారు. అనంతరం నదీ మాతకు హారతి ఇచ్చారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 10 అడుగుల సరస్వతిదేవి విగ్రహాన్ని, భక్తుల వసతి కోసం నిర్మించిన 86 గదుల సముదాయాన్ని సీఎం ప్రారంభించారు. గోదావరి, ప్రాణహిత నదులతో పాటు అంతర్వాహినిగా సరస్వతి నది కలిసే ఈ త్రివేణి సంగమంలో ఈ నెల 26 వరకు ఈ మహాక్రతువు జరగనుంది. బృహస్పతి (గురువు) మిథున రాశిలోకి ప్రవేశంతో - మిగతా3లో



### పీఓకేను అప్పగించకుంటే మరిన్ని యుద్ధాలు

- కేంద్రమంత్రి రాందాస్ అథవాలే
- పీవోకేను భారత్‌లో విలీనం చేయాలని
- ఆపరేషన్ సిందూర్‌తో భారత సైన్యం పాక్‌కు గుణపాఠం చెప్పిందని ప్రశంస
- వంద మంది ఉగ్రవాదులను మట్టుబెట్టామని వెల్లడి
- కాశ్మీర్ అంశంలో మూడో వ్యక్తి జోక్యం అనవసరమని స్పష్టీకరణ



### నిద్రపోనివ్వకుండా రహస్యాలు అడిగి: పాక్ చెరలో బీఎస్‌ఎఫ్ జవాన్‌కు వేధింపులు

- కస్టడీలో ఉండగా బీఎస్‌ఎఫ్ జవాన్‌ను పాక్ అధికారులు దూషించి, వేధించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడి
- వారివద్ద ఉన్నన్ని రోజులు చాలావరకు కళ్లకు గంతలు కట్టే ఉంచారని సమాచారం

### కాల్పుల విరమణ ఎవరు కోరుకున్నారో అందరికీ తెలుసు



- భారత విదేశాంగశాఖ మంత్రి జైశంకర్
- భారత్ కేవలం పీవోకే, టెర్రరిజం గురించి మాత్రమే మాట్లాడుతోంది
- సింధూ జలాల నిలిపివేతపై యథాతథ స్థితి కొనసాగుతోంది
- ఉగ్రవాదులకు మౌలిక వసతులు కల్పించే వ్యవస్థను రుపుమాపాలి"

### తేలని తెలంగాణ
# బీజేపీ గమనం

- కమలంలో ఎన్ని పువ్వు రేఖలున్నాయో అంత కన్నా ఎక్కువ గ్రూపులు
- రాష్ట్రంలో ఎన్నికలు ముగిసి ఏడాదిన్నర కావస్తున్నా ఇంకా కొత్త అధ్యక్షుడిని నియమించుకోలేని పరిస్థితి!
- అత్యధికులు పార్టీ రాష్ట్ర అధ్యక్ష స్థానానికి పోటీ పడేవారే! వీరిలో ఒకరంటే మరొకరికి పడదు.




**వరంగల్**

కాంగ్రెస్‌ను 'కప్పల తక్కెడ' అని విమర్శించే బీజేపీ తెలంగాణ విభాగం పార్టీ అంతర్గత వివాదాల్లో కాంగ్రెస్‌ను మించింది. కమలంలో ఎన్ని పువ్వు రేఖలున్నాయో అంత కన్నా ఎక్కువ గ్రూపులున్నా యని పార్టీ వర్గాలే నర్మగర్భ వ్యాఖ్య చేస్తాయి. రాష్ట్రంలో ఎన్నికలు ముగిసి ఏడాదిన్నర కావస్తున్నా ఇంకా కొత్త అధ్యక్షుడిని నియమించుకోలేని పరిస్థితి! ఉన్న ఎని మిది మంది ఎంపీలు, ఎనిమిది మంది ఎమ్మెల్యేల్లో... అత్యధికులు పార్టీ రాష్ట్ర అధ్యక్ష స్థానానికి పోటీ పడేవారే! వీరిలో ఒకరంటే మరొకరికి పడదు. పార్టీ జాతీయ బాధ్యులు కుదించిన రెండు, మూడు పేర్ల జాబితాల్ని అధిష్ఠానానికి సమర్పించినట్టు సమాచారం. పోయినసారి ఎన్నికల్లోనే వెనుకబడిన వర్గాల (బీసీ) వ్యక్తిని తెలంగాణ ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించిన బీజేపీ నాయకత్వం, అదే ఒరవడిలో బలమైన బీసీ సామా జికవర్గాలను మచ్చిక చేసుకునే 'సోషల్ ఇంజినీరింగ్'కు - మిగతా3లో

## టర్కీకి జామియా మిలియా ఇస్లామియా షాక్

- ఆ సంస్థలతో ఒప్పందాల నిలిపివేత
- టర్కీ విద్యా సంస్థలతో ఒప్పందాలు నిలిపివేసిన జామియా మిలియా ఇస్లామియా
- జేఎన్‌యూ బాటలోనే టర్కీపై చర్యలు తీసుకున్న విశ్వవిద్యాలయం
- 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాక్‌కు టర్కీ మద్దతే అందుకు కారణం
- దేశవ్యాప్తంగా 'బాయ్‌కాట్ టర్కీ' ప్రచారం... టర్కీ నుంచి దిగుమతుల నిలిపివేత





### దేశ ప్రధానిని పొగిడితే తప్పేంటి?

- కాంగ్రెస్ లోక్ సభ ఎంపీ శశిథరూర్
- నేను ఒక భారతీయుడిగా మాత్రమే ప్రధాని మోదీని పొగిడాను

## కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారు



- బీఆర్‌ఎస్ నేతలకు గట్టిగా ఇచ్చిపడేసిన మంత్రి సీతక్క
- పతి చిన్న విషయానికీ తెలంగాణ సెంటిమెంటును రుద్దకండి
- హెరిటేజ్ వాక్ సక్సస్ కావడంతో బీఆర్‌ఎస్ నేతలు కళ్లలో నిప్పులు పోసుకున్నారు
- "గుళ్లలోకి కాళ్లు కడుక్కొని వెళ్లడం గిరిజన సంప్రదాయం..

**వరంగల్**

మిస్ వరల్డ్ కంటెస్టెంట్ల ములుగు, రామప్ప దేవాలయ పర్యటనను వివాదాస్పదం చేస్తున్నారంటూ బీఆర్‌ఎస్ నేతలపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వార్థ రాజకీయాల కోసం ప్రతి అంశాన్నీ వక్రీకరించడం బిఆర్‌ఎస్ నాయకులకు పరిపాటిగా మారిందని ఫైర్ అయ్యారు. ప్రతి చిన్న విషయానికీ తెలంగాణ సెంటిమెంట్ ను రుద్ది తెలంగాణ - మిగతా3లో



## రాష్ట్రపతికి సుప్రీంకోర్టు డెడ్‌లైన్ ఏంటి?

- సంచలనంగా ద్రౌపది ముర్ము ప్రశ్నలు!
- రాష్ట్రపతి, గవర్నర్‌కు కోర్టులు గడువు నిర్దేశిస్తాయా?.
- రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 కింద బిల్లును సమర్పించినప్పుడు గవర్నర్ ముందున్న రాజ్యాంగపరమైన ఎంపికలేంటి?.
- రాజ్యాంగంలోని 361వ అధికరణం, 200వ అధికరణం కింద గవర్నర్ చర్యలకు సంబంధించి న్యాయ సమీక్షపై పూర్తి నిషేధం విధిస్తుందా?

# నిద్రపోనివ్వకుండా రహస్యాలు అడిగి: పాక్ చెరలో బీఎస్ఎఫ్ జవాన్‌కు వేధింపులు



**ఇంటర్నెట్‌డెస్క్:** పాక్ రేంజర్ల నిర్బంధంలో గత 21 రోజులుగా ఉన్న సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) జవాన్ పూర్ణమ్ కుమార్ షా విడుదలైన సంగతి తెలిసిందే. పాక్ అదుపులో ఉన్నప్పుడు ఆయనను నిద్ర పోనివ్వలేదని, దూషించారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. నిర్బంధంలో ఉన్నన్ని రోజులు పాక్ అధికారులు పూర్ణమ్‌ను మూడు ప్రాంతాల్లో తిప్పి ఒక లొకేషన్‌లో జైలు సెల్‌లో ఉంచారు. వారివద్ద ఉన్నన్ని రోజులు చాలావరకు కళ్లకు గంతలు కట్టే ఉంచారని సమాచారం. ఆయనను శారీరకంగా హింసకు గురిచేయలేదు కానీ.. మాటలతో మాత్రం వేధింపులకు గురిచేశారని ఆ వర్గాలు వెల్లడించాయి. కనీసం నిద్ర పోనివ్వలేదని, బ్రష్ చేసుకోవ్వలేదని తెలిపాయి. అలాగే సరిహద్దులో మోహరింపు గురించి, అక్కడ ఉండే సీనియర్ అధికారుల గురించి వివరాలు రాబట్టేందుకు ప్రయత్నించారని పేర్కొన్నాయి. కాంటాక్ట్ వివరాలు ఇవ్వాలని ఆ అధికారులు ఒత్తిడి చేశారని తెలుస్తోంది. అయితే బీఎస్ఎఫ్ నిబంధనల ప్రకారం ఆయన వద్ద ఎలాంటి ఫోన్ లేకపోవడంతో వారికి వివరాలు అందలేదు. ఇక ఈ ప్రశ్నలన్నీ అడిగిన అధికారులు సివిల్ దుస్తుల్లో ఉన్నారట.

పంజాబ్‌లోని ఫిరోజ్‌పుర్ సెక్టార్‌లో అంతర్జాతీయ సరిహద్దు వెంబడి రైతులకు రక్షణగా గత నెల 23న గస్తీ నిర్వహిస్తున్న సమయంలో పూర్ణమ్ అస్వస్థతకు గురయ్యారు. సమీపంలో ఓ చెట్టు కనబడటంతో దానికింద విశ్రాంతి తీసుకున్నారు. అది పాక్ భూభాగం అన్న విషయాన్ని గుర్తించలేకపోయారు. పాకిస్థాన్ రేంజర్స్ ఆయనను నిర్బంధంలోకి తీసుకున్నారు. జవాన్ విడుదల కోసం రెండు దేశాల భద్రతా దళాలు ఆరు సార్లు చర్చలు జరిపాయి. మరోవైపు పూర్ణమ్ కుటుంబసభ్యులు తీవ్రంగా ఆందోళన చెందారు. గర్భిణి అయిన ఆయన భార్య.. భర్త విడుదల కోసం కేంద్రాన్ని వేడుకున్నారు. కొన్నాళ్లపాటు భారత్ అధికారుల అభ్యర్థనలు పట్టించుకోకుండా పాక్ రేంజర్లు కాలయాపన చేశారు. అయితే ఈనెల మొదటివారంలో రాజస్థాన్‌లోని శ్రీగంగానగర్ సమీపంలో మన భూభాగంలోకి ప్రవేశించిన పాక్ రేంజర్ మహమ్మదుల్లాను బీఎస్ఎఫ్ అదుపులోకి తీసుకుంది. దీంతో పాకిస్థాన్ పైనా ఒత్తిడి పెరిగింది. ఈ క్రమంలోనే పూర్ణమ్‌ను విడుదల చేసింది. బీఎస్ఎఫ్ కూడా పాక్ రేంజర్‌ను అప్పగించింది.

# కాల్పుల విరమణ ఎవరు కోరుకున్నారో అందరికీ తెలుసు



**ఢిల్లీ:** పాక్ ఉగ్రవాదులను భారత్‌కు అప్పగించాల్సిందేనని భారత విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ తేల్చి చెప్పారు. కాల్పుల విరమణ ఎవరు కోరుకున్నారో అందరికీ తెలుసునంటూ ఆయన వ్యాఖ్యానించారు. భారత్ కేవలం పీవోకే, టెర్రరిజం గురించి మాత్రమే మాట్లాడుతోంది. సింధూ జలాల నిలిపివేతపై యథాతథ స్థితి కొనసాగుతోంది. ఉగ్రవాదులకు మౌలిక వసతులు కల్పించే వ్యవస్థను రుపుమాపాలి" అని జైశంకర్ పేర్కొన్నారు. పాకిస్థాన్‌తో చర్చలు ఉగ్రవాదంపై మాత్రమే ఉంటాయని ప్రధాని చాలా స్పష్టంగా చెప్పారని జైశంకర్ గుర్తు చేశారు. ఉగ్రవాదంపై చర్చించడానికి తాము సిద్ధంగా ఉన్నామని జైశంకర్ చెప్పారు. కాగా, ఆపరేషన్ సిందూర్, పాకిస్తాన్‌తో తాజా ఉద్రిక్తతలు, నిఘా వర్గాల హెచ్చరికల నేపథ్యంలో మంత్రులు, సీనియర్ ఉన్నతాధికారుల భద్రతపై కేంద్రం నిశితంగా దృష్టి పెట్టింది. విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌కు భద్రతను మరింత కట్టుదిట్టం చేసింది. మంత్రి కాన్వాయ్‌లో మరో రెండు బుల్లెట్ ప్రూఫ్ వాహనాలను చేరుస్తూ కేంద్ర హోం శాఖ నిర్ణయం తీసుకుంది. ఢిల్లీలోని ఆయన నివాసం చుట్టూ భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. జైశంకర్‌కు భద్రతను 2023లో వై నుంచి జెడ్ కేటగిరీకి పెంచారు. ఇప్పటికే రెండో అత్యున్నత స్థాయి భద్రత. అందులో భాగంగా 33 మందితో కూడిన సీఆర్‌పీఎఫ్ కమాండోల బృందం 24 గంటలూ ఆయనను కంటికి రెప్పలా కాపాడుతూ ఉంటుంది. జెడ్ కేటగిరీలో నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (ఎన్ఎస్‌జీ), 4 నుండి ఆరుగురు స్థానిక పోలీసు మంది కమాండోలతో సహా 22 మంది సిబ్బంది, ఒక బుల్లెట్ ప్రూఫ్ వాహనం, ఎస్కార్ట్ వాహనాలుంటాయి. సాధారణంగా ఉన్నత స్థాయి రాజకీయ నాయకులకు, ప్రముఖులకు, బెదిరింపులను ఎదుర్కొంటున్న వారికి ఈ స్థాయి భద్రత అందిస్తారు. కేంద్ర రక్షణ జాబితాలోని వీఐపీ భద్రతా కవర్ జెడ్%-%ప్లస్ (అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ లైజన్), జెడ్, వై, వై%-%ప్లస్, ఎక్స్ దాకా ఉంటుంది. ప్రస్తుతం కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాతో సహా దాదాపు 200 మందికి సీఆర్‌పీఎఫ్ వీఐపీ భద్రతా సంరక్షణ ఉంది.

# రాష్ట్రపతికి సుప్రీంకోర్టు డెడ్‌లైన్ ఏంటి?



**ఢిల్లీ:** ఇటీవలి కాలంలో సుప్రీంకోర్టు ఇచ్చిన పలు తీర్పులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్రంగా ఖండించారు. తమిళనాడు ప్రభుత్వం వర్సెస్ గవర్నర్ కేసులో, రాష్ట్ర బిల్లులపై గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవడానికి గడువు విధిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా గవర్నర్‌తో పాటు రాష్ట్రపతికీ గడువు విధించడంపై తాజాగా ద్రౌపదీ ముర్ము స్పందించారు. ఈ క్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము.. రాజ్యాంగంలో అలాంటి నిబంధనేదీ లేనప్పుడు.. సుప్రీంకోర్టు తీర్పు ఎలా ఇచ్చిందని ప్రశ్నించారు. రాజ్యాంగంలోని 143 ఆర్టికల్ కింద ఉన్న ప్రత్యేక అధికారాలను వినియోగించుకొని సుప్రీంకోర్టు తీర్పుపై రాష్ట్రపతి పలు పశ్నలు సంధించారు. ఈ ప్రశ్నలపై న్యాయస్థానం తమ అభిప్రాయాలను తెలియజేయాలని అడిగినట్లు సమాచారం. ఈ అంశంపై స్పందించేందుకు భారత ప్రధాన న్యాయమూర్తిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జస్టిస్ బీఆర్ గవాయ్ త్వరలోనే రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేసే అవకాశం ఉంది.

అలాగే, రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 గవర్నర్ అధికారాలను, బిల్లులకు ఆమోదం తెలపడం లేదా నిలిపివేయడం, రాష్ట్రపతి పరిశీలన కోసం బిల్లును రిజర్వ్ చేయడం వంటి విధానాలను వివరిస్తుందని రాష్ట్రపతి హైలైట్ చేశారు. అయితే, ఈ రాజ్యాంగ ఎంపికలను ఉపయోగించుకోవడానికి గవర్నర్‌కు ఎలాంటి గడువును ఆర్టికల్ 200లో పేర్కొనలేదని అన్నారు.

**సుప్రీంకోర్టును అడిగిన ప్రశ్నలివే..**

రాష్ట్రపతి, గవర్నర్‌కు కోర్టులు గడువు నిర్దేశిస్తాయా?.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 కింద బిల్లును సమర్పించినప్పుడు గవర్నర్ ముందున్న రాజ్యాంగపరమైన ఎంపికలేంటి?.

రాజ్యాంగంలోని 361వ అధికరణం, 200వ అధికరణం కింద గవర్నర్ చర్యలకు సంబంధించి న్యాయ సమీక్షపై పూర్తి నిషేధం విధిస్తుందా?


రాజ్యాంగంలోని ఆర్టికల్ 201 కింద రాష్ట్రపతి రాజ్యాంగ విచక్షణ వినియోగం న్యాయ సమ్మతమైనదా?

రాష్ట్రపతి లేదా గవర్నర్ అధికారాలను ఆర్టికల్ 142 కింద సుప్రీంకోర్టు తన సొంత అధికారాలతో ఎలా భర్తీ చేయగలదు?.

సుప్రీంకోర్టుకు ఉన్న ప్లీనరీ అధికారాలను రాష్ట్రాలు కేంద్రానికి వ్యతిరేకంగా దుర్వినియోగం చేస్తున్నాయా?.

ఆర్టికల్ 201 కింద రాష్ట్రపతి, ఆర్టికల్ 200 కింద గవర్నర్ రాజ్యాంగ విచక్షణాధికారం ఉపయోగించడం న్యాయబద్ధమేనా?.రాజ్యాంగంలో రాష్ట్రపతి అధికారాల మేరకు ఆర్టికల్ 143 కింద సుప్రీం కోర్టు సలహాను పొందడానికి లేదా గవర్నర్, రాష్ట్రపతి అనుమతి కోసం బిల్లును రిజర్వ్ చేయడం లేదా ఇతర విధంగా సుప్రీంకోర్టు అభిప్రాయం పొందడం అవసరమా? అని ప్రశ్నించారు.

# పాక్ దగ్గర ఉన్న అణుబాంబులను లాక్కోండి.. రాజ్‌నాథ్ సింగ్ విజ్ఞప్తి



**జమ్మూకాశ్మీర్:** ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన తర్వాత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మొదటిసారి జమ్మూకాశ్మీర్‌కు వెళ్లారు. గురువారం అక్కడి పరిస్థితులను సమీక్షించారు. ఆర్మీకి సంబంధించిన 15 కాప్స్ హెడ్ క్వాటర్స్‌కు కూడా ఆయన వెళ్లారు. అక్కడ ఆర్మీ జవాన్లతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటంపై కేంద్రమంత్రి మాట్లాడారు. బాధ్యత లేని.. మూర?మైన పాకిస్థాన్ లాంటి దేశం దగ్గర అణుబాంబులు ఉండటం మంచిది కాదని ఆయన అన్నారు. పాక్ దగ్గర ఉన్న అన్ని అణుబాంబులను ఇంటర్ నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ స్వాధీనం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. 'ఉగ్రవాదానికి.. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో అమరులైన జవాన్లకు శిరస్సు వంచి వందనం చేస్తున్నా. వారికి నివాళులు అర్పిస్తున్నా. గాయపడ్డ జవాన్లకు సెల్యూట్ చేస్తున్నా. వారు త్వరగా కోలుకోవాలని దేవుణ్ని ప్రార్థిస్తున్నా. పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన అమయాకమైన పౌరులకూ నివాళులు అర్పిస్తున్నా. ఆపరేషన్ సిందూర్ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా చేసిన అతి పెద్ద ఆపరేషన్. ఉగ్రవాదాన్ని అంతం చేయడానికి ఎంతవరకైనా వెళ్తాం. ఉగ్రవాదులకు ఆశ్రయం ఇవ్వడాన్ని పాకిస్థాన్ ఇకనైనా ఆపాలి. ఉగ్రవాదులే లక్ష్యంగా ఇండియన్ ఆర్మీ దాడులు చేసిందని ప్రపంచం మొత్తానికి తెలుసు. ఈ రోజుకూ ఉగ్రవాదానికి వ్యతిరేకంగానే పోరాటం చేస్తున్నాం. అణు బాంబు బెదిరింపులకు సైతం భయపడలేదు. పాకిస్థాన్ ఎంత చెత్తగా ఇండియాను బెదిరించిందో ప్రపంచం మొత్తం చూసింది. శ్రీనగర్ గడ్డమీద నుంచి ఓ ప్రశ్న లేవనెత్తుతున్నా. బాధ్యత లేని.. మూర?మైన దేశం చేతిలో అణుబాంబులు ఉండటం ఎంత వరకు మంచిది. ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ ఆ బాంబులను స్వాధీనం చేసుకోవాలని' అన్నారు.

## దేశ ప్రధానిని పొగిడితే తప్పేంటి?



**న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో భారత ప్రభుత్వం.. ఆపరేషన్ సిందూర్ తో పాకిస్తాన్ కు ముచ్చెమటలు పట్టించగా, దానిని కాంగ్రెస్ లోక్ సభ ఎంపీ శశిథరూర్ కొనియాడారు. ప్రత్యేకంగా ఇక్కడ ప్రధాని నరేంద్ర మోదీపై పొగడ్తల వర్షం కురిపించారు. దేశాన్ని మోదీ నడిపిస్తున్న తీరు అమోఘమంటూ కొనియాడారు. దీనిపై కాంగ్రెస్ మండిపడింది. శశిథరూర్ 'లక్ష్మణ రేఖ' దాటారంటూ విమర్శించింది. దీనిపై శశిథరూర్ తీవ్రంగా స్పందించారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. ' ఇక్కడ భారత్, పాకిస్తాన్ ల మధ్య జరిగిన యుద్ధాన్ని ప్రత్యేక కోణంలో చూడాలి. నేను ఒక భారతీయుడిగా మాత్రమే ప్రధాని మోదీని పొగిడాను. ఇది నాకు చాలా గర్వంగా కూడా ఉంది. ఇది నా వ్యక్తిగతమైన అభిప్రాయం మాత్రమే. దీనికి పార్టీ నిర్ణయంతో పనేంటి?' అంటూ ధ్వజమెత్తారు. 'భారత్, పాకిస్తాన్ ల యుద్ధంపై నన్ను కొంతమంది అడిగారు. దీన్ని మీరు ఎలా చూస్తారు అని ప్రశ్నించారు. దీనిపై నాకు అవగాహన ఉంది కాబట్టి మాట్లాడా. ఇక్కడ నేను మాట్లాడింది అంతా క్లియర్ గానే ఉంది. ఒక భారతీయుడిగా నా వ్యక్తిగత అభిప్రాయాన్ని వ్యక్తం చేశాను. ఇక్కడ ప్రధాని మోదీని పొగిడితే పార్టీ అభిప్రాయం ఎలా అవుతుంది' అని మీడియా అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు శశిథరూర్. కాగా, ఆపరేషన్ సిందూర్ లో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ చేపడుతున్న కార్యక్రమాలపై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ పొగడ్తల వర్షం కురిపించారు. రెండు రోజుల క్రితం శశిథరూర్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ దేశాన్ని నడిపిస్తున్న తీరు అఘోఘమంటూ వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్ తో దాయాది పాకిస్తాన్ కు ఒక క్లియర్ మెస్సేజ్ పంపించారని అన్నారు. ఇక్కడ పాకిస్తాన్ ఏదో సాధించినట్లు చెప్పుకుంటున్న దానిని అస్సలు పట్టించుకోవాల్సి అవసరం లేదన్నారు. ఆపరేషన్ సిందూర్ తో పాకిస్తాన్ ఏం జరిగిందో అంతా చూశారన్నారు శశిథరూర్. భారత్, పాకిస్తాన్ ల మధ్య చోటు చేసుకున్న ఉద్రిక్తతను సమర్థవంతంగా తిప్పికొట్టారని, ఇందులో తమకు ఎటువంటి సందేహం లేదన్నారు శశిథరూర్. ఇక కోవిడ్ సమయంలో కూడా ప్రధాని మోదీ స్పందించిన తీరును ఈ సందర్భంగా శశిథరూర్ ప్రస్తావించారు.

## పీఓకేను అప్పగించకుంటే మరిన్ని యుద్ధాలు



పీఓకే అంశంపై కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రి రాందాస్ అథవాలే కీలక వ్యాఖ్యలు చేశారు. పీవోకేను భారత్‌లో విలీనం చేయాల్సిందేనని, ఒకవేళ పాకిస్థాన్ అందుకు అంగీకరించని పక్షంలో దానిని స్వాధీనం చేసుకునేందుకు మరిన్ని యుద్ధాలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ ను ప్రశంసించిన అథవాలే, ఈ ఆపరేషన్ ద్వారా భారత సైన్యం పాకిస్థాన్ ఆర్మీకి తగిన రీతిలో బుద్ధి చెప్పిందని అన్నారు. "పాకిస్థాన్ ను భారత్ గట్టిగా దెబ్బతీసింది. కాల్పుల విరమణ అనేది కొన్ని రోజులు మాత్రమే ఉంటుంది. మన సైన్యం దాయాది దేశానికి సరైన గుణపాఠం నేర్పింది. పాకిస్థాన్‌లో తలదాచుకున్న వంద మంది ఉగ్రవాదులను హతమార్చాం. ఈ ఆపరేషన్‌ను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మధ్యవర్తిత్వంతో ముగించలేదు. పీవోకేను భారత్‌కు అప్పగించాలని, ఉగ్రవాద కార్యకలాపాలను తక్షణమే నిలిపివేయాలని పాకిస్థాన్ ముందు భారత్ స్పష్టమైన ప్రతిపాదనలు ఉంచింది" అని వివరించారు. కశ్మీర్ వివాదంలో మూడో వ్యక్తి ప్రమేయాన్ని అంగీకరించే ప్రసక్తే లేదని అథవాలే తేల్చిచెప్పారు. "తూటాకు తూటాతోనే సమాధానం చెప్పడమనేది భారత విధానం. పీవోకే భారత్‌లో అంతర్భాగమని గతంలో పార్లమెంటు వేదికగా కూడా నేను స్పష్టం చేశాను. ఒకవేళ పాకిస్థాన్ దానిని అప్పగించకపోతే, దాన్ని తిరిగి మన ఆధీనంలోకి తెచ్చుకోవడానికి మరిన్ని యుద్ధాలు చేయాల్సి ఉంటుంది" అని ఆయన పునరుద్ఘాటించారు. ప్రస్తుత సున్నితమైన పరిస్థితులను విపక్షాలు రాజకీయం చేయవద్దని కూడా అథవాలే హితవు పలికారు.

## టర్కీకి జామియా మిలియా ఇస్లామియా షాక్

పాకిస్థాన్‌కు టర్కీ బాహాటంగా మద్దతు తెలుపుతున్న నేపథ్యంలో భారత్?లో వ్యతిరేకత కొనసాగుతోంది. ఈ క్రమంలో ఢిల్లీలోని ప్రతిష్ఠాత్మక జామియా మిలియా ఇస్లామియా (జేఎంఐ) విశ్వవిద్యాలయం కీలక నిర్ణయం తీసుకుంది. టర్కీలోని వివిధ విద్యా సంస్థలతో గతంలో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాలను (ఎంఓయూ) నిలిపివేస్తున్నట్లు జేఎంఐ అధికారికంగా ప్రకటించింది. ఈ విషయాన్ని విశ్వవిద్యాలయ అధికార ప్రతినిధి ప్రొఫెసర్ సైమా సయీద్ జాతీయ మీడియాకు తెలియజేశారు. కొంతకాలం క్రితం, పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' సమయంలో టర్కీ పాకిస్థాన్‌కు బహిరంగంగా మద్దతు పలికింది. ఈ చర్యపై భారతదేశంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. దీంతో ఢిల్లీలోని జేఎన్‌యూ టర్కీలోని ఇనొను యూనివర్సిటీతో కుదిరిన విద్యా ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేసింది. ఇప్పుడు జేఎన్‌యూ బాటలోనే జామియా మిలియా ఇస్లామియా కూడా పయనించింది. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో టర్కీ తన సైనిక విమానాలను, ఒక యుద్ధనౌకను పాకిస్థాన్‌కు పంపించిందని పెద్ద మొత్తంలో డ్రోన్లను కూడా సరఫరా చేసిందని వార్తలు వెలువడ్డాయి. ఈ ఆయుధాలను పాకిస్థాన్ భారత్‌పై ప్రయోగించినట్లు ఆధారాలు లభించాయి. భూకంపం సంభవించినప్పుడు మానవతా దృక్పథంతో భారత్ అందించిన సహాయాన్ని టర్కీ విస్మరించి పాకిస్థాన్‌కు మద్దతు పలకడం పట్ల దేశవ్యాప్తంగా తీవ్ర నిరసన వ్యక్తమైంది.

## అందుకే కులగణనకు ప్రధాని మోదీ అంగీకారం

**దర్భంగా:** దేశంలో అణగారిన వర్గాల నుంచి వ్యతిరేకత ఎదురవుతుందనే భయంతోనే ప్రధాని మోదీ కులగణనకు అంగీకరించారని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అన్నారు. వెనుకబడిన వర్గాల తరఫున పోరాడుతున్న ప్రతిపక్షానికి ప్రధాని భయపడ్డారని అన్నారు. బిహార్‌లోని దర్భంగాలో నిర్వహించిన సమావేశంలో మిథిలా యూనివర్సిటీ విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. తాను ఇక్కడికి రాకుండా అడ్డుకునేందుకు స్థానిక నేతలు, అధికారులు ఎంతో ప్రయత్నించారని అన్నారు. అన్ని అడ్డంకుల్నీ అధిగమించి వచ్చానని చెప్పారు. ఈ ఏడాది చివర్లో బిహార్ శాసనసభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇప్పటి నుంచే ఎన్నికల వ్యూహాలను అమలు చేస్తోంది. అందులో భాగంగానే బిహార్‌లో యువతతో మమేకమయ్యేందుకు తలపెట్టిన 'శిక్షా న్యాయ్ సంవాద్' కార్యక్రమాన్ని రాహుల్ గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మిథిలా యూనివర్సిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. " ఈ సమావేశాన్ని అడ్డుకునేందుకు అధికారపార్టీ నాయకులు, అధికారులు ఎంతో ప్రయత్నించారు. యూనివర్సిటీ గేటు బయటే నా కారును నిలిపివేశారు. అయినా, నేను వెనకడుగు వేయలేదు. నడుచుకుంటూ సభా వేదిక మీదికి చేరుకున్నాను. బిహార్ ప్రభుత్వం నన్ను ఎందుకు ఆపలేకపోయిందో తెలుసా? మీ అందరి అభిమానమే నన్ను ముందుకు నడిపించింది. ఇదే శక్తి నరేంద్ర మోదీని గద్దె దించుతుంది. ప్రతిపక్షాల డిమాండ్ మేరకే కులగణను మోదీ అంగీకరించారు. ఈ విషయం దేశ ప్రజలందరికీ తెలుసు" అని రాహుల్ అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కాకుండా...అంబానీ, అదానీల కోసమే పని చేస్తోందని రాహుల్ విమర్శించారు.

# తేలని తెలంగాణ బీజేపీ గమనం

మొదటిపేజీ తరువాయి

యత్నిస్తోంది. ముది రాజ్, మున్నూరు కాపు (బీసీ), మాదిగ (ఎస్సీ) సామాజికవర్గాలకు ప్రాధాన్యంతో 'త్రీ-ఎమ్ ఫార్ములా'ను ముందుకు తోస్తోంది. మల్కాజ్‌గిరిఎంపీ ఈటల రాజేందర్, కేంద్ర మంత్రి బండి సంజయ్ (కరీంనగర్) పేర్లను అధినాయకత్వం సీరి యస్‌గా పరిశీలిస్తోందని అంటున్నారు. ఒకరు ముది రాజ్ సామాజికవర్గానికి చెందితే మరొకరు మున్నూరు కాపు సామాజికవర్గం వారు. బండి సంజయ్ ఇది వరకు అధ్యక్షులుగా ఉండి ఇప్పుడు కేంద్రమంత్రిగా ఉన్నందున ఈటల రాజేందర్ వైపు అధినాయకత్వం కొంత మొగ్గింది. పార్టీలో తరచూ రగిలే పాత (తొలి నుంచి పార్టీలో ఉన్న), కొత్త (ఇతర పార్టీల నుంచి బీజేపీలోకి వచ్చిన) నాయకుల మధ్య ఉండే స్పర్థ ఒక అడ్డంకిగా మారింది. పార్టీ పాత నాయకులు పలువురు ఈ ఆలోచనను వ్యతిరేకించారు. దానికి తోడు పార్టీ నియమావళి ప్రకారం పదిసార్లకు తగ్గకుండా సాధా రణ సభ్యుడిగా, కనీసం మూడు పర్యాయాలు క్రియా శీల సభ్యుడిగా ఉన్న వారిని మాత్రమే అధ్యక్షుడిగా నియమించాలని ఉంది. తమిళనాడు బీజేపీ రాష్ట్రాధ్య క్షుడిగా అన్నామలైని నియమించే విషయంలో లోగడ ఇటువంటి అడ్డంకే వచ్చింది. ఆయన 2017లో ఏఐఏడీఎంకే పార్టీ నుంచి బీజేపీలోకి వచ్చారు. పార్టీ నియమావళిని సడలించడం, పాత నాయకులకు నచ్చ జెప్పడం ద్వారా అధిష్ఠానం ఒక నిర్ణయం చేయవచ్చు. అలా చేస్తుందా? అన్నది ప్రశ్న. పార్టీ జాతీయ అధ్య క్షుడు జేపీ నడ్డా, ప్రధాన కార్యదర్శి సంతోష్ (సంస్థా గత వ్యవహారాలు), సునీల్ బన్సల్ (రాష్ట్ర ఇంచార్జీ) వారివైన నివేదికలు పై వారికి (మోదీ%-%షా ద్వయం) ఇచ్చారు. తెలంగాణలో బీజేపీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ, ఒక్క రాష్ట్రాధ్యక్ష ఎన్నిక మినహా దాదాపు పూర్తయింది. మండల, జిల్లా స్థాయి అధ్యక్షులు ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షులు ఎన్నికై రెండు, మూడు మాసాలవుతున్నా... రాష్ట్ర అధ్యక్ష ఎన్నికతో ముడివడి ఉండటం వల్ల జిల్లా కమిటీలు ఏర్పాటు కాలేదు.మండల స్థాయి కమిటీలు కూడా పూర్తిస్థాయిలో ఏర్పాటు కావాల్సి ఉంది. ఇవన్నీ పూర్తయితేనే సంస్థా గతంగా బలోపేతం చేసి, గ్రామ స్థాయి వరకు పార్టీని పటిష్ఠపరచి, స్థానిక సంస్థలకు సమాయత్తం చేయడా నికి వీలవుతుంది. అన్ని స్థాయిల్లో మూడోవంతు మహిళలుండాలి. రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి కమి టీల్లోనూ 'త్రీ ఎమ్ ఫార్ములా'కు ప్రాధాన్యం ఇవ్వాలని



నాయకత్వం భావిస్తోంది. రాష్ట్రాధ్యక్ష నియామకపు చిక్కుముడి వీడితే ఈ అన్నీ ఓ కొలిక్కివస్తాయి. అంచనాల స్థాయిలో బీఆర్ఎస్ రాష్ట్రంలో పుంజు కోవట్లేదని భావిస్తున్న బీజేపీ శ్రేణులు కాంగ్రెస్ ప్రభుత్వానికి రాష్ట్రంలో తామే ప్రత్యామ్నాయమని భావిస్తున్నాయి. నిజంగానే ప్రజలు ఆ దిశలో ఆలోచించినా... ఆ పరిస్థితిని సానుకూలంగా మలచుకునే స్థితిలో పార్టీ లేదని బీజేపీ వర్గాలే అంగీకరిస్తున్నాయి. 'త్రీ ఎమ్ ఫార్ములా'లో భాగమైన మాదిగలను ఆకట్టుకో వడానికి గత ఎన్నికల్లోనే మంద కృష్ణ మాది గను అక్కున చేర్చుకొని ప్రధాని మోదీ ఎస్సీ వర్గీక రణకు సానుకూలత ప్రకటించారు. సుప్రీంకోర్టు తీర్పు దరిమిలా, సదరు బాధ్యతను రాష్ట్రాలకు అప్పగిస్తూ కేంద్రం నిర్ణయించడం, రాష్ట్రంలో ఆ మేర చట్టం తీసుకురావడం జరిగిపోయాయి. పార్టీని గెలిపిస్తే బీసీని సీఎంగా చేస్తామని ఎన్ని కల ప్రకటన చేస్తూ, సరిగ్గా ఎన్నికల ముందు బీసీ రాష్ట్రాధ్యక్షుడిని కారణం చెప్పకుండా అధిష్ఠానం పక్కకు తప్పించడాన్ని ఇప్పటికీ తప్పుబట్టేవారు పార్టీలో ఉన్నారు. అదే సమయంలో, నాటి అసెంబ్లీ ఎన్నికల్లో ముక్కోణపు పోటీని నివారించి బీఆర్ఎస్ పూర్తిగా తుడిచిపెట్టుకుపోయేలా చేసి, ఏడాది తర్వాత వచ్చిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో ముఖాముఖి తలపడి ఆధిక్యత తీసుకోవడం పార్టీ వ్యూహమని,అందుకే అలా చేశారని చెప్పేవాళ్లూ ఉన్నారు. వ్యూహాలు ఎత్తుగడల సంగతెలా ఉన్నా... ఢిల్లీ నాయ కత్వం స్థాయిలో రాష్ట్ర పార్టీ పని చేయటం లేదనే భావన బలంగా ఉంది. పార్లమెంటు కమిటీ హాలులో ప్రత్యేక సమావేశం పెట్టి ప్రధాని మోదీ మందలించిన తర్వాత రాష్ట్ర ఇంచార్జీ బన్సల్ మందలించింది కూడా అందుకే! 'గోడమీద రాతల నుంచి చిన్న పోస్టర్ అతికించడం వరకు... అన్నీ డబ్బుమయం అయిపోయాయి తప్ప తెలంగాణలో ఆశించిన ఫలితాలు రావట్లేద'ని ఆయన మండిపడటం వెనుక ఎంత నిజముందో పార్టీ రాష్ట్ర నాయకత్వం బేరీజు వేసుకోవాలి.

# గిగ్ వర్క్స్ కోసం చట్టం సిద్ధం

**హైదరాబాద్ :** గిగ్ అండ్ ప్లాట్ ఫాం వర్కర్స్ కోసం ప్రత్యేక బిల్లును తీసుకొస్తున్నట్లు ప్రకటించింది తెలంగాణ ప్రభుత్వం. ముసాయిదా బిల్లును విడుదల చేసి, దానిపై అభ్యంతరాలు తీసుకుంటోంది.వీటి ఆధారంగా తుది బిల్లును తయారు చేసి అమల్లోకి తీసుకువస్తామని చెబుతోంది ప్రభుత్వం.అయితే, తాము ఆశించిన మేరకు బిల్లు తీసుకురాలేదంటున్నారు తెలగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు.2022 జూన్‌లో నీతి ఆయోగ్ విడుదల చేసిన నివేదిక ప్రకారం... 2020-21 నాటికే భారత్‌లో 77లక్షల మంది గిగ్ రంగంలో ఉపాధి పొందుతున్నట్లుగా గుర్తించారు. ప్రస్తుతం ఈ సంఖ్య ఇంకా ఎక్కువ ఉండవచ్చని అంచనా.దేశ శ్రామిక రంగంలో గిగ్ వర్కర్స్ వాటా 1.5 శాతంగా ఉందని నీతి ఆయోగ్ తన నివేదికలో పేర్కొంది.2029-30 నాటికి గిగ్ వర్కర్లు సుమారు 2.35 కోట్లకు చేరుతారని, శ్రామిక రంగంలో వీరి వాటా 6.7శాతానికి చేరుకుంటుందని అంచనా.గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్స్‌కు సామాజిక భద్రత కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించింది నీతి ఆయోగ్.తెలంగాణలో 4.20 లక్షల మంది గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్స్ ఉన్నారని తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్ ఫాం వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ సలావుద్దీన్ బీబీసీతో చెప్పారు.స్విగ్గీ, జొమాటో, ర్యాపిడో, ఓలా లాంటి యాప్ బేస్డ్ ట్యాక్సీ డ్రైవర్స్ లేదా మోటార్ సైకిల్ రైడర్స్, డెలివరీ ఏజంట్స్‌తో పాటు గిగ్ అండ్ మార్కెట్ ప్లాట్‌ఫాంలలో పనిచేసే ఫ్రీలాన్స్ లేదా పార్ట్ టైం వర్కర్లందరూ గిగ్ అండ్ ప్లాట్ ఫాం వర్కర్స్ కిందకు వస్తారు.తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్ ఫాం వర్కర్స్ (రిజిస్ట్రేషన్, సోషల్ సెక్యూరిటీ అండ్ వెల్ఫేర్) యాక్ట్,2025 పేరుతో ముసాయిదా బిల్లు ఉంది.ప్రస్తుతం ఈ ముసాయిదా బిల్లుపై అభ్యంతరాలు తీసుకుంటోంది తెలంగాణ కార్మిక శాఖ.ప్రత్యేకంగా తెలంగాణ గిగ్ అండ్ ఫ్లాట్‌ఫాం వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రతిపాదించింది. ఇది చట్టం వర్తించే తేదీ నుంచి అందుబాటులోకి వస్తుంది.బోర్డు ప్రధాన కార్యాలయం హైదరాబాద్‌లో ఉంటుంది.బోర్డులో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి ఎక్స్-అఫీషియో ఛైర్‌పర్సన్‌గా ఉంటారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించే అధికారి కార్యదర్శిగా ఉంటారు.కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఒకరు, రాష్ట్ర కార్మిక శాఖ, ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి లేదా ముఖ్య కార్యదర్శి లేదా కార్యదర్శి, ఫైనాన్స్ డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ, రవాణా శాఖ పిన్సిపల్ సెక్రటరీ, కార్మిక శాఖ కమిషనర్ ఎక్స్-అఫీషియో సభ్యులుగా ఉంటారు.గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్స్ తరపున నలుగురు సభ్యులు (ఒక మహిళ),అగ్రిగేటర్స్ నుంచి నలుగురు సభ్యులు (ఒక మహిళ), పౌర సమాజం నుంచి ఇద్దరు ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు.వీరిని రాష్ట్ర ప్రభుత్వం నామినేట్ చేస్తుంది. డాటా కలెక్షన్, ఐటీ సిస్టమ్స్ పరంగా సాంకేతిక నిపుణుడు ప్రత్యేక ఆహ్వానితుడిగా ఉంటారు. వీరి పదవీకాలం మూడేళ్లు ఉంటుంది.గిగ్ వర్కర్లుగా పనిచేసే వ్యక్తులు రాష్ట్ర ప్రభుత్వం వద్ద రిజిస్టర్ చేసుకుంటే ప్రతి కార్మికుడికీ ఓ యూనిక్ ఐడీ ఇస్తారు.అగ్రిగేటర్స్ లేదా ఫ్లాట్‌ఫాంలు ఈ చట్టం అమల్లోకి వచ్చిన 45 రోజులలోగా వెల్ఫేర్ బోర్డులో తమ సంస్థలు లేదా కంపెనీలను రిజిస్టర్ చేసుకోవాలి.ఆయా సంస్థలు వర్కర్స్ విషయంలో మతం, జాతి, కులం, లింగం పుట్టిన స్థలం, వైకల్యం ఆధారంగా ఎలాంటి వివక్ష చూపించకూడదు.ఎవరైనా వర్కర్‌ను ఉద్యోగం నుంచి తొలగించాలంటే ఏడు రోజుల ముందుగా రాతపూర్వక నోటీసు ఇవ్వాలి.కానీ, వినియోగదారుడు (కస్టమర్)కి హాని జరిగిందని గుర్తిసే వెంటనే తొలగించే అధికారం ఆయా సంస్థలకు ఉంటుంది.వర్కర్స్‌కు ఇచ్చే వేతనాల్లో కోత పెడితే, వాటిని వారికి చేసే పేమెంట్స్ ఇన్‌వాయిస్‌లో చూపించాలి.గిగ్ వర్కర్స్ చేసే ఫిర్యాదులు లేదా సందేహాలను నివృత్తి చేసేందుకు ప్రత్యేకంగా ఒక వ్యక్తిని ప్రతి ఫ్లాట్‌ఫాం నియమించుకోవాలి. సదరు వ్యక్తి వివరాలు వర్కర్‌కు తెలిసేలా ఫ్లాట్‌ఫాం అప్లికేషన్‌లో ఉండాలి.రాష్ట్ర ప్రభుత్వం గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్స్ కోసం ప్రత్యేక నిధి (తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్స్ సోషల్ సెక్యూరిటీ అండ్ వెల్ఫేర్ ఫండ్) ఏర్పాటు చేయనుంది.నిధులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూపంలో ఇవ్వడంతోపాటు సంస్థలు, గిగ్ వర్కర్స్ ఇచ్చే మొత్తాన్ని ఫండ్‌లో జమచేస్తారు.తెలంగాణ గిగ్ అండ్ ఫ్లాట్‌ఫాం వర్కర్స్ వెల్ఫేర్ ఫండ్ ఫీజును అగ్రిగేటర్స్ లేదా ప్లాట్‌ఫామ్స్ నుంచి వసూలు చేస్తామని ప్రభుత్వం ప్రతిపాదించింది.గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్లకు చెల్లింపుల్లో ఒకశాతం తక్కువ కాకుండా, రెండు శాతానికి మించకుండా ఫీజు ఉంటుంది.

'సంస్థల తరఫున జరిగే లావాదేవీలన్నీ వెల్ఫేర్ ఫండ్ ఫీ వెరిఫికేషన్ సిస్టమ్ (డబ్ల్యూఎఫ్ఎఫ్వీఎస్) తో మ్యాప్ చేసి ఉంటుంది. దీన్ని రాష్ట్ర ప్రభుత్వం, బోర్డు పర్యవేక్షిస్తుంది" అని బిల్లులో ప్రతిపాదించింది తెలంగాణ ప్రభుత్వం.'సంస్థలు వెల్ఫేర్ ఫండ్ ఫీజు చెల్లించని పక్షంలో ఏడాది జైలు లేదా రెండు లక్షల రూపాయల వరకు జరిమానా లేదా రెండూ విధించే వీలుంటుంది. ఆయా సంస్థలు సమాచారం, స్టేట్‌మెంట్, రిపోర్టులు ఇచ్చేందుకు నిరాకరిస్తే, రూ.50 వేల వరకు జరిమానా విధించే వీలుంటుంది" అని ప్రభుత్వం చెబుతోంది.రాష్ట్ర ప్రభుత్వం తరఫున గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్స్ కోసం ప్రత్యేక ఫండ్ ఏర్పాటు చేస్తానని చెబుతున్నప్పటికీ,అది ఎంత అనేది చట్టంలో ప్రస్తావించలేదని చెబుతున్నారు గిగ్ వర్కర్లు."కనీస వేతనాలు, సామాజిక భద్రత, ఉద్యోగ భద్రత హక్కులు చట్టంలో పెట్టాలి. వీటిని నిబంధనలకే పరిమితం చేయకూడదు" అని బీబీసీతో చెప్పారు సలావుద్దీన్.అయితే, అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్ల పాలసీని తీసుకువస్తున్నామని, మే ఒకటో తేదీన కార్మిక దినోత్సవం సందర్భంగా ప్రకటించారు సీఎం రేవంత్ రెడ్డి.అధికారం చేపట్టిన వెంటనే అసంఘటిత రంగంలో పని చేస్తున్న గిగ్ వర్కర్ల కోసం రూ.5 లక్షల ప్రమాద బీమా అమలు చేశామని ఆయన చెప్పారు.గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్స్ నుంచి వచ్చే విజ్ఞప్తులను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక అధికారిని నియమిస్తుందని బిల్లులో ప్రభుత్వం ప్రతిపాదించింది. మరోవైపు, "ప్రభుత్వం ప్రతిపాదించిన బోర్డులో వర్కర్స్, ప్లాట్ ఫాంలు, ప్రభుత్వం నుంచి సమాన ప్రాతినిధ్యం ఉండాలి. బోర్డ్ కేవలం సలహాలివ్వడానికే పరిమితం కాకుండా జరిమానాలు విధించడం, కంపెనీలపై పర్యవేక్షణ, విచారణ నిర్వహించే అధికారం ఉండాలి" అని సలావుద్దీన్ సూచించారు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు 2023 నవంబరులో గిగ్ అండ్ ప్లాట్ ఫాం వర్కర్లతో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సమావేశమయ్యారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గిగ్ వర్కర్ల సంక్షేమానికి ప్రత్యేక చట్టం తీసుకువస్తామని అప్పట్లో ఆయన హామీ ఇచ్చారు.తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 2023 డిసెంబరులో సీఎం రేవంత్ రెడ్డి.. గిగ్ వర్కర్లతో సమావేశయ్యారు."రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలోనూ గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్ల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టం తీసుకువస్తాం" అని చెప్పారు.ఇందులో భాగంగా తెలంగాణలో ప్రత్యేక చట్టం తీసుకువచ్చేందుకు ముసాయిదా బిల్లును తెలంగాణ ప్రభుత్వం జారీ చేసింది. ఇప్పటికే దేశంలో రాజస్థాన్, కర్ణాటకలో గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్ల సంక్షేమానికి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టం తీసుకువచ్చాయి.బీమా సదుపాయం కల్పించడంతో పాటు ప్రమాదం జరిగితే ఇన్సూరెన్స్ వంటివి కల్పించాలని కోరారు. ప్రస్తుతం ముసాయిదా బిల్లు విడుదల చేసిన నేపథ్యంలో అభ్యంతరాల స్వీకరణకు ప్రభుత్వం ఏప్రిల్ 29 నుంచి మూడు వారాల గడువు ఇచ్చింది."ముసాయిదా బిల్లుపై అభ్యంతరాలను మెయిల్ చేయవచ్చు లేదా హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోనని కార్మికశాఖ భవన్‌లో రాతపూర్వకంగా ఇవ్వచ్చు"

## పల్లెలకు హెచ్ ఎఎం విధానంలో కొత్త రోడ్లు

**కరీంనగర్ :** సిరిసిల్ల జిల్లాలో రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. మొదటి దశలో 136.2 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణానికి ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టులో భాగంగా మండల కేంద్రాలను జిల్లా కేంద్రంతో అనుసంధానించేలా హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ విధానంలో రహదారులను నిర్మిస్తారు. దీంతో ఆయా కేంద్రాల నుంచి నిర్మించే రహదారుల వల్ల పల్లెల రూపు రేఖలు మారనున్నాయి. ఏ ఏ ప్రాంతాల్లో ఈ కొత్త రహదారులను అభివృద్ధి చేయనున్నారో ఇక్కడ తెలుసుకోండి.సిరిసిల్ల జిల్లాలో రవాణా వ్యవస్థను మెరుగుపరచడానికి ప్రభుత్వం అనేక రహదారి అభివృద్ధి ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టులో భాగంగా.. వివిధ మండల కేంద్రాలను జిల్లా కేంద్రంతో అనుసంధానించే లక్ష్యంతో హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ విధానంలో రహదారులను నిర్మించనున్నారు.ఈ ప్రాజెక్టులో భాగంగా బోయినపల్లి మండలం శాబాష్‌పల్లి నుండి నమిలికొండ వరకు 17.3 కిలోమీటర్ల రహదారిని అభివృద్ధి చేయనున్నారు. ఇది ఈ ప్రాంతంలోని గ్రామాల మధ్య అనుసంధానతను మెరుగుపరుస్తుంది. తంగళ్లపల్లి మండలంలోని జిల్లెల కూడలి నుండి ఇల్లంతకుంట వరకు 16.0 కిలోమీటర్ల రహదారిని నిర్మించనున్నారు. దీని వలన స్థానిక వాణిజ్యం, రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయి.సిద్దిపేట-కామారెడ్డి ప్రధాన రహదారిలో మాచారెడ్డి నుండి ముస్తాబాద్ వరకు 38.8 కిలోమీటర్ల రహదారిని అభివృద్ధి చేయనున్నారు. ఇది ప్రాంతీయ రవాణాకు ఎంతో కీలకం కానుంది. సిరిసిల్ల-ముస్తాబాద్ రహదారిలో నామాపూర్, వెంకటాపూర్, మరియు అవునూరు మీదుగా 12.4 కిలోమీటర్ల రహదారిని అభివృద్ధి చేయనున్నారు.. ఇది ఈ గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యాలను అందిస్తుంది.వేములవాడ -కోరుట్ల మధ్య 26 కిలోమీటర్ల రహదారిని అభివృద్ధి చేయనున్నారు.. ఇది రెండు పట్టణాల మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గిస్తుంది. చందుర్తి నుండి మోత్కురావుపేట వరకు 10.6 కిలోమీటర్ల రహదారిని అభివృద్ధి చేయనున్నారు.. ఇది ఈ ప్రాంతంలోని రవాణా వ్యవస్థను మెరుగుపరుస్తుంది.

## సరస్వతి పుష్కరాలు ప్రారంభం

-మొదటిపేజీ తరువాయి

సరస్వతి నదికి పుష్కరాలు మొదలయ్యాయి. బుధవారం రాత్రి 10.35 గంటలకే బృహస్పతి (గురువు) మిథున రాశిలోకి ప్రవేశించి పుష్కరకాలం ప్రారంభమవుతున్నా.. గురువారం సూర్యోదయం నుంచి పుష్కర స్నానాలు ఆచరించాలని కాళేశ్వరం ఆలయ అర్చకులు వివరించారు. ఇవాళ వేకువజామున 5.44 గంటలకు సరస్వతి ఘాట్ వద్ద శ్రీగురు మదనానంద సరస్వతి పీఠాధిపతి మాధవానంద ప్రత్యేక పూజలు నిర్వహించి పుష్కరాలను లాంఛనంగా ప్రారంభించారు.

**సరస్వతి నవరత్న మాల హారతి**

ప్రతిరోజూ సరస్వతి ఘాట్‌లో సాయంత్రం 6.45 నుంచి 7.35 గంటల వరకు సరస్వతి నవరత్న మాల హారతి ఉంటుంది. దీంతోపాటు కళా, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. భక్తులు రుసుము చెల్లించి బస చేసేందుకు వీలుగా తాత్కాలికంగా టెంట్ సిటీని నిర్మించారు. పుష్కరాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.35 కోట్లు కేటాయించింది. తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్య నిర్వహణ, ఘాట్ల నిర్మాణం, రహదారి మరమ్మతులు, పార్కింగ్ తదితర ఏర్పాట్లు చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి కాళేశ్వరానికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటుచేసింది. ప్రతిరోజు సగటున లక్షన్నర మంది వస్తారని దేవాదాయశాఖ అంచనా వేసింది.

## 'ఇది తెలంగాణ ఆడబిడ్డలకు అత్యంత తీవ్రమైన అవమానం'

హైదరాబాద్: మిస్ వరల్డ్ పోటీల్లో భాగంగా హైదరాబాద్ కు వచ్చిన విదేశీ వనితలకు తెలంగాణ ఆడబిడ్డల చేత కాళ్లు కడిగించడాన్ని కేంద్ర మంత్రి, బీజేపీ ఎంపీ కిషన్‌రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. ఈ విషయంలో తెలంగాణ ఆత్మగౌరవాన్ని, మన ఆడబిడ్డల అభిమానాన్ని తాకట్టుపెట్టారంటూ ధ్వజమెత్తారు. తెలంగాణ ఆడపడుచులతో విదేశీ వనితల కాళ్లు కడిగిస్తారా? అంటూ ప్రశ్నించారు కిషన్‌రెడ్డి. ఈ మేరకు గురువారం పత్రికా ప్రకటన విడుదల చేశారు కిషన్‌రెడ్డి. 'ప్రపంచదేశాల ముందు తెలంగాణ ఆత్మగౌరవాన్ని పెంచాల్సింది పోయి.. వారి ముందు మన ఆత్మాభిమానాన్ని తాకట్టుపెట్టేట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించడం సిగ్గుచేటు. 72వ మిస్‌వరల్డ్ పోటీల్లో భాగంగా.. కల్చరల్, స్పిరిచువల్ టూర్‌లో పాల్గొనేందుకు.. యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ అయిన రామప్ప దేవాలయానికి ప్రపంచ అందగత్తెలు వచ్చిన సందర్భంలో.. విదేశీ వనితల కాళ్లను తెలంగాణ మహిళలతో, దళిత, గిరిజన యువతులతో కడిగించడం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అహంకారానికి నిదర్శనం. మహిళా సాధికారతకు, మహిళల ధైర్యసాహసాలకు ప్రతీక అయిన రాణి రుద్రమదేవి ఏలిన గడ్డపై, చారిత్రక రామప్ప ఆలయ ప్రాంగణంలో తెలంగాణ మహిళలను అవమానించడం దురదృష్టకరం. సమ్మక్క, సారలమ్మ పుట్టిన గడ్డపై మహిళలకు అత్యంత తీవ్రమైన అవమానం జరిగింది. ఇది కాంగ్రెస్ పార్టీ సంస్కృతి. భారతీయులను విదేశీయుల ముందు మోకరిల్లేలా చేయడమే కాంగ్రెస్ పార్టీ చరిత్ర. ఢిల్లీలోని ఆ కాంగ్రెస్ పార్టీ పెద్దలను సంతృప్తి పరిచేందుకే రాహుల్ గాంధీ.. భారతీయ మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా కాళ్లు కడిగించారు. 'అతిథి దేవో భవ' మన విధానం.. కానీ అతిథిని గౌరవించే క్రమంలో మన మహిళల ఆత్మగౌరవాన్ని తగ్గించేలా వ్యవహరించడం క్షమార్హం కాదు. విదేశీ అందగత్తెలముందు మన గౌరవాన్ని పెంచేలా వ్యవహరించి ఉంటే బాగుండేది. కానీ మన గౌరవాన్ని దిగజార్చింది. ప్రజల గౌరవాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యత కానీ.. దీనికి విరుద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించడాన్ని తెలంగాణ బీజేపీ తీవ్రంగా ఖండిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు ఏమాత్రం సమర్థనీయం కాదు. ఇందుకుగానూ.. సోనియాగాంధీ, రాహుల్ గాంధీలతోపాటుగా రేవంత్ రెడ్డి.. భారతీయ మహిళలకు, తెలంగాణ మహిళా సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలి' అని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారు..

-మొదటిపేజీ తరువాయి

ప్రతిష్టను దిగజార్చవద్దని మంత్రి సీతక్క హెచ్చరించారు.

**నిప్పులు పోసుకున్నారు..**

ఈ సందర్భంగా బుధవారం నాడు మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు వరంగల్ వెయ్యి స్తంభాల గుడి, రామప్ప గుడి వద్ద హెరిటేజ్ వాక్ పర్యటన ఏర్పాట్లు చేసిన ఉన్నతాధికారులకు మంత్రి సీతక్క ధన్యవాదాలు తెలిపారు. హెరిటేజ్ వాక్ సక్సస్ కావడంతో బీఆర్ఎస్ నేతలు కళ్లలో నిప్పులు పోసుకున్నారని, కోడిగుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం చేస్తున్నారని సెటైర్లు వేశారు. ఇవాంక ట్రంప్ వచ్చినప్పుడు తోక పట్టుకుని తిరిగిన నాయకుడు.. ఎలాంటి సంస్కృతి, సంప్రదాయాలు పాటించారో అందరికీ తెలుసని బీఆర్ఎస్ నేతలకు మంత్రి సీతక్క చురకలు అంటించారు.

**దురహంకారం కాదా?..**

"గుళ్లలోకి కాళ్లు కడుక్కొని వెళ్లడం గిరిజన సంప్రదాయం.. అదే అక్కడ పాటించారు. అందులో ఒక ఈవెంట్ మేనేజ్మెంట్ అమ్మాయి సుందరీమణుల కాళ్లకు నీళ్లు పోసింది. దాన్ని పట్టుకుని తెలంగాణ ప్రభుత్వం చేసిందని బద్నాం చేస్తున్నారని, నిస్సిగ్గుగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం కాళ్లు కడిగితే అందరి కాళ్లూ కడిగించాలి కదా?. ఇలాంటి విషయాలను ప్రభుత్వానికి అంటగట్టడం సిగ్గు అనిపించడం లేదా?. ఎమ్మెల్సీ కవిత తన కాళ్ల దగ్గర కలెక్టర్‌ను కూర్చోబెట్టుకోవడం, కలెక్టర్లతో కేసీఆర్ కాళ్లు మొక్కించుకోవడం దురహంకారం కాదా?. దానికి వ్యతిరేకంగానే కదా ప్రజలు మిమ్మల్ని పక్కన పెట్టింది. తెలంగాణ ఆత్మగౌరవం గురించి మాట్లాడే అర్హత మీకుందా..?" అంటూ సీతక్క నిప్పులు చెరిగారు.

**అబద్దాలకు అంబాసిడర్‌గా**

ఈమధ్య సబితా ఇంద్ర రెడ్డి ములుగు మీద పచ్చి అబద్ధాలు చెబుతున్నారని, ఆమె మంత్రిగా ఉన్నప్పుడు ఏం మానవత్వం చూపిందో తెలుసని.. అబద్ధాలు కాకుండా వాస్తవాలు మాట్లాడితే బాగుంటుందని సూచించారు. అబద్దాలకు అంబాసిడర్ గా సబితమ్మ మారకూడదన్నారు. అధికారం పోయాక.. ప్రజలు, ఆత్మగౌరవం మీకు గుర్తుకు వచ్చిందా..? అని ప్రశ్నించారు

## రైతులతో ఆడుకుంటున్న మిల్లర్లు

**మహబూబ్ నగర్ :** ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కంటికి రెప్పలా కాపాడుకున్నప్పటికీ అధికారుల అలసత్వం రైతులకు శాపంగా మారు తోంది. ప్రాథమిక సహకార సంఘం, ఐకెపి, సివిల్ సప్లై, రెవెన్యూ శాఖల మధ్య కొరవడిన సమన్వయ లోపంతో వరి కొనుగోలు ఆలస్యం చేస్తూ చివరికి అకాల వర్షానికి ధా న్యం తడిసి అపారమైన నష్టాన్ని మిగులుస్తోంది.చెమటోడ్చి కుటుంబమంతా కష్టపడి పండించిన పంటను అమ్ముకునే దశలోనే అ ధికారులు అలసత్వంతో రెక్కల కష్టం పూర్తి గా వర్షార్పణమవుతుంది. అక్కడక్కడ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కొనుగోలు కేం ద్రాలను సందర్శిస్తూ పలు సూచనలు సలహాలు ఇస్తూనే హెచ్చరికలు సైతం జారీ చేశా రు.అయినప్పటికీ జిల్లా కలెక్టర్ ను సైతం లెక్కచేయకుండా సరైన సమయంలో గన్ని బ్యాగులు, టార్పిలీన్ ల్ల కొరత, ధాన్యం తరలింపు లారీల కొరత మార్కెట్కు ధాన్యాన్ని తీసుకు వచ్చినప్పటికీ కొనుగోలు చేయడం లో అలసత్వం ఇలాంటి కారణాలవల్ల రైతు లు పండించిన ధాన్యం వర్షానికి తడిసి వర ద పాలవుతోంది. జిల్లాలోని 4 నియోజకవర్గాల వారీగా ఈ రబీ సీజన్ వరి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆయా మిల్లులకు తరలించేందుకు లారీల ఏర్పాటుకు టెండర్లను పిలి చారు.రాజకీయ పార్టీల నేతలు తెరవెనుక లారీల తరలింపు అంశంలో కమిషన్లకు కక్కు ర్తి పడి లారీ డ్రైవర్లతో లారీ ఓనర్ అసోసియేషన్ పేర్లతో రాజకీయం చేస్తూ సరైన సం ఖ్యలో లారీలను ఏర్పాటు చేయకపోవడం తో చివరికి రైతులు తీవ్రంగా నష్ట పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయినా ఆయా నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు, అధికారులు పర్యవేక్షణ లోపం కారణంగా కిందిస్థాయి అ ధికారుల అలసత్వం వెరసి రైతులకు నష్టాన్ని తెచ్చి పెడుతోంది.అక్కడక్కడ కొ నుగోలు కేంద్రాలను సందర్శించే క్ర మంలోనూ ఫోటోలకు ఫోజులిస్తూ కంటి తు డుపుగా తనిఖీలు చేయడంతో చివరికి ఎక్కడ వేసినగొంగడి అక్కడే అన్న చందంగా ఆయా కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు అక్కడే తిష్ట వేసి ఉన్నాయి. సోమవారం ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, సివిల్ సప్లై ఐకెపి, పిఎసి ఎస్, వంటి శాఖలతో పాటు కిందిస్థాయి సి బ్బందితో కలిసి రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వరి కొనుగోలు అలసత్వంపై ప్రత్యేక సమీక్ష జరిపారు. ధాన్యం సరఫరాకు ఏర్పా టు చేసే లారీల కొరత ఎందుకొస్తుందంటూ ప్రశ్నించారు.గన్ని బ్యాగులను కృత్రిమ కొరత సృష్టించడం ఏంటని నిలదీశారు.

సంపాదకీయం

# ట్రంప్ మధ్యవర్తిత్వ వ్యాఖ్యలు

డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్ష పదవి అంతర్జాతీయ సంబంధాల్లో వివాదాస్పద ప్రవర్తనలో ఇమిడి ఉంది. ట్రంప్ దౌత్య అతిక్రమణలు, అవమానకరమైన భాష, భారత్‌పాకిస్తాన్ వివాదంలో అనవసర జోక్యం, ధనిక దేశంగా లేదా సైనికశక్తి బలంగా ఉన్న దేశానికి ప్రపంచ పోలీసుగా వ్యవహరించే హక్కు ఉంటుందా? అనే ప్రశ్నలను లేవనెత్తుతుంది. ట్రంప్ బహిరంగ వ్యాఖ్యలు తరచుగా అసభ్యత, అవమానం దిశగా దిగిజారుతుంటాయి. స్నేహితులు, శత్రువులు అనే విచక్షణ లేకుండా నిర్లక్ష్యంగా మాటలు మీరుతుంటారు. వాణిజ్య చర్చల్లో కెనడా, మెక్సికోలను అమెరికాను వాడుకునే దేశాలుగా పేర్కొన్నారు. సుంకాలతో బెదిరించి సన్నిహిత స్నేహ దేశాలతో సంబంధాలను దెబ్బతీశారు. యూరోపియన్ మిత్రదేశాలను అమెరికా సైనిక రక్షణపై ఆధారపడే ఉచిత సవారీదారులు అంటూ ఎగతాళి చేసి, నాటో దేశాలలో విశ్వాసాన్ని క్షీణింప జేశారు. ఆసియాలో ఉత్తర కొరియా నాయకుడు కిమ్ జోంగ్- ఉన్‌ను లిటిల్ రాకెట్ మాన్ అని హేళన చేసి, తర్వాత పొగడ్తలకు దిగడం దక్షిణ కొరియా, జపాన్‌ను గందరగోళానికి గురిచేసింది. ఇటువంటి పరుషమైన భాష వారి సహకారాన్ని పెంపొందించకపోగా మిత్రదేశాలను దూరం చేసింది. ట్రంప్ వ్యక్తి గత అహంకారం అమెరికా నైతిక ప్రతిష్టను గౌరవాన్ని తగ్గిస్తుంది. ఎక్స్‌లోని పోస్టులు ట్రంప్‌ను హిందీ సినిమాలో విలన్‌తో పోల్చాయి. ఆయన భాష ప్రపంచ నాయకుడి హోదాకి తగని విధంగా ఉందని అనేక దేశాల విజ్ఞులు విమర్శించారు. ఒక్క మాటలో చెప్పాలంటే 'అమెరికా గొప్పతనం' ట్రంప్ (పిచ్చోడి చేతిలో రాయిలా) తయారయింది. ఆయన నిలకడలేని మాటలు, ప్రవర్తన విదూషకుడిని తలపిస్తాయి. కశ్మీర్ విషయంలో ట్రంప్ అసంబద్ధ దౌత్యం స్పష్టంగా కనిపిస్తుంది. మొన్న ఆయన కశ్మీర్ వివాదంలో మధ్యవర్తిత్వం చేయగలనని, భారత ప్రధాని నరేంద్ర మోడీ తన సహాయం కోరారని పేర్కొన్నారు. భారత్ ప్రభుత్వం ఈ వాదనను ఖండించింది. ఇటీవల 2025 మేలో భారత్ ఆపరేషన్ సిందూర్, పాకిస్తాన్ ప్రతిస్పందనలతో ఉద్రిక్తతలు పెరిగినప్పుడు, ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' లో రెండు దేశాలు తన జోక్యంతో కాల్పుల విరమణకు అంగీకరించాయని ప్రకటించారు. ఈ వాదన ఆయన పాత్రను అతిశయోక్తిగా ప్రజలు అనుకుంటున్నారు. ఆయన మాటలు ద్వైపాక్షిక చర్చల గతిశీలతను పట్టించుకోలేదు. కశ్మీర్ భారత్‌లో అంతర్భాగం అనే విషయం మరచి అసందర్భంగా మాట్లాడటం హద్దు మీరటమే. మూడోపక్ష మధ్యవర్తిత్వాన్ని తిరస్కరిస్తున్నట్లు భారత్ స్థిరంగా ఏనాడో చెప్పింది. ఇప్పటికీ చెబుతోంది. ట్రంప్ కశ్మీర్ సమస్యను పరిష్కరిస్తాను అనే అనవసర ప్రతిపాదన భారత్ సార్వభౌమాధికారాన్ని అగౌరవ పరిచినట్టే. ఆయన మాటలు పాకిస్తాన్‌కు ఊతం ఇచ్చినట్లు అవుతుంది. 'ఎక్స్'లో నెటిజన్లు ట్రంప్ అతిగా జోక్యం చేసుకోవడాన్ని ఘాటుగా దుయ్యబట్టారు. కశ్మీర్ చరిత్రను సరిగ్గా అర్థం చేసుకోకుండా ఏదిపడితే అది మాట్లాడటం వదురుబోతు లక్షణంగా విమర్శించారు. ట్రంప్ జోక్యం అంతర్జాతీయ చట్టాన్ని ఉల్లంఘించటమే. భారత సార్వభౌమాధికారాన్ని ధిక్కరించటమే అవుతుంది. అమెరికా ఆర్థికంగా బలమైన దేశం కావచ్చు. అలాగే సైనికశక్తి కూడా గొప్పగా ఉండవచ్చు. అంతమాత్రం చేత ఇతర దేశాల అంతర్గత లేదా ద్వైపాక్షిక వ్యవహారాల్లో జోక్యం చేసుకునే హక్కు, అధికారం ఆయనకు లేదు. అమెరికాకు ధనం, ఆయుధాలు, అణుబాంబులు ఉన్నంత మాత్రాన ట్రంప్‌కు ప్రపంచపై పోలీసు అధికారాన్ని ఇవ్వవు. ఐక్యరాజ్యసమితి చార్టర్‌లో సార్వభౌమాధికారం గల దేశాల స్వయం పరిపాలనను గౌరవించమని చెబుతుంది. అన్ని సార్వభౌమత్వం గల దేశాలు సమానమే. చిన్నదేశం అయినా, పెద్దదేశం అయినా సమానం హోదాను కలిగి ఉంటాయి. కాల్పుల విరమణకు ఒప్పుకోకపోతే భారత్, పాకిస్తాన్‌తో వాణిజ్యాన్ని నిలిపివేస్తానని ట్రంప్ బెదిరించటం చెల్లదు. అమెరికా బలవంతపు వ్యూహాలు, చర్యలు ఉద్రిక్తతలను పరిష్కరించకపోగా మరింత పెంచుతాయి. దేశాల మధ్య గల స్నేహ, సహకార సంబంధాలను దూరం చేస్తాయి. అమెరికా పెద్దన్న నాయకత్వ హోదాపై విశ్వాసాన్ని దెబ్బతీస్తాయి. ట్రంప్ సుంకాల విధానాలు దౌత్య నిబంధనలను లెక్కచేయని వైఖరిని చూపిస్తాయి. భారత్, చైనా, యూరోపియన్ యూనియన్‌లపై సుంకాలు విధించడం లేదా బెదిరించడం ద్వారా ప్రపంచ వాణిజ్య యుద్ధ భయాలను రేకెత్తించారు. ఇతర దేశాలు అమెరికా మార్కెట్‌ను దోపిడీ చేస్తున్నాయని ఆయన అర్థం లేని ఆరోపణలు వర్తక, వాణిజ్యం పరస్పర ప్రయోజనాలను విస్మరిస్తుంది. మిత్ర దేశాలను శత్రువులుగా చిత్రీకరిస్తుంది. ఇది ఆర్థిక స్థిరత్వాన్ని భంగం చేస్తుంది, అమెరికా నమ్మకమైన భాగస్వామిగా ఉన్న ఖ్యాతిని దెబ్బతీస్తుంది. ట్రంప్ అమెరికా ఫస్ట్ విధానం అమెరికా యువతకు ఆకర్షణీయ నినాదంగా ఉన్నప్పటికీ, ఇతర దేశాలను అమెరికాకు దూరం చేస్తుంది. పర్యావరణం సమతుల్యత, భద్రత వంటి అంశాల్లో నిధులు రద్దు చేసి, సభ్యత్వం, సహకారాన్ని అందించని ఆయన నిర్ణయాలు ప్రపంచ దేశాలను ఇబ్బందిపెడుతున్నాయి. అమెరికాను మళ్లీ గొప్పగా చేస్తానని ట్రంప్ చెప్పడం మంచిదే. గొప్ప ఆదర్శమే అందరూ ఆ లక్ష్యాన్ని గౌరవిస్తారు. అయితే అందుకు అనుసరించే పద్ధతులు కూడా ఆదర్శంగా ఉండాలి. అంతేగానీ విడ్డూరంగా ఉండకూడదు. ఆయన చర్యలు మిత్ర దేశాలను దూరం చేసుకొనే విధంగా ఉన్నాయి. ఆయన ప్రవర్తనతో అమెరికా కు శత్రువులను పెంచుతుంది. మిత్రదేశాలు మధ్య విభజన జరుగుతుంది. ట్రంప్ దౌత్యవైఫల్యాలు ఆయన ఆక్షేపణీయ మాటల నుండి వస్తున్నాయి. భారత్- పాకిస్తాన్ ద్వైపాక్షిక వివాదాల్లో అనవసర జోక్యం తగదు. ప్రపంచ నాయకత్వంపట్ల లోతైన అవగాహనను ఆయన పెంచుకోవాలి. కశ్మీర్ విషయంలో పూర్వచరిత్ర తెలియని ఆయన మాటలు అర్థం లేనివి. అమెరికా ఆర్థికశక్తి, ఆయుధ శక్తితోనే పెద్దరికం రాదు. ఆయన మాటలు అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు అనుగుణంగా లేవు. ఆయన బలప్రదర్శన, ఒత్తిళ్లు సమర్థనీయం కావు. ఆయన మాటలు దేశాల సార్వభౌమాధికారాన్ని అగౌరవపరిచాయి. సున్నితమైన భౌగోళిక సమస్యలను సంక్లిష్టం చేశాయి. ప్రపంచాన్ని శాసించే అధికారం కేవలం ధనం లేదా ఆయుధాలతో రాదు, పరస్పర గౌరవం, సహకారం, మర్యాద ద్వారా లభిస్తుంది. ట్రంప్ నిరంతరం ఈ లక్ష్యాలను, విలువలను దెబ్బ తీశారు. అమెరికా తన గౌరవాన్ని పునరుద్ధరించాలి అంటే, విభజన, ఆధిపత్య వైఖరిని వదిలి, పరస్పర గౌరవం, సమన్వయంతో కూడిన దౌత్యాన్ని అనుసరించాలి.

# అలుపెరుగని పోరాట యోధుడు

యజుర్వేద శాఖీయులు అయిన పేరేప వంశజులు శ్రీకాకుళానికి ఇరవై కిలోమీటర్ల దూరంలోని పేరేప గ్రామ పరిసరాలలో పురోహితులుగా కాక, దేవాలయ ప్రతిష్ఠలు, కళ్యాణాలు చేయించే వేద పండితులుగా పేరెన్నిక గన్నారు. అలాంటి సనాతన వైదిక బ్రాహ్మణ కుటుంబంలో జన్మించి, పక్కా కమ్యూనిస్టుగా పేరొందిన ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు పేరేప మృత్యుంజయుడు. నమ్మిన సిద్ధాంతాల కోసం జీవితాన్ని అంకితం చేసిన ఆ త్యాగమూర్తి వర్ధంతి సందర్భంగా, లభ్యం అవుతున్న సమాచారం ఆధారంగా గుర్తు చేసుకునే చిరు ప్రయత్నం. పేరేప మృత్యుంజయుడు (అక్టోబర్ 5, 1914 - మే 16, 1950) భారత కమ్యూనిస్టు పార్టీ నాయకుడు, స్వాతంత్ర్య సమర యోధుడు. పశ్చిమ గోదావరి జిల్లా ఆచంటలో పేరేప వెంకట సుబ్బయ్య, మహా లక్ష్మిలకు 1914, అక్టోబర్ 5 న జన్మించారు. ఆచంటలో మాధ్యమిక పాఠశాల చదువయ్యాక ధవళేశ్వరం వెళ్లి మేనమామ మొక్కపాటి శేషయ్య ఇంట్లో ఉంటూ రాజమండ్రి ప్రభుత్వ మోడల్ సెకండరీ స్కూలులో చదివి, చదువయ్యాక (1933-34లో) పి.డబ్ల్యు.డిలో రోజు కూలికి మేస్త్రీగా పని చేశారు. 1925 ప్రాంతంలో భానుమతి (1917)ని వివాహ మాడారు. 1936లో నెక్కంటి నరసింహారావు, మీరా లతో పాటు కమ్యూనిస్టు పార్టీ సభ్యులయ్యారు. బస్సు డ్రైవరుగా పనిచేస్తున్న మీరాతో పాటు బస్సు కార్మికులను సంఘటిత పరచే కార్యక్రమం చేపట్టారు. 1941-42 ప్రాంతంలో యంవియన్ కపర్దిని కూడా మోటారు కార్మిక సంఘ నిర్మాణంలో పాల్గొనేందుకు ప్రోత్సహించారు. 1937-39 కాలంలో కాళీపట్నం రైతుల పోరాటానికి నాయకత్వం వహించిన అల్లూరి సత్య నారాయణ రాజు, ఉద్దరాజు రామం లతో కలిశారు. 1940-42 కాలంలో చినమల్లం గ్రామం వద్ద 60- 70 మంది పార్టీ కార్యకర్తలకు మృత్యుం జయుడు ప్రిన్సిపాలుగా నిర్వహించిన శిక్షణా శిబిరంలో సైద్ధాంతిక శిక్షణతో బాటు, ఇందుకూరి సుబ్బరాజు ఆధ్వర్యంలో కొంత మిలటరీ శిక్షణ కూడా యిచ్చారు. మృత్యుం జయుడు...వ్యవసాయ కూలీలతో ఆచంట నుంచి నరసాపురం తహశీల్దారు కార్యాలయానికి 1940లో ఆకలి యాత్ర నిర్వహించారు. 1940-42 మధ్య కొంత కాలం ఆయన జిల్లా పార్టీ కార్యదర్శిగా ఉన్నారు. ఏలూరులో జిల్లా పోలీసు స్పెషల్ బ్రాంచి వారు ఆయనను అరెస్టు చేసి, స్థానిక జిల్లా సబ్ జైలులో 15 రోజులు రిమాండులో వుంచారు. 1944 - 45లో జైలు నుంచి విడుదల అయినాక పాలకొల్లులో కాపురం పెట్టారు. నరసాపురం తాలూకా పార్టీ కార్యదర్శిగా వుంటూ, జిల్లా ప్రజానాట్య మండలి ఆర్గనైజరుగా ఉన్నారు. అల్లు రామలింగయ్య, పినిశెట్టి శ్రీరామ మూర్తి, చలం మొదలగు కళాకారులను ప్రజానాట్య మండలిలోకి తెచ్చింది మృత్యుంజయుడే. నెక్కల పూడి సుబ్బాయమ్మ గారితో కలిసి అన్నా చెల్లెలు పాట (బెంగాలులో కరువు) వేదికల మీద పాడే వారు. చావుకు వెరవకురా అన్న పాట తరచు ఒంటరిగా కూడా పాడుకొంటుండే వారని చంద్ర సావిత్రమ్మ, కొండేపూడి రాధ తదితరులు చెపుతుండే వారు. పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, భీమిరెడ్డి నర్సింహారెడ్డి, మల్లు స్వరాజ్యం, వావిలాల గోపాల కృష్ణయ్య లతో పాటు, ప్రత్యేకంగా తెలంగాణ పోరాటానికి సహాయం కూడ గట్టడానికి పి.సి.జోషి, పుచ్చలపల్లి సుందరయ్యలు వచ్చి ఆయనతో చర్చలు జరిపారు. మృత్యుంజయుడు నరసాపురం తాలూకా పార్టీ కార్యదర్శిగా, జిల్లా ప్రజానాట్య మండలి ఆర్గనైజరుగా వున్నారు. రెండవ ప్రపంచ యుద్ధపు చివరి రోజుల్లో బెంగాల్ లో భీకరమైన కరువు, తెలంగాణ రైతాంగ పోరాటం నేపథ్యంలో నిత్యావసర వస్తువుల కటకట, దొంగ నిల్వలు, దొంగ రవాణా నివారణకు కృషి చేస్తూ, ఆకలి యాత్రలు నిర్వహించారు. బెంగాలు కరువు, తెలంగాణ పోరాటం గురించి అల్లు రామలింగయ్య, పినిశెట్టి శ్రీరామమూర్తి, చలం మొదలగు కళాకారులతో కలిసి, ప్రజానాట్య మండలి ప్రదర్శనలు ఇచ్చేవారు. నెక్కల పూడి సుబ్బాయమ్మతో కలిసి "అన్నా చెల్లెలు" పాట (బెంగాలులో కరువుకు సం బంధించి) వేదికల మీద పాడే వారు. "చావుకు వెరవ కురా" అన్న పాట వేదికల నుంచి గంభీర స్వరంతో పాడడమే కాక, తరచు ఒంటరిగా కూడా పాడుకొంటుండే వారని చంద్ర సావిత్రమ్మ, కొండేపూడి రాధ చెప్పేవారు. నిజంగా జీవితంలో కూడా ఆయన "చావుకి వెరవని" వ్యక్తి. 1945-46లో పాల కొల్లులో మునిసిపల్ కార్మికుల సమ్మె జయప్రదంగా జరగతంలో ఆయన పాత్ర ఉంది. 1946లోనే సాధారణ ఎన్నికలు జరిగిన క్రమంలో, పార్టీ అభ్యర్థి తరఫున పోలింగు ఏజెంటుగా మోటారు సైకిలు మీద నరసాపురం అసెంబ్లీ నియో జకవర్గం అంతా తిరిగారు. భీమిరెడ్డి నర్సింహారెడ్డి, మల్లు స్వరాజ్యం, వావిలాల గోపాల కృష్ణయ్య తెలంగాణ పోరాటానికి సహాయం కూడగట్టడానికి వెళ్ళిన సందరంగంలో పెద్ద బహిరంగ సభ జరిగింది. ఆ తర్వాత, పి.సి.జోషి, పి.సుందరయ్యలు ప్రత్యేకంగా ఆయనతో చర్చలు జరిపారు. అంతకుముందు "ప్రజాశక్తి" వార పత్రిక, ద్వైవార పత్రికానున్న సందర్భంగా విరాళాలకి ప్రకటన వచ్చింది. ఆయన తనకి పెళ్లికి అత్తవారిచ్చిన వెండి మరచెంబు, కంచం అమ్మి పంపించారు. 1946లోనే మళ్లీ రహస్య జీవితం మొదలయింది. 1948లో గాంధీజీ హత్య తర్వాత మళ్లీ కమ్యూనిస్టు పార్టీ మీద నిషేధం జరిగింది. విజయవాడలో కమ్యూనిస్టు, ఆర్.ఎస్.ఎస్. కార్యకర్తల మధ్య ఘర్షణలు జరగగా, అరెస్టు అయి కైకలూరు సబ్ జైలులో దాదాపు 3 నెలలున్నాక తప్పించుకొని మళ్ళీ రహస్య జీవితంలోకి వెళ్ళారు. 1948లో పోలీసు చర్య తర్వాత తెలంగాణ లోనే కాక వెన్నుదన్నుగా వున్న కోస్తా ఆంధ్ర జిల్లాలలోనూ కమ్యూనిస్టు శ్రేణులు ఆత్మరక్షణ చేసుకొనే స్థితిలో పడ్డాయి. పార్టీ ఆదేశం ప్రకారం కామ్రేడ్స్ ఇతర ప్రాంతాలకి తరలి వెళ్ళారు. మృత్యుంజయుడు, సంకు అప్పారావు, మరి కొందరు, ఒరిస్సా వెళ్లేందుకు రాజమండ్రిలో ఒక రహస్య స్థావరానికి చేరారు. ఇంతలో స్థావరం యిచ్చిన వ్యక్తి ప్రభుత్వం యిచ్చే పారితోషికానికి ఆశపడి పోలీసులకి ఆచూకీ యిచ్చాడు. సుందరయ్య 'వీర తెలంగాణ విప్లవ పోరాటం- గుణపాఠాలు" ప్రకారం మిగతా వారిని పంపించి ఆయన ఖమ్మం ప్రాంతంలో పోరాట శ్రేణుల్లో చేరవలసి వచ్చింది. పట్టుబడిన వారందరూ చిత్ర హింసలకి గురయ్యారు. మృత్యుం జయుడు పట్టుబడిన కబురు తెలిసి అందరూ స్థావరం మార్చుకున్నారు."మా స్థావరం ఆయనకు తెలుసు, వచ్చి మమల్ని కలుసుకోవలసి వుంది. ఆయన ఆ బాధలు భరించినందువల్ల మే బతికిపోయాం" అని రాజేశ్వరరావు, సుందరయ్య చెప్పేవారు. 1950 మే 16 బొమ్మూ రు మొట్ట దగ్గర చనిపోయినట్లు పత్రికల సమాచారం ఇచ్చాయి. కాల్చిన యస్.ఐ తనికెల సుబ్బారావు రిటైరైన తర్వాత... ఫొటోగ్రాఫర్ భూషణ్‌ను కలిసి, కానిస్టేబుళ్ళు మృత్యుంజయుని కాల్చడానికి నిరాకరించగా తాను కాల్చవలసి వచ్చిందని, ఆఖరి గుండు పేల్చే వరకూ ఆయన జయజయ నినాదాలు చేస్తూ నిలబడి వున్నారని చెప్పినట్లు సమాచారం. అప్పటి సహచరులు, కొరియరులు ఎందరో తమ పిల్లలకు మృత్యుంజయుడు అని పేరు పెట్టు కున్నారు. రాజమండ్రి సెంట్రల్ జైలు దగ్గర రిక్షా కార్మికులు తమ కాలనీకి మృత్యుంజయ నగర్ అని పేరు పెట్టారు. పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపు రంలో "మృత్యుంజయ నగర్ కాలనీ", గ్రంథాలయం ఏర్పడ్డాయి.

# జీవుల మనుగడకు ఆధారం 'కాంతి'

విశ్వంలో కాంతి ఒక ప్రధాన భాగమే కాకుండా అత్యంత మౌళిక అంశంగా మారింది. అత్యంత సూక్ష్మ కణాల ధర్మాలను వర్ణించే క్వాంటం సైన్స్‌కు మూలాధారం కాంతి మాత్రమే. వేడి చేసిన వస్తువుల నుండి కాంతి కణాల లేదా ఫోటాన్ల ధర్మాల వరకు కాంతి శాస్త్రం వర్ణించబడుతుంది. ఫోటాన్స్ అంటే కాంతి సూక్ష్మ కణాలని అర్థం చేసుకోవాలి. కాంతికి పర్యాయపదంగా ఫోటాన్స్ నిలుస్తున్నాయి. కాంతి లేని భూగోళం శీతలం, బంజరు నేలల మయం. కాంతి ఎక్కడ ఉంటుందో అక్కడ జీవుల ఉనికి కనిపిస్తుంది. మానవాళి మనుగడకు కాంతితో అవిభాజ్య సంబంధం నెలకొని ఉన్నది. వైజ్ఞానిక శాస్త్ర అభివృద్ధి అంటే కాంతి దృగ్విషయాల శోధనలు మాత్రమే. కాంతి మాంద్యంగానే ప్రపంచ సూక్ష్మ విషయాలు అవగతం అవుతున్నాయి. 16 మే 1960 రోజున తొలిసారి బౌతికశాస్త్రజ్ఞుడైన ఇంజనీరు 'థియోడోర్ మైమాన్' కృషితో లేజర్ సర్జరీ జరిగింది. కాంతి పరిశోధనలతో ప్రత్యామ్నాయ శక్తి వనరులు, వైద్య రంగంలో ఒకచ్ఛితత్వంతో రోగ నిర్ధారణలు, చికిత్స మార్గాలు, హై-స్పీడ్ ఇంటర్నెట్ లాంటి అనేక ఆవిష్కరణలు నేటి ఆధునిక పౌర సమాజాన్ని అత్యంత ప్రభావితం చేస్తున్నాయి. నేడు కాంతి ఆధార వైజ్ఞానికశాస్త్రం, టెక్నాలజీల పాత్ర అనన్య సామాన్య మైపోయింది. ఫోటోనిక్స్ ద్వారా నేడు ప్రపంచమంతటా అంతర్జాలం/కమ్యూనికేషన్స్ నెట్‌వర్క్ సమన్వయ పరచబడింది. ఆప్టికల్ టెక్నాలజీలతో వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. రిమోట్ సెన్సింగ్ వ్యవస్థలు సుస్థిర వ్యవసాయానికి బాటలు వేస్తున్నాయి. కాంతి వల్లనే భూమి కుగ్రామం అయిపోయింది. వాతావరణ మార్పుల అధ్యయనాలు, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను అధిగమించడం లాంటివి సుసాధ్యం అవుతున్నాయి. సమ్మిళిత అభివృద్ధి, ఆహార భద్రత, ఆకలికి సమాధానం కూడా కాంతి శాస్త్రం ఇవ్వగలుగుతున్నది. అగ్ర-ఫోటానిక్స్ వేదికగా సాగు పద్ధతుల్లో విప్లవాత్మక సకారాత్మక మార్పులు వస్తున్నాయి. శక్తిని ఆదా చేయడానికి ఎల్ఈడీ ప్రక్రియ అందుబాటులోకి వచ్చింది. టెలీ-కమ్యూనికేషన్ల రంగంలో విప్లవాత్మక మార్పులకు కాంతి పునాదులు వేస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా కోట్ల మంది కంటి చూపు దోషాలను సవరించడానికి కాంతి-ఆధారిత భౌతిక శాస్త్రం దోహదపడుతున్నది. సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమాటిక్స్ - స్టెమ్ సమన్వయంతో సమ్మిళిత వైజ్ఞానికశాస్త్ర అభివృద్ధికి రాచ బాటలు పడుతున్నాయి. లింగ సమానకడక్వ సాధనకు మహిళలు, యువతులను కాంతి ఆధారిత పరిశోధనల వైపు మరల్చాలి. నేడు దాదాపు 28 శాతం మహిళలు పరిశోధనారంగాల్లో పని చేయడం జరుగుతోంది. శుద్ధ సురక్షిత తాగు నీటి లభ్యతకు ఫోటోనిక్స్ టెక్నాలజీలు ఉపయోగపడుతున్నాయి. ప్రపంచ శాంతి, సుస్థిరాభివృద్ధికి బాటలు వేస్తున్న కాంతి ప్రక్రియలను, కాంచి ప్రాధాన్యాలను వివరించడానికి, మరింత ప్రయోజనకరంగా మార్చడానికి ప్రతి ఏట 16 మే రోజున "అంతర్జాతీయ కాంతి దినోత్సవం" లేదా "ఇంటర్నేషనల్ డే ఆఫ్ లైఫ్"ను పాటించడం ఆనవాయితీగా మారింది. 2025 అంతర్జాత కాంచి దినోత్సవ ఇతివృత్తంగా "మన జీవితాల్లో కాంతి (లైట్ ఇన్ అవర్ లైఫ్స్)" అనబడే అంశాన్ని తీసుకోని నిత్య జీవితంలో కాంతి ప్రాధాన్యాలను వివరించడంతో జరుగుతుంది. కాంతి అద్భుత ధర్మాలను లేదా కాంతి-ఆధారిత టెక్నాలజీలను సాధారణ మానవాళికి వివరించడం, కాంతి అంశంలో మరింత లోతైన పరిశోధనలను ప్రోత్సహించడం, కాంతితో కళలు/సంస్కృతి సంబంధాలను వర్ణించడం, కాంతి అనువర్తనాలను చర్చించడం, సుస్థిరాభివృద్ధిలో కాంతి సాంకేతికతను వాడుకోవడం లాంటి అంశాలతో పాటు శక్తిని సమర్థవంత వినియోగాలు, శక్తి నష్టాల నివారణ, కాంతి కాలుష్య కట్టడి లాంటి అంశాలకు కూడా ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. పునరుత్పాదక శక్తి వనరులు, మానవాళి కనీస అవసరాలు, వాతావరణ మార్పులు, కృత్రిమ ఉపగ్రహాలు లాంటివి కాంతి ఆధారంగానే జరుగుతున్నాయి. 2015 ఏడాదిని అంతర్జాతీయ కాంతి సంవత్సరంగా పాటించడం సత్ఫలితాలను ఇవ్వడంతో 2018 నుంచి యునెస్కో అంచర్జాతీయ కాంతి దినోత్సవాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది. వైద్య ఆరోగ్య రంగాలు, ఇంటర్నెట్-కమ్యూనికేషన్ వ్యవస్థలు, సుస్థిర శక్తి వనరుల వాడకం, విద్యుతో పాటు ఆవిష్కరణలు లాంటి రంగాల్లో విప్లవాత్మక మార్పులు సుసాధ్యం కావడానికి కాంతి-ఆధారిత ఆధునిక పరిజ్ఞానాలు దోహదపడుతున్నాయి. అంతర్జాతీయ కాంతి దినోత్సవ వేదికగా వైజ్ఞానిక ప్రదర్శనలు, ఉపన్యాసాలు, వెబినార్లు, సదలేజర్-ఆప్టిక్స్ నమూనాల ప్రదర్శనలు, ఆర్ట్ - ఫోటోగ్రఫీ రంగాల్లో పోటీలు, ప్లానిటోరియం సందర్శనలు లాంటివి ఏర్పాటు చేయవచ్చు. ఈ వేదికలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లితండ్రులు, ఫోటోగ్రాఫర్లు, ఆర్టిస్టులు, ఫోటోనిక్స్ టెక్నోక్రాట్లు పాల్గొని రేపటి తరానికి మార్గదర్శనం చేయాలి. కాంతిలో దాగిన విశ్వ రహస్యాలను బట్టబయలు చేయాలి, మానవాళి సరళ జీవన విధానాలకు బంగారు బాటలు వేయాలి. కాంతి ఆవిష్కరణలు కమ్యూనికేషన్, ఆరోగ్య, పర్యావరణ, వ్యవసాయం లాంటి అనేక రంగాల్లో సకారాత్మక మార్పులకు పునాదులు వేయాలి.

# దోమకాటుతో డెంగ్యూ వైరల్ వ్యాధి



రుతుపవనాలు ప్రారంభమయ్యే వర్షాకాలపై వేకువ జామున లేదా సాయంకాలం గడియల్లో వైరస్ సోకిన 'ఆడెస్ ఎజిప్టీ' వర్గపు దోమల కాటు వల్ల సంక్రమించే డెంగ్యూ వైరల్ నిర్లక్ష్యం చేస్తే ప్రమాదకరంగా, చివరకు ప్రాణాంతకంగా కూడా మారుతుంది. నాలుగు రకాల డెంగ్యూ వ్యాధుల కట్టడి చేయడానికి, దోమలు పెరగకుండా పరిసరాల పరిశుభ్రతను పాటించడమే ఏకైక ఉత్తమ మార్గం అని తెలుసుకోవాలి. డెంగ్యూ వ్యాధికి చికిత్స ఉన్నప్పటికీ అశ్రద్ధ చేస్తే ప్రమాదకరంగా మారి ప్రాణాలను కూడా తీస్తుందని పౌర సమాజం అర్థం చేసుకోవాలి. డెంగ్యూ వ్యాధి ముఖ్య లక్షణాల్లో అధిక జ్వరం, తీవ్ర తలనొప్పి, నేత్రాల వెనుక నొప్పి, కండరాలు/కీళ్ల నొప్పులు, వాంతులు, అలసట, ముక్కు/చిగుర్ల నుంచి రక్తం కారడం, శారీరక బలహీనత, చర్మంపై దద్దుర్లు, బిపీ తగ్గడం, ప్లేట్లెట్ల సంఖ్య పడిపోవడం, చివరకు అవయవాల నిక్రియత్వం లాంటివి కనిపిస్తాయి. ప్రమాదకర ప్రజారోగ్య సమస్యగా మారిన డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన కల్పించటానికి ప్రతి ఏట మే 16న భారత దేశవ్యాప్తంగా "జాతీయ డెంగ్యూ దినం" లేదా "నేషనల్ డెంగ్యూ డే" పాటించడం ఆనవాయితీగా మారింది. ప్రభుత్వ వైద్య ఆరోగ్య యంత్రాంగం పాత్ర, వైద్య సిబ్బంది అంకితభావం, వ్యాధి పట్ల ప్రజలకు కనీస అవగాహన కల్పించడం, పరిసరాల పరిశుభ్రతకు పెద్ద పీట వేయడం, ప్రజారోగ్య వ్యవస్థలను బలోపేతం చేయడం, వర్షాకాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవడానికి చర్యలు తీసుకోవడం, పౌర సమాజాన్ని ఏకీకరణ చేయడం లాంటి లక్ష్యాలను చేపట్టడానికి జాతీయ డెంగ్యూ దినం వేదికలను వినియోగించుకోవాలి. జాతీయ డెంగ్యూ దినం-2025 ఇతివృత్తంగా "ప్రారంభం లోనే చర్యలు,డెంగ్యూ నివారణ : పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యకర జీవన విధానం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. భారత దేశవ్యాప్తంగా డెంగ్యూ కేసులు నమోదు అయినప్పటికీ యూపీ, గుజరాత్, మహారాష్ట్ర, కర్నాటక, పంజాబ్ లాంటి రాష్ట్రాల్లో డెంగ్యూ వ్యాప్తి అధికంగా కనిపిస్తున్నది. ముఖ్యంగా పట్టణాల ప్రజల నుంచి పల్లెలకు ఈ వ్యాధి వ్యాపించడం జరుగుతున్నది. 2023లో దేశవ్యాప్తంగా 2.9 లక్షల కేసులు నమోదు కాగా 485 మరణాలు కూడా జరిగాయి. అదే విధంగా 2024లో 2.33 లక్షల రోగులు, 236 మరణాలు డెంగ్యూ వల్ల జరిగాయని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఉష్ణోగ్రతలు పెరగడం, అకాల వర్షాలు కురవడం, ప్రజల్లోఅవగాహనలేమి, ప్రభుత్వాల చర్యలు మందగించడం లాంటి కారణాలతో డెంగ్యూ వ్యాప్తి పెరుగుతున్నది. ప్రణాళిక కొరవడిన పట్టణీకరణ కూడా డెంగ్యూ రెచ్చిపోవడానికి ఒక ప్రధాన కారణం అవుతున్నది. జాతీయ డెంగ్యూ దినం వేదికగా ప్రజలు, ప్రభుత్వ యంత్రాంగాలు సమైక్యంగా పోరాడితే పలు అంటువ్యాధులు, సాంక్రమిక వ్యాధులకు అడ్డుకట్ట వేయవచ్చు. అస్తవ్యస్త పట్టణీకరణ, వాతావరణ ప్రతికూల మార్పులు, వర్షాకాల అపరిశుభ్రతలు డెంగ్యూ లాంటి సాంక్రమిక వ్యాధులకు తలుపులు తెరుస్తున్నట్లు అవుతున్నది. సరైన సమయంలో స్పందిస్తూ పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు పౌర సమాజ చైతన్యం తగు రీతిలో కొనసాగితే డెంగ్యూ వ్యాధి కట్టడి సులభం అవుతుంది. మన స్వల్ప అశ్రద్ధ ప్రాణాంతకం కావద్దు. మన ఇంటి పరిసరాల పరిశుభ్రత మన కుటుంబ/సమాజ ఆరోగ్య ప్రదాయిని అని తెలుసుకుందాం. వ్యాధి చికిత్స కన్న నివారణే మిన్న అనే నినాదాన్ని గుర్తుంచుకొని మన ఆరోగ్యం కోసం మనమే ప్రతినబూనుదాం, డెంగ్యూ కనబడని భారతాన్ని నిర్మించుకుందాం.

# కార్వాన్ నియోజకవర్గం టిడిపి డివిజన్ ల కమిటీ ఎన్నికలు జరిగాయి





**మెహిదీపట్నం,మే15 (సూర్యరేఖ)** తెలంగాణ తెలుగు దేశం పార్టీ కార్వాన్ నియోజకవర్గం పరిధిలోని డివిజన్ ల కమిటీ ఎన్నికలు జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు అరవింద్ కుమార్ గౌడ్ హాజరయ్యారు.నియోజకవర్గం పరిధి లోని డివిజన్ ల కమిటీ ఎన్నికలు పరిశీలకులు శ్యామ్,సలీమ్,లు ఎన్నికలను పరివేక్షించారు హైదరాబాద్ పార్లమెంట్ కమిటీ సభ్యులు సురేందర్ సింగ్,,అన్వర్ ఎన్నికలను పరిశీలించారు.కార్వాన్ నియోజకవర్గంలో కొత్తగా ఎన్నికైన డివిజన్ కమిటీ సభ్యులను టి.టిడిపి రాష్ట్ర మాజీ అధికారిక ప్రతినిధి అనూప్ కుమార్ బుగిడి అభినందించారు.

**-కొత్తగా ఎన్నికైన 7డివిజన్ ల అధ్యక్షులు..**

జియాగూడ డివిజన్ అధ్యక్షుడుగా కె.నర్సింగ్ రావు కార్వాన్ డివిజన్ అధ్యక్షుడుగా ఎస్.విపిన్ కుమార్ గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షుడుగా నితీష్ సింగ్ లాంగర్ హౌస్ డివిజన్ అధ్యక్షుడుగా శ్రీకాంత్ సాగర్ గోల్కొండ డివిజన్ అధ్యక్షుడుగా చంద్రకిరణ్ టోలిచౌకి డివిజన్ అధ్యక్షుడుగా ఖైరుద్దీన్ నానల్ నగర్ డివిజన్ అధ్యక్షుడుగా బాలాజీ సింగ్, లు ఎన్నికైనారు.టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు అరవింద్ కుమార్ గౌడ్ నూతనంగా ఎన్నికైన డివిజన్,ల అధ్యక్షులను శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భముగా టి.టిడిపి రాష్ట్ర మాజీ అధికారిక ప్రతినిధి అనూప్ కుమార్ బుగిడి మాట్లాడుతూ...పార్టీని బలోపేతం చెయ్యడానికి కృషి చేయాలని అన్నారు.

# సోనియమ్మ ఎన్నికలప్పుడు ప్రజాలకు మీరు ఇచ్చిన హామీలు ఎటుపోయే



**మెహిదీపట్నం,మే15 (సూర్యరేఖ)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలప్పుడు రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో నిర్వహించిన విజయభేరి సభకు హాజరై రాష్ట్ర ప్రజలకు 6 గ్యారెంటీలు ఇస్తున్నట్లు ఆ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ ప్రకటించారు. కదా,రెండు సమత్సరాలు కావస్తున్నా మీరిచ్చిన 6 గ్యారెంటీలు హామీలు ఎటుపాయే అని కార్వాన్ నియోజకవర్గం భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకుడు గున్నాల రంగారెడ్డి ప్రశ్నించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గున్నాల రంగారెడ్డి మాట్లాడుతూ...తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని,అన్ని వర్గాలకు మేలు జరిగేలా చేయాలనేదే తన స్వప్నం అని,తెలంగాణ ప్రజలకు ఆరు వాగ్దానాలు స్తున్నానని సోనియా అన్నారాని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సోనియా హామీలు మరిచారన్నారు.

**-మహాలక్ష్మి హామీ ఎటుపాయే..**

మహిళలకు ప్రతి నెలా రూ.2500 ఆర్థిక సాయం లేదు.కొందరికే రూ.500కే వంటగ్యాస్ సిలిండర్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత పయాణం పనులు పాడు

**-రైతు భరోసా ఎటుపాయే..**

రైతులకు,కౌలు రైతులకు ఏటా ఎకరాకు రూ.15 వేల పెట్టుబడి సాయం ఎటుపాయే..రైతు కూలీలకు,భూమిలేని నిరుపేదలకు రూ.12 వేల సాయం హామీ ఎటుపాయే..వరి పంటకు మద్దతు ధర కల్పించడంతోపాటు రూ 500 బోనస్ అందజేత హామీ ఎటుపాయే.

**-గృహ జ్యోతి హామీ ఎటు ఎటుపాయే..**

రాష్ట్రంలోని అన్ని కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు సరఫరా ఈది కొందరికి..

**-ఇందిరమ్మ ఇళ్ల హామీలు ఎటుపాయే..**

ఇల్లు లేని ప్రతి కుటుంబానికీ ఇంటిస్థలం.ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అంటిరి అధి మీ కార్యకర్తలకేనా తెలంగాణ ఉద్యమకారు లకు 250 చదరపు గజాల ఇంటిస్థలం అందజేత హామీలు ఎటుపాయే..

**-చేయూత హామీలు ఎటుపాయే..**

ప్రతి నెలా రూ.4 వేల చొప్పున వృద్ధులు వితంతువులు, వికలాంగు లు,బీడీ కార్మికులు ఒంటరి మహిళలు,కల్లుగీత,చేనేత కార్మికులకు ఎయిడ్స్,మలేరియా వ్యాధిగ్రస్తులు,డయాలసిస్ చేయించుకుంటున్న కిడ్నీ రోగులకు పింఛన్ల హామీలు ఎటుపాయే..

**-యువవికాసం హామీ ఎటుపాయే..**

విద్యార్థులకు విద్య భరోసా కార్డు అందజేత. రూ.5 లక్షల వ్యయ పరిమితితో వడ్డీ రహిత ఆర్థిక సహాయక కార్డు అందజేసి కాలేజీ ఫీజులు కోచింగ్ ఫీజులు,విదేశీ చదువుల ఫీజులు,విదేశీ ప్రయాణ ఖర్చులు,ట్యూషన్ ఫీజులు పుస్తకాలు స్టడీ మెటీరియల్స్ కొనుగోలు హాస్టల్ ఫీజులు ల్యాప్ టాప్,పరీక్ష ఫీజులు పరిశోధన పరికరాలు,స్కిల్ డెవల్పమెంట్ కోర్సులు ఇతర విద్యా సంబంధిత చెల్లింపులు చేసుకొనేలా సదుపాయ కల్పన ఆంటిరి హామీలు ఎటుపాయే..

**ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు హామీలు బుట్టదాఖలేనా..**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల నెట్టిన లక్షల కోట్ల అప్పు మిగిల్చిందని గున్నాల రంగారెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ప్రజల నెట్టిన లక్షల కోట్ల అప్పు మిగిల్చిందని గున్నాల రంగారెడ్డి పార్టీ అగ్రనేత సోనియా గాంధీని తెలంగాణ ప్రభుత్వంను ప్రశ్నించారు.

# ఉత్తమ వైద్య సేవలను గుర్తించి రాజ్ న్యూస్ ఆయనను విస్సా హెల్త్ ఎక్స్ పురస్కారానికి ఎంపిక




**కామారెడ్డి,మే15(సూర్యరేఖ)** హైదరాబాదులో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో డాక్టర్ రాజేంద్రప్రసాద్ విస్సా హెల్త్ ఎక్స్ పురస్కారం అందుకున్నారు.ఈ కార్యక్రమానికి అతిధులుగా హాజరైన రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,సీతక్కలు డాక్టర్ రాజేంద్రప్రసాద్ కు పురస్కారాన్ని అందజేసి అభినందించారు.రాజ్ న్యూస్ అందజేసిన విస్సా హెల్త్ ఎక్స్ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందని ఈ సందర్భం గా అవార్డు గ్రహీత డాక్టర్ రాజేంద్రప్రసాద్ చెప్పారు..మరింత ఉత్సాహంతో ప్రజలకు ఉత్తమ వైద్య సేవలను అందజేస్తానని ఆయన చెప్పారు అదేవిధంగా డాక్టర్ రాజేంద్రప్రసాద్ సేవల గుర్తింపు గాను ఆయనను చిరంజీవి అభిమాన సంఘం గురువారం సన్మానించడం జరిగింది.ఈ సన్మాన కార్యక్రమంలో చిరంజీవి యువత రాష్ట కార్యదర్శి బింగి మోహన్,తెలుగు వెలుగు సమాఖ్య కార్యదర్శి చంద్రశేఖర్,జనసేన పార్టీ జిల్లా అధ్యక్షు లు గుండ సంతోష్,అభిమాన సంఘ నాయకులు వరుణ్ తేజ్,జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రామ్ చరణ్, ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులు నవీన్ శంకర్ రమేష్, అభిమాన సంఘ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## అగ్రకూల అహకారంతో ఈటల రాజేందర్ జోలికొస్తే ఖబర్దార్ జగ్గారెడ్డి..




**మెహిదీపట్నం,మే15 (సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు బి.సి బిడ్డ,ఈటల రాజేందర్ ను సంస్కార హినుడు జగ్గారెడ్డి అనుచిత వ్యాఖ్యలతో దూషించినందుకు భహిరంగ క్షమాపణ చెప్పాలని భారతీయ జనతా పార్టీ అనుబంధ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యాయులు దేవర శ్రీనివాస్ డిమాండ్ చేసారు.ఈ సందర్భంగా కార్వాన్ నియోజకవర్గం పరిధిలో గుడిమల్కాపూర్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో దేవర శ్రీనివాస్ మాట్లాడుతూ..కాంగ్రెస్ నాయకుడు జగ్గారెడ్డికి పధవి లేక పోవటంతో విచక్షణ కోల్పోయి,అగ్రకూల అహకారంతో పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ పై అనుచిత వ్యాఖ్యలతో దూషించినందుకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని,లేకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయిా ఖబర్దార్ అన్నారు.ఈ సమావేశంలో బిజెపి ఓబిసి మోర్చా నాయకులు అర్పన్ కుమార్,ప్రభు పూజారి గుడిమల్కాపూర్ బిజెపి ప్ర.కార్యదర్శి వెంకటేష్ సాగర్,గెజిటెడ్ హెడ్ మాస్టర్ రిటైర్డ్ డి.యాదగిరి,కింగ్ సాగర్,తధితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు 300ఈత, తాటి చెట్లు దగ్ధం..



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,మే15 (సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా లక్షిట్టిపేట మండల కేంద్రంలోని గోదావరి రోడ్డు మార్గంలో భారీగా ఈత,తాటి చెట్లు ఉన్నాయి.గురువారం మధ్యాహ్నం అకస్మాత్తుగా అగ్ని ప్రమాదం సంభవించి దాదాపు 300 ఈత,తాటి చెట్లు దగ్ధమైనట్లు గీత కార్మికులు తెలిపారు.ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టి ఉండచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సరైన సమయంలో ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను ఆర్పడంతో పెద్ద ప్రమాదం తప్పిందని,ఒకేసారి ఇన్ని చెట్లు కాలిపోవడంతో వీరి జీవనఉపాధి కష్టంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## బండారి రాజిరెడ్డికి నివాళులర్పించిన ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య





**ఉప్పల్,మే15(సూర్యరేఖ)** ప్రముఖ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు,కాప్రా మున్సిపల్ మాజీ చైర్మన్,ఉప్పల్ శాసనసభ నియోజకవర్గ తొలి శాసనస భ్యుడు,టిటిడి బోర్డు మాజీ సభ్యుడు,సంఘ సేవకుడు దివంగత బండారి రాజిరెడ్డి చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మెన్,మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

## మూడు క్వింటల్లా రేషన్ బియ్యం పట్టివేత..

**జన్నారం,మంచిర్యాల జిల్లా,మే 15 (సూర్యరేఖ)** తెల్ల రేషన్ కార్డుదారుల కు ప్రభుత్వం సన్న బియ్యం అందించిన కొంతమంది వాటిని కూడా తినకుండా అమ్ముకోవడం గమనార్హం.దొడ్డు రేషన్ బియ్యం సామాన్య ప్రజలు అమ్ముకుంటున్నారని,రేషన్ బియ్యం అక్రమ దందా అరికట్టడానికే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం బియ్యాన్ని రేషన్ షాపులలో సరఫరా చేసి అర్హులకు అందిస్తుంటే వాటిని సైతం కొంతమంది రేషన్ బియ్యం వ్యాపారులకు అమ్ముకుంటున్నారు.ఇంద్రవెల్లి మండలానికి చెందిన కాదం సురేష్ బుధవారం జన్నారం మండలంలో అక్రమ రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి ఉట్నూర్,ఇంద్రవెల్లికి తీసుకెళ్తుండగా ఇన్దనపల్లి ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా సుమారు మూడు క్వింటల్లా రేషన్ బియ్యం ఆటోతో పోలీసులకు పట్టుబడ్డాడు.జన్నారం ఎస్సై రాజ వర్ధన్ కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేసినట్లు సమాచారం.

# వివేక్ నగర్ లో నూతన కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు





**ఉప్పల్,మే15 (సూర్యరేఖ)** రామంతపూర్ డివిజన్ లోని వివేక్ నగర్ లో సంక్షేమ సంఘం నూతన కమ్యూనిటీ హాల్ ను రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు గురువారం ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...వివేక్ నగర్ లో గతంలో నిర్మించిన కమ్యూనిటీ హాల్ బస్తీ దవాఖాన, వార్డు ఆఫీసుకు ఉపయోగించుకోవడం జరుగుతుందని, కమ్యూనిటీ హాల్ పైన ఒక ఫ్లోర్ వేయించుకొని ప్రజల అవసరాలకు అనుగుణంగా మహిళా సంఘం సమావేశాలకు ఉపయోగపడేందుకు వీలుంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోగలరని తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ని సంక్షేమ సంఘం ప్రతినిధులు శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు అశోక్ రాజా కోశాధికారి మురళీధర్ చారి, ఉపాధ్యక్షులు సాయినాథ్,జగదీష్,భోగాల అరుణ, సంతోష్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# బండారి రాజిరెడ్డి ప్రజలకు చేసిన సేవలు మరువలేనివి






ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,మే 15 (సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గానికి తన సోదరుడు దివంగత బండారి రాజిరెడ్డి చేసిన సేవలు మరువలేనివని, ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని బ్రహ్మపురి కాలనీలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సభలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తన తుదిశ్వాశ వరకు ప్రజల కోసమే ఆలోచించే వ్యక్తి రాజిరెడ్డి మరణం అందరికీ తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ నాయకులు హమాలీ శ్రీనివాస్ రెడ్డి,సంఘం నాయకులు కాసం రాజిరెడ్డి,ధర్మారెడ్డి,దోమ శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ,తదితరులు పాల్గొన్నారు.

# "సూర్యరేఖ" కథనానికి స్పందించిన అధికారులు





**జన్నారం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శ్రీనివాస్ సస్పెండ్..**
**డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ తిరుపతికి మెమో జారీ..**
**అవినీతి,అక్రమాలను ఎదుర్కొంటున్న దిగువ స్థాయి అధికారులపై వేటు..**
**మా పత్రిక వరుస కథనాలకు స్పందించిన సి.ఎఫ్**

**ఉమ్మడి ఆదిలాబాద్,జిల్లా మే 15 (సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా జన్నారం మండలం అటవీ శాఖ కార్యాలయంలో అన్ని అవకతవకలే. అక్రమాలకు పాల్పడుతున్న జన్నారం ఫారెస్ట్ అధికారులపై చార్యలేవి అని "సూర్యరేఖ" గత రెండు రోజులుగా వరుస కథనాలు ప్రచురించడంతో కవ్వాల్ టైగర్ జోన్ రిజర్వ్ మంచిర్యాల జిల్లా సి.ఎఫ్ "శాంతారామ్ "గురువారం స్పందించారు. జన్నారం అటవీశాఖ కార్యాలయ కేంద్రానికి వచ్చి విచారించి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నటువంటి అధికారుల పై వేటు వేశారు. కొత్తూరుపల్లి ప్రాంతంలో అటవీ రిజర్వ్ ఫారెస్ట్ భూమిని ఆక్రమించి గుడిసెలు వేసుకున్న వారిపై ఫారెస్ట్ అధికారులు దాడి చేసి గుడిసెలను తొలగించారు. తదుపరి అటవీ భూములను రక్షించడంలో నిర్లక్ష్యం వహించిన, మరి తమ కర్తవ్యం పై నిర్లక్ష్యం వహించి అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులు జన్నారం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శ్రీనివాస్ ను సస్పెండ్ చేస్తూ, జన్నారంలో బాధ్యతలు నిర్వహిస్తున్న డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ డిఆర్ఓ తిరుపతికి మెమో జారీ చేసినట్లు మంచిర్యాల జిల్లా ఉన్నత అటవి శాఖ అధికారి సిఎఫ్ శాంతారాం తెలిపారు. వీరి ఇరువురిపై వెంటనే చర్యలు తీసుకున్న సిఎఫ్ జిల్లా అటవీ శాఖ అధికారికి పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

## పోలీసుల కళ్ళు కప్పి పారిపోయిన నిందితుడు అరెస్ట్..



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,మే15(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా నస్పూర్ కేంద్రంలో దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేసి రెండు రోజుల క్రితం లక్షింపేట జైలుకు తరలించారు. అందులో ఒకరు నిందితుడు పోలీసుల కళ్ళు కప్పి పారిపోయాడు. తదుపరి పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. గురువారం నిందితుడి కోసం జన్నారం ఎస్ఐ సురేష్ తన సిబ్బందితో గాలిస్తుండగా బస్టాండ్ ప్రాంతంలో పట్టుబడినట్లు లక్షటి పేట ఎస్సై సురేష్ తెలిపారు. పట్టుబడిన నిందితుడని లక్షిట్టిపేట సబ్ జైలుకు రిమాండ్ కు పంపించినట్లు సిఐ నరేందర్ తెలిపారు.

## ఎల్లారెడ్డి నియోజకవర్గ అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం..

**రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్..**



**కామారెడ్డి,మే15(సూర్యరేఖ)** ఎల్లారెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు తీస్తున్నదని ఎమ్మెల్యే మదన్ మోహన్ అన్నారు. నియోజకవర్గం లోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తున్నానని పేర్కొన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గం తాడ్వాయి మండలం ఎర్రపహడ్ గ్రామంలో రూ. 10 లక్షల వ్యయంతో తలపెట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులలకు గురువారం భూమి పూజ చేసి ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ...ఎర్రపహడ్ గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారుల ఇంటి నిర్మాణ పనులకు,గ్రామస్థుల కోరిక మేరకు గ్రామ అభివృద్ధిలో భాగంగా రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉందని అన్నారు. గ్రామస్థుల కోరిక మేరకు వచ్చే రోజుల్లో ఎర్రపహడ్ గ్రామానికి మరిన్ని నిధులు మంజురు చేయిస్తానని హామీ ఇచ్చారు. చాలా ప్రాంతాల్లో కొత్త రోడ్లను నిర్మించడం జరిగిందన్నారు. నియోజక వర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు.

## మడేలేశ్వర శీతలా దేవి ద్వితీయ వార్షికోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం..



**నిజాంపేట,మే15(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని రజక కులస్తుల ఆరాధ్య దైవమైనటువంటి మడేలేశ్వర శీతలాదేవి ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు ఈనెల 17 నుండి 19 వరకు కొనసాగుతాయని మడేలేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి హాజరుకావాలని గురువారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు రజక కులస్తులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో రజక కులస్తులు రాజయ్య రాజు వెంకటేష్ నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం..



**నిజాంపేట,మే15(సూర్యరేఖ)** మండల కేంద్రానికి చెందిన కొమ్మాట శ్రీను నర్సవ్వ,ల చిన్న కుమారుడు కొమ్మట రఘు ఇటీవల హైదరాబాద్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. బాధిత కుటుంబానికి ప్రముఖ సంఘ సేవకులు చల్మేటి నరేందర్ భాగ్యలక్ష్మి గురువారం పరామర్శించి తక్షణ సహాయంగా రూ. 5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సిద్దిరాంరెడ్డి, జాలపోచయ్య కోమ్మట అమర్,గరుగుల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాలలో ఆరోగ్య కేంద్రం





ప్రారంభించిన వర్సిటీ వైస్ ఛాన్సర్ డాక్టర్ దండ రాజిరెడ్డి

**రాజేంద్రనగర్,మే15 (సూర్యరేఖ)** రాజేంద్రనగర్ లోని ఉద్యాన కళాశాల విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఆరోగ్య కేంద్రాన్ని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ డాక్టర్ దండ రాజిరెడ్డి ప్రారంభించారు.ఉద్యాన విద్యార్థుల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు,సేవలకు గాను డాక్టర్ రోజు విద్యార్థులకు అందుబాటులో ఉందన్నారు.గురువారం నుంచి విద్యార్థులకు, సిబ్బందికి ఆరోగ్య సేవలు అందుబాటులోకి వచ్చాయి.ఈ సందర్భంగా వైస్ ఛాన్సర్ డాక్టర్ రాజిరెడ్డి...మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల ఆరోగ్యం కోసం కావాల్సిన సకల మౌలిక సదుపాయాలు కల్పించేందుకు వర్సిటీ సిద్ధంగా ఉందని తెలిపారు.విద్యార్థులు ఎట్టి పరిస్థితిలోనూ ఒత్తిడికి గురి కావద్దని అన్నారు. ప్రత్యేకించి ఉద్యాన విద్యలో పర్యావరణంతో మమేకమై పనిచేయడం వల్ల ఒత్తిడి ఉండే అవకాశాలు చాలా తక్కువ అని గుర్తు చేశారు. స్వచ్ఛమైన గాలి వాతావరణంతోనే ఆరోగ్యం ముడిపడి ఉందని తెలిపారు.ప్రతి వ్యక్తి తాను పీల్చుకుంటున్న ఆక్సిజన్ కు సమానమైన విడుదల ఆక్సిజన్‌ను విడుదల చేసే మొక్కలను విరివిగా నాటాలని పిలుపునిచ్చారు. భూతాపం పెరగకుండా ఉండేందుకు మానవ ఆరోగ్యం కాపాడుకోవడా నికి మొక్కలు నాటడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవాలని చెప్పారు. ఈ



కార్యక్రమంలో వర్సిటీరిజిస్టర్ డాక్టర్ భగవాన్, విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ డాక్టర్ జే.చీనా రాజేంద్ర నగర్ ఉద్యాన కళాశాల అసోసియేటెడ్ డీన్ డాక్టర్ పోతరాజు ప్రశాంత్ డాక్టర్ వీరాంజ నేయులు మోజర్ల ఉద్యా న కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య విద్యార్థులు ప్రొఫెసర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీరేణుక ఎల్లమ్మ కళ్యాణానికి హాజరు కావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం..




**నిజాంపేట,మే15(సూర్యరేఖ)** మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయ షష్టమ వార్షికోత్సవ వేడుకలు ఈనెల18 నుండి 20 తేదీ వరకు కొనసాగుతాయని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జమదగ్ని మహర్షిల కళ్యాణానికి హాజరుకావాలని గురువారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,కు గౌడ కులస్తులు ఆహ్వాన పత్రిక అందజేశారు.ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు జెల్లా లక్ష్మణ్ గౌడ్ వెంకట స్వామిగౌడ్, బాలరాజుగౌడ్,అశోక్ గౌడ్ అంజాగౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లాలో పదవ తరగతి పరీక్షల్లో మెరిసిన విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఘన సన్మానం..



**చేగుంట,మే15 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రానికి చెందిన మల్లంపేట్ హైస్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్నటువంటి పి.లక్ష్మిని కలెక్టర్ రాహుల్ రాజ్,ఎంపీ రఘునందన్ రావు,జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్,ల చేతుల మీదుగా సన్మానించారు.మెదక్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మార్చి 2025లో నిర్వహించిన పదవ తరగతి పరీక్షల్లో 550 మార్కుల కంటే ఎక్కువ మార్కులు సాధించిన ప్రభుత్వ, రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులను ఘనంగా సన్మానించి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి బహుమతు లు అందజేశారు.ఈ కార్యక్రమంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులను కూడా సన్మానించి వారి సేవలను ప్రశంసించారు.విద్యార్థులు ఉపాధ్యాయులు అందరిని ప్రోత్సాహం అందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడిందని ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు.

## దేవాదాయ శాఖ భూములను కాపాడాలి..

ది సిటిజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు అందే లక్ష్మణరావు



**మణికొండ,మే15(సూర్యరేఖ)** మణికొండ మున్సిపాలిటీలో దేవాదాయ శాఖ అధికారుల నిర్లక్ష్యం తారస్థాయికి చేరిందనిదని సిటిజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు అందే లక్ష్మణరావు అన్నారు.అధికారుల నిర్లక్ష్యంతో దేవాదాయశాఖ భూములు అన్యాక్రాంతానికి గురవుతున్నాయని ఆయన ఆరోపించారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ...బాధ్యత గల పౌరుడిగా దేవాదాయ శాఖ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని,ట్విట్టర్లో పోస్ట్ చేసినందుకు తనను నేరస్తుడిగా చూస్తున్నారని వాపోయారు.అయితే ఈ విషయంలో తమకేమీ సంబంధం లేదు అనే చందంగా అధికారులు వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు.అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం బాధాకరమని అన్నారు.ఈ విషయంపై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని అన్నారు.అవసరమైతే పలు కోణాల్లో దర్యాప్తు చేయించాలన్నారు.దేవాదాయ శాఖ భూముల విషయంలో తప్పుదోవ పట్టిస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారికి పైన గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం







నూతన రైస్ మిల్ ను ప్రారంభించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

**నిజాంపేట,మే15(సూర్యరేఖ)** రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనునిత్యం పాటుపడుతుందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి రైస్ మిల్ ను గురువారం ఎమ్మెల్యే రోహిత్ రావు చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...లక్ష్మీ నరసింహస్వామి రైస్ మిల్ ను ప్రారంభించుకోవడం శు భసూచకం అన్నారు. ఇలాంటి రైస్ మిల్ లను ఏర్పాటు చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నా రు.రైతుల సంక్షేమ కోసం పాటుపడే ప్రభుత్వం కాంగ్రెస్ ఇందిరమ్మ ప్రభుత్వం అన్నారు.తెలంగా ణ రాష్ట్ర ప్రజలందరూ బాగుండాలనే ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టింద న్నారు.అదే కాకుండా రూ.22 వేల కోట్లతో రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని, రూ.8000 కోట్లతో రైతు భరోసా అందించామ న్నారు. రైతుల కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా




అండగా ఉంటుందన్నారు. అనంతరం రైస్ మిల్ నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానిం చారు.ఈ కార్యక్రమంలో సుప్రభాతారావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, మండల అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, మాజీ సర్పం చ్ అమరసేనారెడ్డి,కొమ్మట సత్యనా రాయణ శివ ప్రసాద్,దేమే యాదగిరి జిట్టి మారుతి యూత్ అధ్యక్షులు రామచందర్ నాయ క్ శ్రీనివాస్ నాయక్,సామల మహేష్ అల్లాడి వెంకటేష్,సూర రాములు గుమ్మల అజయ్ నాగరాజు లక్ష్మణ్ గౌడ్,వెంకట్, శ్రీశైలం రైస్ మిల్ నిర్వాహకులు గణేష్ యువరాజ్ తదితరు లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మాట తప్పదు..మడమ తిప్పదు

షబ్బీర్ అలీ.

**కామారెడ్డి,మే15(సూర్యరేఖ)** హత్ సే హత్ జోడో పాద యాత్రలో భాగంగా ఈనెల 18వ తేదీ కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామంలో అకాల వర్షాల వల్ల ఇల్లు కూలిపోయిన దళితులు బిక్కునూరు లక్ష్మి,చిట్యాల రాజమణి, ఇల్లు చూసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మీకు ఇల్లు కట్టిస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఇవ్వడం జరిగింది.ఇచ్చిన మాట ప్రకారం ఇల్లు లేని లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం జరిగింది.గురువారం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఇందిరమ్మ ఇల్లు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ...రాష్ట్రం అప్పుల్లో ఉన్న పేదలకు ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేస్తున్నామన్నారు.

**-కాంగ్రెస్ హామీ ఇస్తే తప్పకుండా నెరవేరుస్తుంది..**



పాదయాత్రలో రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి కాగానే జనవరిలోనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు.కానీ ఎన్నికల కోడ్ కారణంగా గురువారం వారి ఇంటి పనులు ప్రారంభించడం జరిగింది.రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగు లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని,ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.


**కామారెడ్డి నియోజకవర్గానికి 3028**

మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని,త్వరలో 472 లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీలను అమలు చేస్తున్నామని,ఎన్నికల్లో హామీ ఇవ్వని పథకాలు కూడా అమలు చేస్తున్నామని తెలిపారు. 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,2 లక్షల రుణమాఫీ రైతు భరోస అందజేస్తున్నాం 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అందిస్తున్నాం కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ ఆరోగ్యశ్రీ,చెక్కులను సకాలంలో అందజేస్తున్నామని తెలిపారు.రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం సృష్టించి ఫామ్ హౌస్ లో పడుకొని విమర్శించడం సరైంది కాదన్నారు.పేద ప్రజల అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావు,లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని,మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించాలని ఆయన అన్నారు. కామారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందాని అన్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇంటి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు.

## కనుల పండగ వేణుగోపాలస్వామి జాతర మహోత్సవం








**శివంపేట,మే15(సూర్యరేఖ)** శివంపేట మండలంలోని దొంతి గ్రామంలో వేణుగోపాలస్వామి జాతర మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ముందుగా పల్లకిలో వేణుగోపాల స్వామిని పురవీధుల గుండా ఊరేగిస్తూ గ్రామంలో ఉన్న రథం దగ్గరకు తీసుకెళ్లి రథంలో పూల మాలలతో అలంకరించి జాతర మహోత్సవానికి విచ్చేసిన పలు పార్టీ ప్రముఖులు,గ్రామ ప్రజలు అందరూ కలిసి రథాన్ని లాగి స్వామివారి సేవలో అందరూ పాలుపంచుకున్నారు. ఈ జాతర మహోత్సవంలో చుట్టు పక్కల గ్రామాల నుండి అనేకమంది ప్రజలు రథోత్సవాన్ని తిలకించడానికి తండోపతండాలుగా వచ్చారు. జాతర మహోత్సవంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా పిల్లలు చేసిన నృత్య ప్రదర్శన వీక్షకులను ఆకట్టుకున్నది. గ్రామంలో ఉన్న ఈ పురాతన దేవాలయం ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఎలాంటి ఆటంకాలు లేకుండా చాలా సంతోషంగా నిర్వహించామని నిర్వాహకులు తెలియజేశారు. జాతర మహోత్సవానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. జాతరకు విచ్చేసిన ప్రజలకు పులిహోర ప్రసాద వితరణను ఆర్యవైశ్య సంఘం (దొంతి) మజ్జిగను చిగుళ్ల శ్రీనివాస్ ఎల్ఐసి(దొంతి),త్రాగే నీరు పబ్బ మహేష్ గుప్తా (శివంపేట) స్వామివారి అలంకరణ కోసం పూలమాలను పేరక వెంకటేష్(దొంతి) రథోత్సవానికి పూల అలంకరణ కల్లూరి హరికృష్ణ (ఎదుల్లాపూర్) అందజేశారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**చేగుంట,మే15(సూర్య రేఖ)**మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2004-2005 బ్యాచ్ పదవ తరగతి చదివిన విద్యార్థిని,విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం చేగుంటలోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.దాదాపు 20 ఏళ్ల తర్వాత కలిసిన విద్యార్థులంతా ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకొని వారి బాగోగులు తెలుసుకున్నారు చదువుకున్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒకరి ఒకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. జీవనోపాధి నిమిత్తం ఎక్కడో ఒకచోట నివసిస్తున్న వారందరూ ఇలా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో కలుసుకోవడం ఆనందంగా ఉందని వారు తెలిపారు.అలాగే తమకు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయ ఉపాధ్యాయినీలను ఘనంగా



సన్మానించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో పేర్ల శ్రీనివాస్ పులబోయిన సురేష్,కాశీ (ఒంటి మామిడి),మల్లె నరేష్ అశోక్ ప్రవీణ్ నవీన్ మధు ప్రశాంత్ శ్రీనివాస్,జె స్వామి శేఖర్ బాబు ఎంకే స్వామి భాగ్య నాగరాణి,పి జ్యోతి బాలమణి కృష్ణవేణి స్వాతి,కే జ్యోతి,పి జ్యోతి పద్మ వినోద కవిత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు యూసఫ్ షరీఫ్ గన్నె రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలి..

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**రాజన్న సిరిసిల్ల జిల్లా,మే15(సూర్యరేఖ)** రాజీవ్ యువ వికాస్ దరఖాస్తుల పై సంబంధిత అధికారులతో గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...జిల్లాలో పారదర్శకంగా నిరుపేదలనే రాజీవ్ యువ వికాస్ లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని,ఎంపిక చేసిన అభ్యర్థుల జాబితాను మే 20 లోపు ఎంపిడిఓలు వివరాలను వెల్లడించాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో రాజీవ్ యువ వికాస్ పథకానికి 36 వేల 819 దరఖాస్తులు వచ్చాయని,వీటిని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మున్సిపల్ కమిషనర్లు పరిశీలించి 30 వేల 627 దరఖాస్తులను బ్యాంకులకు అందజేస్తామని ఎవరికి 6వేల 192 దరఖాస్తులను వివిధ కారణాల చేత తిరస్కరించామన్నారు. దళారుల ఒత్తిడి లేకుండా పేదలకు మాత్రమే పథకం అందాలని,ఎక్కడైనా అనర్హులకు చేరితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సమావేశములో డిఆర్ డిఓ శేషాద్రి,ఎల్డీఎం మల్లికార్జున్,మైనార్టీ వెల్ఫేర్ అధికారి భారతి బీసీ వెల్ఫేర్ అధికారి రాజా మనోహర్,ఈ.డి ఎస్సీ కార్పొరేషన్ స్వప్న ఎంపీడీవోలు సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణ ప్రాంగణం జలమయం..



**ఎల్లారెడ్డిపేట,మే15(సూర్యరేఖ)** ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలో పాత బస్టాండ్ వద్ద మిషన్ భగీరథ పైపు లైన్ పగిలి బస్టాండ్ మొత్తం జలమయంగా మారింది.పెద్ద మొత్తములో నీళ్లు నిలిచిపోవడంతో వాహన దారులు,ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాల్సిందిగా ప్రయాణికులు కోరుచూన్నారు.

## ఆడపడుచు వివాహానికి పుస్తె మెట్టెలు అందజేత



**శివంపేట్,మే15(సూర్య రేఖ)** శివంపేట్ మండలంలోని పాంబండ గ్రామానికి చెందిన శ్రీ నిజ్జన సత్యనారాయణ పోచమ్మ కూతురు లావణ్య వివాహానికి శివంపేట మండల తాజా మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ వారి సొంత నిధుల నుంచి పుస్తె మెట్టెలు అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ ప్రసిడెంట్ తాటికొండ రాజశేఖర్ గౌడ్,రైతు సంఘాల అధ్యక్షుడు అక్కమొల్ల మైసయ్య యాదవ్,తాజా మాజీ ఉపసర్పంచ్ చింతకడి భూమయ్య,తాటికొండ రమేష్ గౌడ్,తాటికొండ నవీన్ గౌడ్,తూప్రాన్ రాజు,దుబ్బ రాజు,తలారి చంద్రశేఖర,వడ్ల భాస్కర్, నాగనోల్ల ఆంజనేయులు,పెద్ద గొల్ల శివులు తదితరులు పాల్గొన్నారు.

## అధిక రక్తపోటు నివారించడానికి అవగాహన సదస్సు

### కార్మికులు రక్తపోటు రోగ నిర్ధారణ పరీక్షలు చేసుకోండి

**మందమర్రి,మే15(సూర్య రేఖ)** మే 17 న ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా మందమర్రి ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 9 గంటలకు జిఎం జి.దేవేందర్ అధ్యక్షతన ప్రపంచ రక్తపోటు దినోత్సవ అవగాహనతో పాటు రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించబడునని కేకే డిస్పెన్సరీ మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ నాగేశ్వరరావు తెలిపారు.ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ. రక్తపోటును కచ్చితంగా కొలవండి,దానిని నియంత్రించండి ఎక్కువకాలం జీవించండనీ సందేశం అందజేశారు.ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించేందుకు ఆరోగ్యకరమైన ఆహారం,వ్యాయామం ఒత్తిడి నిర్వహణ ద్వారా మీ రక్తపోటును నియంత్రించవచ్చని తెలిపారు. నేడు నిర్వహిస్తున్న రక్తపోటు దినోత్సవ అవగాహన కార్యక్రమంలో కార్మికులు హాజరై రోగ నిర్ధారణ పరీక్షలు చేసుకోవాలని సూచించారు.


# శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి రజతోత్సవ వేడుకలకు ఆహ్వానం



**మందమర్రి,మే15(సూర్య రేఖ)** మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని పాలచెట్టు ఏరియా పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయం 25 వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో ఆరు రోజుల పాటు రజతోత్సవాల వేడుకలను వైభవోపేతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పూజారులు అనంతచార్యులు,కృష్ణకాంతాచార్యులు,శ్రీకాంతా చార్యులు భక్తులకు ఆహ్వానం పలికారు. గురువారం పంచముఖి ఆలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ..గత 25 సంవత్సరముల క్రితం పరమహంస పరివ్రాజకులు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి కరకణముల చేత ప్రతిష్ఠించిన పంచముఖ ఆలయ రజతోత్సవ వేడుకలను ఈ నెల 17 నుంచి 22 వ తారీఖు వరకు మిథిల మైదానంలో (వారసంత) వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి, త్రిదండీ అహోబిల రామానుజ జీయర్ స్వామి వార్ల ప్రత్యక్ష పర్యవేక్షణలో పాంచాహ్నిక, పంచ కుండాత్మక,శ్రీరామాయణ మహాయాగపూర్వక వివిదేష్టి సహిత,శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి రజతోత్సవములు అంగరంగ వైభవంగా జరుగుతాయని తెలిపారు.వేద పండితుల సమక్షంలో భక్తుల హెూలాహలంతో 17 వ తారీఖున వేంకటేశ్వర ఆలయం నుండి పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం వరకు శోభాయాత్ర ఉంటుందని తెలిపారు.18 తారీఖున అరణి మదనం యజ్ఞం ప్రారంభం అవుతుందని,19 వ తారీఖున సంతానం కానీ ఉద్యోగం కానీ,వివాహం లాంటి గ్రహచారం కోసం సకల ఇష్టి హెూమాన్ని నిర్వహిస్తున్నామని 21 తారీఖున హనుమాన్ జయంతి సందర్భంగా వేల మంది దంపతులచే రామ పాదుకా పట్టాభిషేకాన్ని చిన్న జీయర్ స్వామి వారి చేతుల మీదుగా కుంభాబిషేకం పూజలు నిర్వహిస్తారని తెలిపారు.ప్రత్యేకంగా శ్రీ రామాయ నమఃయాగాన్ని తలపెట్టడం జరిగిందనీ రామాయణం అంటే 24 వేల శ్లోకాలతో జరిగేటువంటి క్రతువులో ఎవరైతే వీక్షిస్తారో వారికి ఆంజనేయ స్వామి నడయాడుతాడు అని చెప్పి శాస్త్రోక్తి ఉందని కాబట్టి అటువంటి గొప్ప కార్యక్రమాన్ని ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.అలాగే మహనీయుల ప్రవచనాలు,అలాగే వివిధ ప్రాంతాల నుంచి వచ్చేటువంటి కళాకారుల చేత సాంస్కృతి కార్యక్రమాలు ఉంటున్నాయని ఇటువంటి గొప్ప కార్యక్రమంలో మన జీవితంలో ఒకసారి జరిగేటువంటి కార్యక్రమంలో ఎవరైతే పాల్పంచుకుంటారో వారికి పంచముఖ ఆంజనేయ స్వామి వారి పరిపూర్ణ అనుగ్రహం ఉంటుందనీ,ప్రతి రోజూ తదియ ఆరాధన (అన్నదానం) ఉంటుందని,ఈ వేడుకలకు యావత్ భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారినీ దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామి వారి అనుగ్రహానికి పాత్రులు కాగలరని కోరారు.

# సాయిబాబా భక్తులు సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి





**శివంపేట,మే15(సూర్య రేఖ)** శివంపేట్ మండలంలోని గూడూరు గ్రామంలో గల శ్రీ గురుపీఠంలో నిర్మించిన శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో ప్రాణప్రతిష్ట చేయబడే శ్రీ షిరిడి సాయి దివ్యమూర్తికి ప్రతినిత్యం అలంకరించే మొత్తం వస్త్రాల ఖరీదు రోజుకు రూ.2000 ఒక 100 శేజ్ హారతి తర్వాత అలంకరించే తెల్లటి వస్త్రానికి రూ.950 మొత్తం రోజు ఒక్కంటికి రూ.3,050,7 రోజులుగా రూ.21,350 సాయి భక్తులు ఈ అద్భుత అవకాశాన్ని వినియోగించుకోవాలని శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ తరపున కోరుచున్నారు. వివరములకు 9849039272 మొబైల్ నెంబర్ పై సంప్రదించగలరు

# అన్నదానం చేసి దాతృత్వం చాటిన లయన్ బుడ్డ భాగ్యరాజ్

## అన్నార్థులకు అన్నదానం చేయడం పుణ్యకార్యం

## అన్నదానంతో పుణ్యం,పురుషార్థం సంక్రమిస్తాయి





**శివంపేట,మే15(సూర్యరేఖ)** చేగుంట మండల్ చందాయిపేట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుడ్డ భాగ్యరాజు జన్మదినం పురస్కరించుకొని తూప్రాన్ లో గల శ్రీ షిర్డీ సాయి సేవా ట్రస్ట్ భవన్ లో గురువారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా లయన్ బుడ్డ భాగ్యరాజ్ మాట్లాడుతూ. అన్నార్థులకు అన్నదానం చేయడం పుణ్యకార్యం అని,అన్నదానంతో పుణ్యం పురుషార్థం,సంతోషం సంక్రమిస్తాయన్నారు.నిరుపేదల ఆకలి తీర్చడంలో ఉన్న సంతృప్తి సంతోషం మరి ఎందులో కూడా లేదని ఉద్ఘాటించారు.అంతే కాకుండా మనలో మంచి స్వభావాన్ని పెంపొందించి ధర్మాన్ని నిలబెడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్,ఆర్ఎంపీ,పీఎంపీ డాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ అప్సర్ భాయ్,కాంగ్రెస్ యంగ్ డైనమిక్ లీడర్ కుమ్మరి రమేష్,కిష్టాపూర్ మన్నె రవి,గరిగే నర్సింగ్ రావు,రాము,అచ్యుత్ రెడ్డి,తాటి విశ్వం,సత్యనారాయణ యాదవ్,బల్ రాంరెడ్డి,ఆకుల కుమార్ మహేష్ యాదవ్ రమేష్ శ్రీనివాస్ రవికాంత్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తికి గురుపీఠ విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ ఆహ్వాన పత్రిక అందజేత..



**శివంపేట,మే15(సూర్యరేఖ)** శివంపేట్ మండలంలోని గూడూరులో గల గురు పీఠంలో జరిగే విగ్రహ ప్రతిష్ట మహెూత్సవానికి తెలంగాణ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ ను ఆయన నివాసంలో కలిసి శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ తరఫున శ్రీ దత్తాత్రేయ మహాస్వామి,శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయాల దివ్యమూర్తుల ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి రావాలని శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్,సభ్యులు మారెళ్ళ మోహన్ రావు కలిసి సాదరంగా ఆహ్వానించారు.జస్టిస్ చంద్ర కుమార్ శ్రీ షిరిడి సాయిబాబా అంకిత భక్తులు,సాయి ఉపాసకులు,శ్రీ షిరిడి సాయి గురించి ఎన్నో అన్వేషణలు చేసి సాయి రచనలను స్వయంగా రచించి భక్తులకు అందజేశారు.సాయిబాబా గ్రూప్ ద్వారా ప్రచారం చేస్తూ సాయి భక్తులందరినీ చైతన్య పరుస్తూ సాయి తత్వాన్ని నిరంతరం ప్రబోధిస్తున్నారు.జూన్ 4వ తారీఖు నాడు శ్రీ గురుపీఠంలో జరిగే ధాన్యాధివాసం కార్యక్రమంలో పాల్గొని భక్తులందరికీ తమ దివ్య సందేశాన్ని అందిస్తారనీ సాయి భక్తులందరికీ తెలియజేశారు.

## సాయిబాబా భక్తులు సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

**శివంపేట,మే15(సూర్య రేఖ)** శివంపేట్ మండలంలోని గూడూరు గ్రామంలో గల శ్రీ గురుపీఠంలో నిర్మించిన శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో ప్రాణప్రతిష్ట చేయబడే శ్రీ షిరిడి సాయి దివ్యమూర్తికి ప్రతినిత్యం అలంకరించే మొత్తం వస్త్రాల ఖరీదు రోజుకు రూ.2000 ఒక 100 శేజ్ హారతి తర్వాత అలంకరించే తెల్లటి వస్త్రానికి రూ.950 మొత్తం రోజు ఒక్కంటికి రూ.3,050,7 రోజులుగా,రూ.21,350 సాయి భక్తులు ఈ అద్భుత అవకాశాన్ని వినియోగించుకోవాలని శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ తరపున కోరుచున్నారు.వివరములకు 9849039272 మొబైల్ నెంబర్ పై సంప్రదించగలరు.

## మనం సైతం దేశం కోసం..

17న తిరంగ యాత్ర ఛలో ట్యాంక్ బండ్..



**మెహదీపట్నం,మే15(సూర్యరేఖ)** తిరంగ యాత్రపై సన్నాహక సమావేశం భారతీయ జనతా పార్టీ గోల్కొండ జిల్లా అద్యక్షులు టి.ఉమా మహేంద్ర జీ నాయకత్వంలో నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రేమ్ సింగ్ రాథోడ్ జీ,అతిథులుగా గ్రేటర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శంకర్ యాదవ్ జీ,గోల్కొండ ప్రబరి ఎ.రామకృష్ణ జీ,ప్రకాష్ రెడ్డి జీ,అమర్ సింగ్ జీ,కార్పొరేటర్లు దర్శన్ జీ,లాల్ సింగ్ జీ,శశికళలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పహల్గాం ఉగ్రదాడికి కౌంటర్?గా భారత్ చెపట్టిన ఆపరేషన్ సిందూర్?తో ప్రతీకారం తీర్చుకోగా,పాక్ దాడులను భారత త్రివిధ దళాలు ఎక్కడిక్కడ తిప్పికొట్టాయన్నారు.ప్రాణాలు ఫణంగా భారత జవాన్లు వీరోచితంగా పోరాడుతున్నారన్నారు.ఈ క్రమంలో భారత జవాన్ల ధీరత్వాన్ని యావత్ దేశమే కొనియాడుతోందన్నారు.జవాన్ల ధైర్యసాహ సాలను ప్రశంసిస్తూ మనం సైతం దేశం కోసం17 న సాయంత్రం ఛలో ట్యాంక్ బండ్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.భాజాపా కార్యకర్తలు,అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గోల్కొండ జిల్లాకు చెందిన ప్రముఖ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.


## రాగిజావ రోజూ తాగుతున్నారా..?

ప్రతిరోజూ రాగిజావను తీసుకోవచ్చు. అయితే దీనికంటూ ఓ టైమ్ ఫిక్స్ చేసుకోవాలి. ఎప్పుడుపడితే అప్పుడు తాగటం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. రాగి జావను ఉదయం తీసుకుంటే చాలా మంచిది. కానీ రాత్రిపూట తీసుకోవడం మంచిది కాదని సూచిస్తున్నారు. అలాగే, మూత్రపిండాల్లో రాళ్లు లేదా మూత్ర విసర్జన సమస్యలు ఉన్నవారు కూడా దీనికి దూరంగా ఉంటే మంచిదని అంటున్నారు. రోజూ రాగిజావ తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది. మంచి పోషకాలను కలిగి ఉంటుంది. విటమిన్లు, మినరల్స్, కార్బోహైడ్రేట్‌లు, ఫైబర్‌లు, కొవ్వులు, ప్రొటీన్‌ల వంటి అన్ని అవసరమైన స్థూలపోషకాలను కలిగి ఉంటుంది. ప్రతిరోజూ రాగిజావను తీసుకోవచ్చు. అయితే దీనికంటూ ఓ టైమ్ ఫిక్స్ చేసుకోవాలి. ఎప్పుడుపడితే అప్పుడు తాగటం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. రాగి జావను ఉదయం తీసుకుంటే చాలా మంచిది. కానీ రాత్రిపూట తీసుకోవడం మంచిది కాదని సూచిస్తున్నారు.ఇక మూత్రపిండాల్లో రాళ్లు లేదా మూత్ర విసర్జన సమస్యలు ఉన్నవారు రాగిజావకు దూరంగా ఉంటేనే మంచిది. బరువు పెరగాలనుకునేవారు రాగి జావను ఎక్కువగా తీసుకోవద్దు. కొంచెంగా తీసుకోవచ్చు. ఎందుకంటే రాగజావ వినియోగంతో బరువు తగ్గే అవకాశం ఉంటుంది. రాగి జావ అధిక వినియోగం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, డయేరియా వచ్చే అవకాశముంది. కొందరికి దీని వల్ల కొందరిలో అలర్జీ వంటివి కూడా రావొచ్చు.

# కేంద్ర కార్మిక సంఘాల వేదిక దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జూలై 9కి వాయిదా

**టీఎన్టీయుసి ప్రధాన కార్యదర్శి టి.మనీరామ్ సింగ్**

**బెల్లంపల్లి,మే15 (సూర్యరేఖ)** దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెకు సన్నాహక కార్యకలాపాలను సమీక్షించడానికి కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర రంగాల సమాఖ్యలు/సంఘాల సంయుక్త వేదిక సమావేశం మే 15న న్యూఢిల్లీలో జరిగింది. పహల్గామ్‌లో 26 మంది అమాయకులను బలిగొన్న దారుణమైన ఉగ్రవాద దాడి తర్వాత దేశంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను భారత సాయుధ దళాల పోరాట సమ్మె చర్యలను కూడా ఇది గమనించింది.మే9న పహల్గామ్‌లో అమాయక ప్రజలపై జరిగిన ఉగ్రవాద దాడిని ఉమ్మడి వేదిక తీవ్రంగా ఖండించింది.దేశంలో విభజనాత్మక ద్వేషపూరిత ప్రచారాన్ని చేపట్టే వారిపై చర్యలు తీసుకోవాలని కూడా ఇది ప్రభుత్వాన్ని కోరింది. ఉగ్రవాదాన్ని ఖండిస్తూ జమ్మూ కాశ్మీర్‌తో సహా దేశవ్యాప్తంగా శ్రామిక ప్రజలు తక్షణ సమిష్టి ప్రతిస్పందనను ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరిగే సంపూర్ణ పోరాటంలో వారి ఐక్యత సంఘీభావాన్ని నొక్కిచెప్పడాన్ని మేము ప్రసంచించారు. దేశవ్యాప్తంగా ఉన్న పరిస్థితిని సముచితంగా పరిశీలించిన తర్వాత,దేశంలోని బాధ్యతాయుతమైన దేశభక్తి పౌరులలో అంతర్భాగంగా ఉమ్మడి వేదిక, కార్మిక కోడ్‌ల అమలు కార్మికులు,రైతులు సాధారణంగా ప్రజల ఇతర చట్టబద్ధమైన డిమాండ్లకు వ్యతిరేకంగా మే20 నుండి జూలై 9,2025 వరకు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను తిరిగి షెడ్యూల్ చేయాలని నిర్ణయించింది.మే 20న, రాష్ట్ర రాజధాని/జిల్లా/పరిశ్రమ స్థాయి/కార్యాలయంలో భారీ ప్రదర్శనలు/సమీకరణలు నిర్వహించాలని నిర్ణయించారు.అయితే,అత్యంత భయంకరమైన విషయం ఏమిటంటే,ఉగ్రవాద






ఊచకోత తత్ఫలితంగా దేశంలో నెలకొన్న క్లిష్ట పరిస్థితుల మధ్య కూడా,కేంద్రంలో అనేక రాష్ట్రాలలో ప్రభుత్వాలచే చురుకుగా మద్దతు ఇవ్వబడిన యజమానుల వర్గం అన్ని సంస్థలలోని కార్మికులు ఉద్యోగులపై దాడులను కొనసాగిస్తోంది.పని గంటలను ఏకపక్షంగా పెంచుతున్నారు.చట్టబద్ధమైన కనీస వేతనాలు సామాజిక భద్రతా ప్రయోజనాలను ఉల్లంఘిస్తున్నారు.కార్మికులను,ముఖ్యంగా కాంట్రాక్టు కార్మికులను శిక్షార్హత లేకుండా తొలగించారు.ఇవి అపఖ్యాతి పాలైన కార్మిక కోడ్‌లను బ్యాక్‌డోర్ ద్వారా అమలు చేయడానికి జరుగుతున్న దారుణమైన ప్రయత్నాలు తప్ప మరొకటి కాదు.అదే సమయంలో కార్మిక సంఘాలు పదే పదే ఒప్పించినప్పటికీ, దేశంలోని అన్ని రంగాల నుండి సమ్మె నోటీసులు అందుకున్నప్పటికీ,ప్రభుత్వం కేంద్ర కార్మిక సంఘాలను కలవడానికి సంప్రదించడానికి లేదా భారత కార్మిక సమావేశాన్ని నిర్వహించడానికి పట్టించుకోలేదు.ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఉన్న కార్మిక ప్రజలు వారి యూనియన్లు సార్వత్రిక సమ్మెకు తమ సన్నాహాలను తీవ్రంగా కొనసాగించాలని జూలై 9న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెకు తిరిగి షెడ్యూల్ చేయబడిన పిలుపును భారీ విజయవంతం చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర రంగాల సమాఖ్యలు /సంఘాల ఉమ్మడి వేదిక పిలుపునిచ్చింది.

# వరదనీటి సమస్యకు పరిష్కారం చూపాలి

**సౌత్ జోన్ జోనల్ కమిషనర్ ను కోరిన బీజేపీ నాయకులు**



**రాజేంద్రనగర్,మే15(సూర్యరేఖ)** అత్తాపూర్ డివిజన్ లోని శివాజీనగర్,నంది ముస్లాయిగూడ సాయిబాబాగుడి చౌరస్తా వద్ద వర్షం పడినప్పుడల్లా ఇళ్లల్లోకి మోకాళ్ల వరకు నీళ్లు వచ్చి ఇబ్బందులు పడుతున్నామంటూ బీజేపీ చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి,రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మోంద్ర కొమురయ్య,లు అన్నారు.సౌత్ జోన్ జోనల్ కమిషనర్ ను కలిసి వినతిపత్రాన్న అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ. నౌనంబర్ పాండురంగనగర్,హుడా కాలనీ నుంచి వర్షం పడ్డ నీరు అన్నీ కూడా అత్తాపూర్ డివిజన్ లోని శివాజీ నగర్ దగ్గర చేరి చెరువులాగా నిండి ఇళ్లలోకి దాదాపుగా రెండు అడుగుల మేర నీరు చేరుతున్నాయన్నారు.వర్షం పడ్డప్పుడల్లా రోడ్లన్నీ నిండి ఎటు పోనీ పరిస్థితి ఏర్పడిందన్నారు. శివాజీనగర్ దగ్గర వాటర్ వెళ్లడానికి పైపులు చిన్నగా ఉన్నందున ఓపెన్ మాన్యువల్స్ సరిగా లేనందున ఈ సమస్య ఉత్పన్నమవుతుందన్నారు. ఎన్ఎంగూడ సాయిబాబా గుడి ముందు చౌరస్తా దగ్గర కూడా వర్షం నీళ్లతో మెయిన్ రోడ్డు పూర్తిగా నిండి వాహనాలకు ప్రజలకు చాలా ఇబ్బంది కలుగుతుందన్నారు.వెంటనే శివాజీనగర్, సాయిబాబాగుడి ముందు నుంచి మూసీ వరకు వర్షపు లోనికి వెళ్లే విధంగా పెద్ద పైప్ లైన్ ను ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ సాబాద విజయ్ కుమార్, అత్తాపూర్ డివిజన్ అధ్యక్షులు సులిగె వెంకటేష్ సీనియర్ నాయకులు పుస్తకాల అశోక్,బర్ల మల్లారెడ్డి,ఎస్ బీ హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రంప్ టవర్స్‌కు ఎసరు

**హైదరాబాద్ :** హైదరాబాద్ రియాల్ ఎస్టేట్ మార్కెట్‌లో గ్లోబల్ బ్రాండ్‌గా పేరొందిన ట్రంప్ రియాల్టీ సంస్థ కోకాపేటలో అత్యంత విలాసవంతమైన టవర్స్ నిర్మాణానికి సన్నాహాలు చేస్తోంది. అయితే, ఈ ప్రాజెక్ట్ ప్రారంభం కాకముందే స్థల యాజమాన్య వివాదంలో చిక్కుకుంది. ఈ వివాదం ట్రంప్ టవర్స్ నిర్మాణ ప్రణాళికలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు చెందిన ట్రంప్ ఆర్గనైజేషన్ భారతదేశంలో ఇప్పటికే ముంబై, కోల్‌కతా, గుర్‌గావ్, పుణెలలో విలాసవంతమైన రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్‌లను విజయవంతంగా నిర్మించింది. ఇప్పుడు హైదరాబాద్‌లోని కోకాపేట గోల్డెన్ మైల్ ప్రాంతంలో రూ3,500 కోట్ల విలువైన ట్రంప్ టవర్స్ నిర్మాణానికి సిద్ధమవుతోంది. ఈ ప్రాజెక్ట్‌లో మూడు టవర్లు, 66 అంతస్తులు, 243 మీటర్ల ఎత్తుతో నిర్మాణం జరగనుంది. ఈ ప్రాజెక్ట్‌కు భారతీయ భాగస్వామిగా ఐరా రియాల్టీని ఎంచుకున్నారు. కోకాపేటలోని గోల్డెన్ మైల్ ప్రాంతంలో ఐరా రియాల్టీకి చెందిన స్థలంలో ఈ టవర్ల నిర్మాణం జరగనుంది. అనుమతుల ప్రక్రియ దాదాపు పూర్తయినట్లు ప్రచారం జరిగింది, మరియు ఈ ఏడాది చివరలో నిర్మాణ పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది.ఈ భారీ ప్రాజెక్ట్ మొదలు కాకముందే స్థల యాజమాన్య వివాదం తలెత్తింది. నాందెల రామ్‌రెడ్డి అనే వ్యక్తి తాను కూడా ఈ స్థలంలో సహ యజమాని అని, తనకు తెలియకుండానే ట్రంప్ టవర్స్ నిర్మాణ ప్రకటనలు జరిగాయని ఆరోపిస్తూ బహిరంగ లీగల్ నోటీసు జారీ చేశారు. రామ్‌రెడ్డి తరఫు న్యాయవాది జారీ చేసిన పత్రికా ప్రకటన ప్రకారం, గోల్డెన్ మైల్ ప్రాంతంలోని 12,602 గజాల స్థలంలో రామ్‌రెడ్డికి 425 గజాల వాటా ఉంది. ఈ స్థలాన్ని ఐరా రియాల్టీతోపాటు పది మందికి పైగా వ్యక్తులు కలిసి కొనుగోలు చేశారని, అందులో రామ్‌రెడ్డి ఒకరని వారు పేర్కొన్నారు.రామ్‌రెడ్డి తనకు సమాచారం ఇవ్వకుండా ఈ స్థలంపై ట్రంప్ టవర్స్ నిర్మాణానికి సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడం తన హక్కులను కాలరాసినట్లు భావిస్తున్నారు. ఈ విషయంలో తాను ఊరుకునేది లేదని, చట్టపరమైన చర్యలు తీసుకుంటానని ఆయన హెచ్చరించారు.ఈ స్థల యాజమాన్య వివాదం ట్రంప్ టవర్స్ ప్రాజెక్ట్‌పై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. రియల్ ఎస్టేట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇటువంటి చట్టపరమైన సమస్యలు పరిష్కారం కాకపోతే, ప్రాజెక్ట్ ఆలస్యం కావచ్చు లేదా పూర్తిగా రద్దయ్యే ప్రమాదం ఉంది. గతంలో కూడా హైదరాబాద్‌లోని కొన్ని రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్‌లు స్థల వివాదాల కారణంగా ఆగిపోయిన సందర్భాలు ఉన్నాయి.
ఐరా రియాల్టీ, ట్రంప్ ఆర్గనైజేషన్ ఈ వివాదాన్ని ఎలా పరిష్కరిస్తాయనేది ఇప్పుడు కీలకం. ఒకవేళ రామ్‌రెడ్డితో చర్చలు జరిపి, ఆయన వాటాను కొనుగోలు చేయడం లేదా ఒప్పందం కుదుర్చుకోవడం ద్వారా సమస్యను పరిష్కరించగలిగితే, ప్రాజెక్ట్ పురోగతిలోకి వెళ్లే అవకాశం ఉంది. అలా కాకపోతే, ఈ వివాదం చట్టపరమైన పోరాటంగా మారి, ప్రాజెక్ట్‌ను వెనక్కి నెట్టవచ్చు.

## ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థలో జిల్లాకు ర్యాంకుల పంట

పెద్దపల్లి గత ఏప్రిల్ నెలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన సెక్షన్, సబ్ డివిజన్, డివిజన్ కార్యాలయా లకు, ఉద్యోగులు, జిల్లాలకు ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ ఉ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ రెడ్డి పూర్వపు జిల్లాల వారిగా ర్యాంకులను ప్రకటించారు. ఇందులో భాగంగా పెద్దపల్లి జిల్లాకు అత్యధిక ర్యాంకులు పొందిన పలువురికి ఎస్ ఈ మాధవరావు అభినందనలు తెలిపారు. ఈ విజయం అందరి సమష్టి కృషితోనే సాధ్యమైనదని కంపెనీలో పెద్దపల్లి జిల్లా 2వ ర్యాంక్ సాధించిందని తెలిపారు. రూరల్ సెక్షన్ విభాగంలో 1, 2, 3, 4, 5 వ ర్యాంక్స్ ను పెద్దపల్లి జిల్లా సెక్షన్ లు కైవసం చేసుకున్నాయని, వాటిలో కాట్నపల్లి 1 వ, బసంత్ నగర్ 2వ, అంతర్గం 3వ, ఖిలావనపర్తి 4వ ఎలిగేడు 5వ ర్యాంక్స్ ను సాధించినట్లు తెలిపారు. అర్బన్ సెక్షన్స్ లో పెద్దపల్లి టౌన్ 5వ ర్యాంక్ సాధించిందని, సబ్ డివిజన్ రూరల్ విభాగంలో సుల్తానాబాద్ ఏడిఈ శ్రీనివాస్ కి 1వ ర్యాంక్, ధర్మారం ఏడిఈ విజయ్ గోపాల్ సింగ్ కు 5వ ర్యాంక్ దక్కగా, డివిజన్ లలో పెద్దపల్లి డిఈ అదనపు ఇన్చార్జి రవి 1 వ ర్యాంక్ సాధించారని తెలిపారు. ఏఈ, ఏడిఈ, సబ్ ఇంజనీర్స్, అకౌంట్స్ స్టాఫ్ అందరి కృషితోనే పెద్దపల్లి డివిజన్ డిఈ టెక్నికల్ బి. రవి కి 1 వ ర్యాంక్ వచ్చిందన్నారు. 16 జిల్లాలలో పెద్దపల్లి జిల్లా 2వ ర్యాంక్ రావడానికి కృషి చేసిన ప్రతీ ఉద్యోగికి సర్కిల్ తరుపున సూపరింటెండింగ్ ఇంజనీర్ మాధవరావు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పూర్వపు కరీంనగర్ జిల్లాలో రూరల్ సబ్ డివిజన్ లలో శ్రీరాంపూర్ ఎడిఈ మధుకర్ కు ర్యాంక్ దక్కింది. పూర్వపు కరీంనగర్ జిల్లాలో సబ్ డివిజన్ అర్బన్ లో రామగుండం ఎడిఈ రమేష్ కి ర్యాంక్ దక్కింది. మున్ముందు అందరూ కష్టపడి పెద్దపల్లి జిల్లాకు ఇంకా మంచి ర్యాంక్ లు తీసుకురావాలని, మన సంస్థను అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్దామని పెద్దపల్లి సూపరింటెండింగ్ ఇంజనీర్ మాధవరావు విద్యుత్ సంస్థ లో పనిచేస్తున్న ఉద్యోగులందరిని కోరారు. జిల్లాలో ర్యాంకులు సాధించిన అందరికీ పేరు పేరున శుభాకాంక్షలు తెలిపారు.

## మహిళా సంఘాల ద్వారా వృద్ధాశ్రమం నిర్వహణ

**పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**70 లక్షల రూపాయలతో వృద్ధాశ్రమం నిర్మాణం**

**పెద్దపల్లి :**మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా పెద్దపల్లి జిల్లాలో వృద్ధాశ్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరెట్ లో వృద్ధాశ్రమం నిర్వహణ అవగాహన ఒప్పందం కుదుర్చుకునే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మహిళా సంఘాలు పొదుపు తదితర విషయాలే కాకుండా సామాజిక సేవకు ముందుకు రావడం ఎంతో సంతోషకరమై న విషయమని జిల్లా కలెక్టర్ అన్నారు. పెద్దపల్లి జిల్లాలో వయోవృద్ధుల సంక్షేమం కోసం 70 లక్షల రూపాయల ఖర్చుతో వృద్ధాశ్రమాన్ని నిర్మించామని ఆయన తెలిపారు. వృద్ధాశ్ర మంలో నిరాదరణలో ఉన్న 50 వయోవృద్ధులు మందికి ఆశ్రయం కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. అయితే ఈ ఆశ్రమాన్ని నిర్వహించటానికి జిల్లాలోని స్వచ్ఛంద సంస్థల నుండి దరఖాస్తులు కోరగా అర్హతగల సంస్థలు ఏవీ రాకపోవడంతో జిల్లా మహిళా సమాఖ్య వారికి ఈ బాధ్యత ను అప్పగించినట్లు కలెక్టర్ తెలిపారు. వృద్ధాశ్రమాన్ని నిర్వహించడమే కాకుండా సంవత్సరానికి సుమారు ఆరు లక్షలు వృద్ధుల కోసం మహిళా సంఘం ఖర్చు చేయడానికి ముందుకు రావడం వారి సామాజిక బాధ్యతను గుర్తు చేస్తుందని కలెక్టర్ అన్నారు. అనంతరం వృద్ధాశ్రమం నిర్వహణ విషయమై జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాలరావుతో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు స్నేహ కార్యదర్శి శోభ, కోశాధికారి స్వప్న అవగాహన ఒప్పందం పై సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైలు లో మంటలు..ప్రయాణికులు సురక్షితం

**యాదాద్రి :** యాదాద్రి జిల్లా బీబీనగర్ వద్ద రైలులో మంటలు చెలరేగాయి. మిర్యాలగూడ నుంచి కాచిగూడ వెళుతున్న రైలు భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి దాటుతుండగా పొగలు అలుముకున్నాయి. గమనించిన ప్రయాణికులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. బీబీనగర్ రైల్వే స్టేషన్లో రైలును ఆపిన సిబ్బంది ఫైరింజన్ సహాయంతో మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. ప్రమాదంలో ఎవరికి ఎలాంటి అపాయం జరగలేదన్నారు.

## గులాబీలో కుర్చీలాట

**హైదరాబాద్ :** భారత రాష్ట్ర సమితి బీఆర్ఎస్ చీలిక ముంగిట నిలిచిందా? ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు.. తన వారసుడి ప్రకటనకు ముహూర్తం పెట్టేసి రాజకీయ విరమణ లేదా రాజకీయ సన్యాసానికి రంగం సిద్ధం చేసేసుకున్నారా? అంటే బీఆర్ఎస్ లో గత కొన్ని రోజులుగా వరుసగా చోటు చేసుకుంటున్న పరిణామాలను గమనిస్తే ఔనన్న సమాధానమే వస్తున్నది. గత కొంత కాలంగా ఒక పద్ధతి ప్రకారం పార్టీలో హరీష్ రావు ప్రాధాన్యత తగ్గుతూ లేదా తగ్గిస్తూ వస్తున్న తీరు, అలాగే ఇటీవలి కాలంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, పార్టీ అధినేత కుమార్తె కల్వకుంట్ల కవిత పార్టీ లైన్ కు భిన్నంగా చేస్తున్న వ్యాఖ్యలు గమనిస్తే.. పార్టీ పగ్గాల విషయంలో బీఆర్ఎస్ లో మూడు కుర్చీలాట జోరుగా సాగుతున్నదని పరిశీలకులు అంటున్నారు.2023 ఎన్నికలలో బిఆర్ఎస్ పరాజయం తరువాత నుంచీ ఆ పార్టీ అధినేత కేసీఆర్ పొలిటికల్ గా ఏమంత యాక్టివ్ గా లేరు. ఇంత కాలం ఆయన రాజకీయాల నుంచి తాత్కాలిక విరామం మాత్రమే తీసుకున్నారని అంతా భావిస్తూ వచ్చారు. అయితే ఇప్పుడిప్పుడే పార్టీ వర్గాలలో కూడా ఆయన తీసుకున్నది తాత్కాలిక విరామం కాదనీ,రాజకీయ విరమణేనన్న అభిప్రాయం వ్యక్తం అవుతున్నది. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కు పూర్తిగా పగ్గాలు అప్పగించేయడమే తరువాయి అన్న వార్తలు కూడా గట్టిగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే అందుకు అనుగుణంగా కేసీఆర్ నెమ్మదిగా పావులు కదుపుతున్నారని అంటున్నారు. అందులో భాగంగానే ఇటీవల వరంగల్ వేదికగా జరిగిన పార్టీ పాతికేళ్ల సభలో హరీష్ రావు ప్రస్తావన, ప్రాముఖ్యత ఇసుమంతైనా లేకుండా అంతా కేటీఆరే అన్నట్లుగా నిర్వహించారంటున్నారు. అదే సమయంలో విషయాన్ని గుర్తించిన హరీష్ రావు తన దారి తాను చూసుకునేందుకు నిర్ణయించుకున్నారన్న వార్తలూ జోరుగా వినిపించాయి. అదే సమయంలో కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవిత కూడా తన సంగతేంటంటూ గొంతెత్తుతున్న పరిస్థితి కనిపిస్తోంది. తాజాగా ఆమె రామానుజపురంలో నాంచారమ్మ జాతరలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోది చెప్పే నాంచారమ్మలు కవిత భవిష్యత్ లో తెలంగాణకు ముఖ్యమంత్రి అవుతారని జోస్యం చెప్పారు. వారి మాటలను చిరునగవుతో విన్న కవిత జై తెలంగాణ అంటూ నినదించారు. ఈ సంఘటన యథాలాపంగా జరిగింది కాదని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. కొద్ది రోజుల కిందట ఆమె సామాజిక తెలంగాణ సాధన ఇంకా మిగిలే ఉందంటూ చేసిన వ్యాఖ్యకు దీనిని జోడించి సొంత సోదరుడు కేటీఆర్ కు పార్టీ పగ్గాలు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తున్నారంటున్నారు. అది పక్కన పెడితే.. సందర్భంతో సంబంధం లేకుండా తాను కేసీఆర్ ఎవరికి పగ్గాలు అప్పగించినా స్వాగతిస్తానంటూ హరీష్ రావు చేసిన వ్యాఖ్యలను కూడా ఆయనలోని అసంతృప్తికి,అసహనానికీ తార్కాణంగా చెబుతున్నారు. అదే సమయంలో హరీష్ పార్టీ తదుపరి అధ్యక్షుడి విషయం లేవనెత్తడాన్ని కేసీఆర్ పొలిటికల్ రిటైర్మెంట్ కు రెడీ అయిపోయారన్న సంకేతాన్ని ఇవ్వడమేనని చెబుతున్నారు.పార్టీ శాసనసభా పక్ష నేతగా కేటీఆర్ అంగీకరించని పార్టీ ఎమ్మెల్యేలు, నేతలు.. ఇప్పుడు ఏకంగా పార్టీ అధ్యక్ష పగ్గాలనే అప్పగిస్తానని కేసీఆర్ అంటే అంగీకరిస్తారా అన్న అనుమానాలూ సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి.పార్టీ అధినేతగా కేసీఆర్ ఉన్నంత వరకూ ఆయన అభిప్రాయాన్ని కాదని ఎవరూ అనరు కానీ, ఒక సారి ఆయన ఆ స్థానం నుంచి తప్పుకుంటే మాత్రం కేసీఆర్ మాట ఇక పార్టీలో ఎంత మాత్రం శిలాశాసనం అన్న పరిస్థితి ఉండదని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే పరిశీలకులు బీఆర్ఎస్ చీలిక అంచున ఉందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## కాంటాక్ట్ లెక్చరర్లు తొలగింపేనా

**హైదరాబాద్ :** తెలంగాణలోని విశ్వవిద్యాలయాలలో కాంట్రాక్ట్ లెక్చరర్ల కొనసాగింపుపై నిర్ణయం ఆయా విశ్వవిద్యాలయాలకే ప్రభుత్వం వదిలేసింది. ఈ మేరకు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (ఈసీ) సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోవాలని విద్యాశాఖ పేర్కొంది. అయితే.. ఏళ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లను క్రమబద్ధీకరించాలని లేదా కనీసం టైమ్ స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తుది నిర్ణయాన్నివిశ్వవిద్యాలయాలకు అప్పగించడం చర్చనీయాంశంగా మారింది.

# బిజినెస్

## వడ్డీ రేట్ల తగ్గింపు అనివార్యం..!



రుణ గ్రహీతలపై హెచ్చు వడ్డీ రేట్ల భారాన్ని తగ్గించడానికి సమయం అసన్నమయ్యింది. ఇటీవల కాలంలో ద్రవ్యోల్బణం సూచీ తగ్గుముఖం పట్టడంతో వడ్డీ రేట్లకు కోత పెట్టడానికి వీలుంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం దాదాపు ఆరేళ్ల కనిష్టానికి పడిపోయింది. సాధారణంగా అల్ప స్థాయిలో ద్రవ్యోల్బణం, తక్కువ వడ్డీ రేట్లు జిడిపి వృద్ధికి మద్దతును అందిస్తాయి. దీంతో ప్రజల వద్ద ఆదాయాలు పెరగడంతో కొనుగోళ్లకు మద్దతు లభించనుంది. ఈ నేపథ్యంలో వడ్డీ రేట్ల తగ్గింపు అనివార్యమని నిపుణులు సూచిస్తున్నారు. బుధవారం కేంద్ర గణంకాల శాఖ విడుదల చేసిన రిపోర్ట్ ప్రకారం.. ఏప్రిల్‌లో వినియోగదారుల ధరల సూచీ (సిపిఐ) ఆధారిత ద్రవ్యోల్బణం 3.16 శాతానికి దిగివచ్చింది. ఇది 2019 జులై నాటి కనిష్ట స్థాయి. మరోవైపు టోకు ద్రవ్యోల్బణం సూచీ (డబ్ల్యుపిఐ) తగ్గింది. గడిచిన ఏప్రిల్‌లో డబ్ల్యుపిఐ 0.85 శాతానికి పరిమితమై 13 నెలల కనిష్ట స్థాయి వద్ద నమోదయ్యింది. ఇంతక్రితం నెలలో ఇది 2.05 శాతంగా చోటు చేసుకుంది. ముఖ్యంగా అహార ఉత్పత్తుల ధరలు దిగిరావడమే ఇందుకు కారణం. మార్చిలో 4.66 శాతంగా ఉన్న అహారోత్పత్తుల ద్రవ్యోల్బణం, ఏప్రిల్‌లో 2.55 శాతానికి తగ్గింది. తయారీ ఉత్పత్తుల ద్రవ్యోల్బణం 3.07 శాతం నుంచి 2.62 శాతానికి దిగివచ్చింది. ఇంధనం, విద్యుత్ ద్రవ్యోల్బణం ఏకంగా 0.20 శాతం నుంచి మైనస్ 2.18 శాతానికి పడిపోవడం విశేషం. ద్రవ్యోల్బణం ఆధారంగానే ఆర్‌బిఐ వడ్డీ రేట్లలో మార్పులు చేస్తుంది. రిటైల్, టోకు ద్రవ్యోల్బణం దిగిరావడంతో ఆర్‌బిఐ ఎంపిసి ద్రవ్య సమీక్షల్లో రెపోరేటు మరింత దిగిరానుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్‌లో జరిగిన ద్రవ్యసమీక్షల్లో రెపోరేటును పావు శాతం లేదా 25 బేసిస్ పాయింట్లు చొప్పున మొత్తం అర శాతం తగ్గించింది. ఫలితంగా ఎట్టకేలకు రెపో రేటు 6 శాతానికి దిగివచ్చింది. దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టినందున రిజర్వు బ్యాంక్ వడ్డీ రేట్లను భారీగా తగ్గించడానికి వీలుందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) రీసెర్చ్ ఇటీవల పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26 తొలి త్రైమాసికంలో ద్రవ్యోల్బణం 3 శాతం దిగువకు తగ్గొచ్చని తెలిపింది. ఇదే పరిస్థితి కొనసాగితే వడ్డీ రేట్లను 125 బేసిస్ పాయింట్లు (1.25 శాతం) తగ్గించడానికి వీలుందని పేర్కొంది. జూన్-ఆగస్టు సమయంలో 75 బేసిస్ పాయింట్లు వడ్డీ రేట్ల తగ్గింపును అంచనా వేస్తున్నాము. ద్వితీయార్ధంలో మరో 50 బేసిస్ పాయింట్లు తగ్గించడానికి వీలుందని పేర్కొంది.

## మైక్రోసాఫ్ట్‌లో 6వేల మందికి ఎసరు



ప్రముఖ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ వేలాది మంది ఉద్యోగులపై వేటు వేయడానికి సిద్ధమవుతోంది. ప్రపంచవ్యాప్తంగా తమ సిబ్బందిలో మూడు శాతం మందిని తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయంతో దాదాపు 6,000 మంది ఉద్యోగులు రోడ్డున పడనున్నారు. 2023లో 10,000 మందికి ఉద్వాసన పలికిన అనంతరం ఇదే రెండో అతిపెద్ద తొలగింపు కానుంది. మైక్రోసాఫ్ట్‌లో 2024 జూన్ నాటికి 2.28 లక్షల మంది సిబ్బంది పని చేస్తోన్నారు. ఈ ఏడాది ప్రారంభంలో కూడా పనితీరు ఆధారంగా పలువురు ఉద్యోగులను సంస్థ తొలగించిన విషయం తెలిసిందే. మార్కెట్‌లో పైచేయి సాధించేలా సంస్థను ఉత్తమంగా ఉంచేందుకు అవసరమైన సంస్థాగత మార్పులను అమలు చేస్తూనే ఉంటామని మైక్రోసాఫ్ట్ సంస్థ ప్రతినిధి పేర్కొన్నారు. తాజా నిర్ణయంతో మధ్యస్థ స్థాయి మేనేజ్‌మెంట్ ఉద్యోగులపై అధిక ప్రభావం పడనుందని తెలుస్తోంది.

## స్వల్పంగా దిగి వచ్చిన పసిడి..

# అదే బాటలో వెండి





భారతీయులకు బంగారం కొనుగోలు చేయడం భలే ఇష్టం. ఈ ఇష్టంతోనే ఎటువంటి సందర్భం వచ్చినా సరే వెంటనే బంగారం నగలు కొనుగోలు చేయడనికి ఆసక్తిని చూపిస్తారు. అందుకనే ప్రతి సంవత్సరం టన్నులకు టన్నుల బంగారం మన దేశం దిగుమతి చేసుకోవాల్సి వస్తుంది. అయితే అంతర్జాతీయ మార్కెట్ లో పరిస్థితి ఆధారంగా దేశీయంగా కూడా పసిడి వెండి ధరలపై ప్రభావం చూపిస్తాయి. పసిడి , వెండి ధరల్లో హెచ్చుతగ్గులు ఏర్పడతాయి. భారతీయులు బంగారం నగలను ఓ స్టేటస్ సింబల్ గా మాత్రమే కాదు ఎప్పుడైనా అనుకోని విధంగా ఆర్థిక ఇబ్బందులు కలిగే అప్పుడు బంగారం ఆదుకుంటుందని .. ఆర్థిక భరోసా ఇస్తుందని నమ్మకం. అందుకనే పండగలు, పెళ్ళిళ్ళు, శు భకార్యాలు ఇలా ఏ సందర్భం వచ్చినా .. ఇంకా చెప్పాలంటే ఎప్పుడు డబ్బులు ఉంటే అప్పుడు.. ఏడాది పొడవునా బంగారాన్ని కొనుగోలు చేయడానికి ఆసక్తినిమ చూపిస్తూ ఉంటారు. అదే సమయంలో ప్రస్తుతం బంగారం, వెండిపై పెట్టుబడులను పెట్టడానికి ముదుపర్లు ఆసక్తిని చూపిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం బంగారం ధర ఆల్ టైం హైకి చేరుకొని పసిడి ప్రియులకు షాక్ ఇచ్చింది. అయితే అంతర్జాతీయ మార్కట్ లో డాలర్ బలపడడంతో నేడు బంగారం ధర స్వల్పంగా తగ్గింది. హైదరాబాద్ లో గురువారం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 88,040 ఉండగా.. 24 క్యారెట్ల (మేలిమి బంగారం) 10 గ్రాముల బంగారం ధర రూ.96,050 లుగా కొనసాగుతోంది. ఇవే ధరలు తెలుగురాష్ట్రాల్లో ప్రధాన నగరాలైన రాజమండ్రి, విజయవాడ, విశాఖపట్నం, వరంగల్, పొద్దుటూరులలో కొనసాగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల బంగారం ధర 22 క్యారెట్ల ధర రూ. 88,040గా ఉంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.96,200 లుగా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల బంగారం ధర 22 క్యారెట్ల ధర రూ. 88,040 వద్ద ఉంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ. 96,050 వద్ద కొనసాగుతోంది. ఇవే ధరలు దేశంలో ప్రధాన నగరాలైన కేరళ, కోల్ కతా, పూణే, బెంగళూరు లో కూడా కొనసాగుతున్నాయి. బంగారంతో పాటు వెండి కూడా మంచి ఆదరణ ఉంది. ఎటువంటి సందర్భం వచ్చినా బహుమతులుగా వెండి వస్తువులు ఇవ్వడానికి ఆసక్తిని చూపిస్తారు. అయితే గతంలో కంటే ఇప్పుడు వెండితో రకరకాల ఆభరణాలను తయారు చేస్తున్నారు. ఇవి నేడు ట్రెండీగా నిలుస్తున్నాయి. ఈ నేపథ్యంలో కిలో వెండి ధర ఒకానొక సమయంలో లక్ష దాటింది కూడా.. ఈ నేపథ్యంలో నేటి వెండి ధర ఎలా ఉన్నదో తెలుసుకుందాం.. దేశ వ్యాప్తంగా పసిడి బాటలో నడుస్తూ వెండి ధర స్వల్పంగా దిగి వచ్చింది. ఈ నేపద్యంలో రోజు గురువారం కేజీ వెండి ధర రూ. 1,08,900లు ఉండగా.. ఇదే ధర కేరళ, చెన్నై లో కూడ ఉంది. అయితే దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర రూ. 97,800 ఉంది. ఇదే ధర కోల్ కతా, బెంగుళూరు లో కొనసాగుతోంది.

## ఏజీఐ గ్రూప్‌తో స్టాండర్డ్ గ్లాస్ ఒప్పందం

హైదరాబాద్ కేంద్రంగా ఉన్న స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ లిమిటెడ్ (ఎస్‌జీఎల్‌టీఎల్).. జపాన్‌కు చెందిన ఏజీఐ గ్రూప్, దాని అనుబంధ సంస్థ జీఎల్ హక్కోతో భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకున్నట్లు వెల్లడించింది. ఈ ఒప్పంద కాలపరిమితి 20 సంవత్సరాలని తెలిపింది. ఒప్పందంలో భాగంగా జీఎల్ హక్కోకు చెందిన గ్లాస్-లైన్డ్ షెల్, ట్యూబ్ హీట్ ఎక్స్ఛేంజర్స్‌ను భారత్‌లో తయారు చేయటంతో పాటు మార్కెట్ చేయనున్నట్లు స్టాండర్డ్ గ్లాస్ తెలిపింది. ఇప్పటి వరకు ఈ స్పెషలైజ్డ్ పరికరాలను పూర్తిగా దిగుమతి చేసుకుంటూ వస్తున్నామని, భారత్‌లో తొలిసారిగా స్లాండర్డ్ గ్లాస్ వీటి తయారీ, విక్రయాలను చేపడుతోందని సంస్థ ఎండీ నాగేశ్వర రావు తెలిపారు. ఏజీఐ, జీఎల్ హక్కోతో కుదుర్చుకున్న ఒప్పందం తమకే కాకుండా భారత ఫార్మాస్యూటికల్, కెమికల్ రంగాలకు ఎంతో మేలు చేకూర్చనుందన్నారు. గ్లాస్-లైన్డ్ షెల్, హీట్ ఎక్స్ఛేంజర్స్‌కు అంతర్జాతీయంగా 200 కోట్ల డాలర్ల మార్కెట్ ఉండగా.. ఒక్క భారత్‌లోనే రూ.2,000 కోట్ల మార్కెట్ ఉందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికం నాటికి హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్న కొత్త ప్లాంట్‌లో ప్రతి నెల 200 యూనిట్ల సామర్థ్యంతో ఈ ఉత్పత్తుల తయారీని చేపట్టాలని చూస్తున్నట్లు నాగేశ్వర రావు తెలిపారు.




## ఇంగ్లండ్ టూర్‌కు భారత జట్టు ప్రకటన..

# విధ్వంసకర ఓపెనర్ రీ ఎంట్రీ

# స్పోర్ట్స్

భారత మహిళల క్రికెట్ జట్టు ఈ ఏడాది జూన్‌లో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్‌లో భాగంగా ఆతిథ్య ఇంగ్లండ్‌తో ఐదు టీ20లు, మూడు వన్డేల సిరీస్‌లో భారత్ తలపడనుంది. ఈ క్రమంలో ఇంగ్లండ్‌తో వైట్‌బాల్ సిరీస్‌లకు భారత జట్టును బీసీసీఐ సెలక్షన్ కమిటీ గురువారం ప్రకటించింది. ఈ రెండు సిరీస్‌లలో భారత కెప్టెన్‌గా హర్మన్‌ప్రీత్ కౌర్, వైస్ కెప్టెన్‌గా స్మృతి మంధాన వ్యహరించనున్నారు. అదేవిధంగా ఇంగ్లండ్ టూర్‌కు స్టార్ ప్లేయర్లు శ్రేయాంక పాటిల్, రేణుకా సింగ్ గాయాల కారణంగా దూరమయ్యారు. శ్రేయాంక చేతి వేలి గాయంతో బాధపడుతుండగా.. రేణుకా మోకాలి గాయం కారణంగా జట్టుకు దూరంగా ఉంటుంది. దీంతో వీరిద్దరూ శ్రీలంక వేదికగా జరిగిన ముక్కోణపు వన్డే సిరీస్‌లోనూ భారత్ జట్టులో భాగం కాలేదు. మరోవైపు వన్డే జట్టు నుంచి కష్వీ గౌతమ్‌ను సెలక్టర్లు తప్పించారు. ముక్కోణపు వన్డే సిరీస్‌లో గౌతమ్ ఆడే అవకాశం వచ్చినప్పటికి, పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. ఈ క్రమంలోనే ఆమెను సెలక్టర్లు పక్కన పెట్టారు.

**షెఫాలీ రీ ఎంట్రీ..**

ఇక భారత టీ20 జట్టులోకి స్టార్ ఓపెనర్ షెఫాలీ వర్మ రీ ఎంట్రీ ఇచ్చింది. డబ్ల్యూపీఎల్-2025లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపున షెఫాలీ అద్భుతంగా రాణించడంతో సెలక్టర్లు తిరిగి పిలుపు నిచ్చారు. ఈ ఏడాది డబ్ల్యూపీఎల్ సీజన్‌లో షెఫాలీ 152.76 స్ట్రైక్ రేటుతో 304 పరుగులు చేసింది. ఆల్‌రౌండర్ స్నేహ్ రాణా సైతం టీ20 జట్టులోకి పునరాగమనం చేసింది. అదేవిధంగా వైఎస్‌ఆర్ జిల్లాకు చెందిన శ్రీచరణి వన్డే, టీ20 జట్టులో చోటు దక్కించుకుంది. ఇటీవలే శ్రీలంక పర్యటనతో అరంగేట్రం చేసిన శ్రీచరణి.. తన అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంది. ఇక భారత జట్టు ఇంగ్లండ్ పర్యటన జూన్ 28 నుంచి ప్రారంభం కానుంది.




భారత టీ20 జట్టు: హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), యాస్తికా భాటియా , హర్లీన్ డియోల్, దీప్తి శర్మ, స్నేహ రాణా, శ్రీ చరణి, శుచి రణ్‌ఉపాధ్యాయ, కె అరుణ్‌జో ఉపాధ్యాయ్, కె అరుణ్‌జో ఉపాధ్యాయ్ ఉపాధ్యాయ్ సత్ఘరే భారత వన్డే జట్టు: హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన), ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), యాస్తికా భాటియా , తేజల్ హసబ్నిస్, దీప్తి శర్మ, స్నేహ రాణా, శ్రీ చరణి, కె అరుణ్ధా రెడ్డి, షుచి అమాన్‌ప్రీత్‌కౌర్ గౌడ్, సయాలీ సత్ఘరే

## టీమిండియాతో టెస్టు సిరీస్..

## ఇంగ్లండ్ క్రికెట్ మాస్టర్ ప్లాన్



టీమిండియాతో వచ్చే నెలలో ప్రారంభం కానున్న టెస్టు సిరీస్ కోసం ఇంగ్లండ్ జట్టు అన్ని విధాల సిద్ధమవుతోంది. ఈ క్రమంలో ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. తమ జట్టు 'స్పెషల్ స్కిల్స్ కన్సల్టంట్' న్యూజిలాండ్ పేస్ దిగ్గజం టిమ్ సౌథీని ఇంగ్లండ్ క్రికెట్ నియమించింది. టిమ్ సౌథీ క్రికెట్‌లోని మూడు ఫార్మాట్లలోనూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. తన అపార అనుభవంతో ఇంగ్లండ్ క్రికెట్‌ను ముందుకు నడిపిస్తాడు అని ఈసీబీ ఓ ప్రకటనలో పేర్కొంది. కాగా ఈ న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ జేమ్స్ ఆండర్సన్ స్థానాన్ని భర్తీ చేయనున్నాడు. ఇప్పటివరకు జేమ్స్ ఆండర్సన్ ఇంగ్లండ్ జట్టు ఫాస్ట్ బౌలింగ్ కన్సల్టెంట్‌గా పనిచేశాడు. అయితే అతడు కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో లంకాషైర్ తరపున ఆడాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలోనే సౌథీతో ఈసీబీ ఒప్పందం కుదుర్చుకుంది. ట్రెంట్‌బ్రిడ్జ్‌లో జింబాబ్వేతో జరగనున్న ఏకైక టెస్టుతో సౌథీ తన కొత్త ప్రయాణాన్ని ఆరంభించనున్నాడు. ఇప్పటికే ఇంగ్లండ్ క్యాంపులో చేరిన సౌథీ.. దగ్గరుండి ఆటగాళ్ల ప్రాక్టీస్‌ను పర్యవేక్షిస్తున్నాడు. కాగా గత డిసెంబర్‌లో అంతర్జాతీయ క్రికెట్‌కు విడ్కోలు పలికిన సౌథీ.. భారత్‌పై మెరుగైన రికార్డును కలిగి ఉన్నాడు. అదేవిధంగా ఇంగ్లండ్ గడ్డపై ఆడిన అనుభవం కూడా ఉంది. ఈ ??క్రమంలోనే బ్రెండన్ మెక్‌కల్లమ్‌తో కూడిన కోచింగ్ బృందంలో సౌథీని ఈసీబీ చేర్చింది. సౌథీ అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా కొనసాగుతున్నాడు. వన్డేల్లో 221 వికెట్లు పడగొట్టిన సౌథీ..టెస్టుల్లో 391, టీ20ల్లో 164 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. ఇక భారత్- ఇంగ్లండ్ మధ్య టెస్టు సిరీస్ డబ్ల్యూటీసీ సైకిల్ 2025-27లో సైకిల్‌లో భాగంగా జరగనుంది. జూన్ 20 నుంచి టీమిండియా- ఇంగ్లండ్ మధ్య ఈ ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ప్రారంభం కానుంది.

## శుబ్‌మన్ గిల్, పంత్ కాదు..

## అతడి టెస్టు కెప్టెన్ చేయండి: అశ్విన్





ఇంగ్లండ్ పర్యటనకు ముందు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో భారత తదుపరి టెస్టు కెప్టెన్ ఎవరన్న చర్చ మొదలైంది. టెస్టు కెప్టెన్సీ రేసులో యువ ఓపెనర్ శుబ్‌మన్ గిల్ ముందుంజలో ఉన్నాడు. కెప్టెన్‌గా గిల్ ఎంపిక దాదాపు ఖాయమైందని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే టీమిండియా తదుపరి కెప్టెన్ గిల్ అన్న ఊహాగానాలపై భిన్నభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కొంతమంది మాజీలు సంతృప్తి వ్యక్తం చేస్తూంటే.. మరి కొంత మంది సీనియర్ ఆటగాడిని కెప్టెన్‌గా చేయాలని బీసీసీఐని సూచిస్తున్నారు. ఈ క్రమంలో టీమిండియా స్పిన్ దిగ్గజం రవిచంద్రన్ అశ్విన్ తన అభిప్రాయాన్ని వెల్లడించాడు. స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాను భారత కెప్టెన్‌గా ఎంపిక చేయాలని అశ్విన్ సూచించాడు..“ప్రస్తుత భారత జట్టులో రవీంద్ర జడేజా అత్యంత అనుభవజ్ఞుడైన ఆటగాడు. అతడిని కూడా కెప్టెన్సీ ఎంపికగా పరిగణించాలి. మీరు కొత్త ఆటగాడికి శిక్షణ ఇచ్చి తర్వాత కెప్టెన్‌గా చేయాలని భావిస్తుంటే.. సారథిగా మీకు జడేజా బెస్ట్ ఛాయిస్. జడేజా రెండేళ్ల పాటు జట్టుకు నాయకత్వం వహించవచ్చు. జడ్డూకు డిప్యూటీగా మీరు ఎవరినైతే కెప్టెన్‌గా చేయాలనకుంటున్నారో వారిని నియమించండి. అప్పుడు అతడు మరింత రాటుదేలుతాడు. భారత జట్టుకు కెప్టెన్ కావడం ప్రతి ఆటగాడి కల. జడేజాకు అవకాశమిస్తే అతడు కచ్చితంగా స్వీకరిస్తాడని” అశ్విన్ తన యూట్యూబ్ ఛానల్‌లో పేర్కొన్నాడు. అదేవిధంగా శుబ్‌మన్ గిల్‌పై కూడా అశూ ప్రశంసల వర్షం? కురిపించాడు. ఐపీఎల్-2025లో గుజరాత్ టైటాన్స్ ఐపీఎల్ ప్లేఆఫ్స్‌కు అర్హత సాధిస్తుందని నేను ఆశిస్తున్నాను. గిల్ అక్కడ జట్టును గెలిపిస్తే.. కెప్టెన్‌గా పరిపక్వత సాధించినట్లు అవుతోంది. అయితే టెస్టుల్లో కెప్టెన్సీ అంత సలువు కాదు. ఒక కెప్టెన్‌గా ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో కూడా ఏమి జరుగుతుందో తెలుసుకోవాలని అశ్విన్ అన్నాడు.



# బేబీ జోడీ రిపీట్.. క్లాప్ కొట్టిన రష్మిక!

బేబీ మూవీతో సూపర్ హిట్ కొట్టిన జోడీ ఆనంద్ దేవరకొండ– వైష్ణవి చైతన్య. వీరిద్దరి క్రేజీ కాంబో మరోసారి రిపీట్ కానుంది. ఆనంద్, వైష్ణవి మరోసారి లవ్ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. తాజాగా కొత్త సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమం గ్రాండ్‌గా జరిగింది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇవాళ హైదరాబాద్‌లో నిర్వహించిన పూజా కార్యక్రమానికి నేషనల్ క్రష్ రష్మిక మందన్నా క్లాప్ కొట్టి షూటింగ్ ప్రారంభించారు. దీనికి సంబంధించిన ఫోటోలను నిర్మాణ సంస్థ సోషల్ మీడియాలో పంచుకుంది. ఈ కార్యక్రమంలో రష్మిక మందన్నా క్లాప్ కొట్టగా.. శివాజీ కెమెరా స్విచ్చాన్ చేయగా.. డైరెక్టర్స్ వెంకీ అట్లూరి. కళ్యాణ్ శంకర్ స్క్రిప్ట్ అందించారు. జూన్‌లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమవుతుందని మేకర్స్ తెలిపారు. ఈ లవ్ స్టోరీకి ఆదిత్య హాసన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీకి హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించి మరిన్ని వివరాలు ప్రకటించనున్నారు.





# హాట్ సమ్మర్‌లో ఎద అందాలతో చెమటలు పట్టిస్తున్న నేహా శెట్టి

# ‘ధర్మం దారి తప్పినప్పుడు.. వచ్చినవాడు గౌతమ్’.. ఆసక్తిగా టీజర్

అశ్విన్ బాబు లీడ్ రోల్ నటిస్తోన్న తాజా చిత్రం ‘వచ్చినవాడు గౌతమ్’. ఈ చిత్రంలో రియా సుమన్, అయేషాఖాన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ మూవీకి మామిడాల ఎం ఆర్ కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను అరుణ శ్రీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో టి.గణపతి రెడ్డి నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. టీజర్ చూస్తుంటే మిస్టరీ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. ‘ధర్మం దారితప్పినప్పుడు.. ఏ అవతారం రానప్పుడు.. వచ్చినవాడు గౌతమ్’ అనే డైలాగ్ ఈ సినిమాపై అంచనాలు పెంచేసింది. ఈ చిత్రంలో అజయ్, సచిన్ ఖేడేకర్, మురళీ శర్మ, సాయి రోనక్, అభినయ, నెల్లూరు సుదర్శన్, వైవా రాఘవ, విద్యులేఖ, షకలకశంకర్ కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాకు గౌర హరి సంగీతమందిస్తున్నారు.

# వన్స్ ఐ స్టెప్ ఇన్.. బాలకృష్ణ మ్యాన్షన్ హౌజ్ యాడ్ అదిరిపోలా..!



గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి నటసింహం బాలయ్య ఎంత స్ట్రైట్ ఫార్వార్డ్ అనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన ఏ విషయాన్ని అయిన కూడా చాలా ఓపెన్‌గా మాట్లాడతారు. బాలయ్య జీవితం తెరచిన పుస్తకం అని చెప్పవచ్చు. ఆయన తాగే డ్రింక్ కూడా అందరికి తెలుసు. అదే మ్యాన్షన్ హౌజ్. అమెరికా వెళ్లినా సరే తన వెంట మ్యాన్షన్ హౌస్ తీసుకుని వెళతారని చిన్న అల్లుడు భరత్ ఓ ఇంటర్వ్యూలో చెప్పడం చూశాం. కొన్ని సినిమాల్లో మ్యాన్షన్ హౌస్ , బాలకృష్ణ మీద డైలాగులు వినిపించాయి కాని బాలయ్య తన నోటి వెంట చెప్పింది లేదు. తాజాగా ‘వెల్ కమింగ్ సూన్ టు యువర్ ఫేవరెట్ హౌస్’ అంటూ మ్యాన్షన్ హౌస్ ఒక యాడ్ చేయగా, ఆ వీడియోలో ‘వన్స్ ఐ స్టెప్ ఇన్%ొ%’ (హిస్టరీ రిపీట్స్) అంటూ బాలకృష్ణ డైలాగ్ చెప్పారు. అయితే%ొ% బాలకృష్ణ చేసింది మ్యాన్షన్ హౌస్ డ్రింకింగ్ వాటర్ కోసం. బాలయ్య ఆహా తెలుగు ఓటీటీ కోసం ‘అన్‌స్టాపబుల్’ టాక్ షోకి హోస్ట్‌గా ఉండగా, ఆ షోకి మ్యాన్షన్ హౌస్ అడ్వర్టైజింగ్ పార్ట్నర్. దాంతో బాలయ్య నోటి వెంట మ్యాన్షన్ హౌస్ అనే పదాన్ని కొన్ని సార్లు విన్నాం. ఇప్పుడు డైరెక్టుగా ఆ సంస్థకు ఆయన ప్రచారం చేస్తూ ఒక వాణిజ్య ప్రకటన చేయడం విశేషం. వరుస హిట్స్‌తో దూసుకుపోతున్న బాలయ్య ప్రస్తుతం బోయపాటి శీను దర్శకత్వంలో అఖండ2 చిత్రం చేస్తున్నారు. ఈ మూవీ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. బాలయ్య పుట్టినరోజు సందర్భంగా జూన్ 10న ఆ సినిమా గ్లింప్స్ లేదా టీజర్ విడుదల అయ్యే అవకాశం ఉంది. దాని కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆ తర్వాత ‘వీరసింహా రెడ్డి’ వంటి హిట్ తీసిన గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఓ సినిమా చేయనున్నారు బాలయ్య. రజనీకాంత్ ‘జైలర్ 2’లో అతిథి పాత్రలో మెరవనున్నట్టు తెలుస్తుంది.. తమిళ దర్శకుడు అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో సినిమా చేసేందుకు చర్చలు జరుపుతున్నట్టు వినికిడి.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,